

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

23-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 204, పేజీలు : 10+4 వెల : 6.50


## 29న మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు

5వ

## రెండు రోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్

జాబిల్లి దక్షిణ ధ్రువాన్ని చంద్రయాన్ ముద్దాడే వేళ..

సాయంత్రం 6.04 గంటలకు ముహూర్తం

**అగ్ర దేశాలకు సాధ్యం కాని అద్భుతం..**

సక్సెస్ సాధిస్తే అమెరికా, రష్యా, చైనా తర్వాత మనమే

**ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న నాసా, ఈసా, ప్రపంచ అంతరిక్ష పరిశోధన సంస్థలు**




# మన చందమామ!

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు ధీటుగా భారత శాస్త్ర వేత్తలు చంద్రయాన్-3 పరిశోధనలకు శ్రీకా రంచుట్టే సమయం వచ్చేసింది. ఇప్పటికి ఎవరూ టచ్ చేయని జాబిల్లి దక్షిణధ్రువంపై భారత శాస్త్ర వేత్తలు ప్రయో గించిన చంద్రయాన్-3 ఉపగ్రహం బుధవారం సాయంత్రం 6.04గంటలకు సాఫ్ట్ ల్యాం డింగ్ కానుంది. ఈ క్షణంకోసం 140 కోట్ల మంది భారతీయులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రపంచం లోని నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అం తరిక్ష పరిశోధన సం స్థలు కూడా ఇటువైపు దృష్టి మళ్లిం చాయి. ఇటీవలే రష్యా ప్రయో గించిన లూనా-25 ఉపగ్రహం చం ద్రునిపై కుప్పకూలడంతో ఆ ప్రభావం మన చంద్రయాన్-3పై ఉంటుం దేమో అని కొందరు సందేహం వ్యక్తం చేస్తు న్నప్పటికీ ఇస్రోశాస్త్రవేత్తలు మాత్రం ధీమాగాఉన్నారు. జూలై 14న శ్రీహరికోటలోని ≫2



## ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా సచిన్ టెండూల్కర్

**ఓటింగ్‌పై అవగాహనకు ప్రచారం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా నియమించింది. ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచే దిశగా సచిన్ టెండూ ల్కర్ అవగాహన కల్పిస్తారని, ఎన్నికల ప్రక్రి యపై సచిన్ సమగ్ర అవగాహన కల్పిస్తారని ఎన్నికల సంఘంప్రకటించింది. ఇందుకు సం బంధించి ఎన్నికల సంఘం, టెండూల్కర్‌ల మధ్య అవగాహన ఏర్పడింది. మూడేళ్ల పాటు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. ఓటర్లలో చైతన్యం, అవగాహన పెంచేందుకు వీలుగా సచిన్ కృషిచేస్తారని ఎన్నికల సం ఘం ప్రకటించింది. రానున్న లోక్‌సభ ఎ న్నికల్లో ఓటర్లభాగస్వామ్యం మరింతగా పెం చేదిశగా ఎన్నికల సంఘం కృషిచేస్తున్న సం గతి తెలిసిందే. ఓటింగ్‌పట్ల అర్బన్ యువత విముఖత ఎక్కువగా ఉం ≫2

# ప్రపంచ స్థాయిలో వ్యవ'సాయం'



175 చోట్ల హైటెక్ హైవాల్యూం ఫామ్ మెకనైజేషన్ హబ్స్

ఆక్వా, హార్టికల్చర్, పశుసంవర్ధక, ఆహారశుద్ధికేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత

ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం

రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే)ల వద్ద ఎంపిఎఫ్‌సిలు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపం చదృష్టిని ఆకర్షించేదిశలో రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఏపీ సీఎం జగన్ స్పష్టంచేసారు. ఇందులో భాగంగా రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయరంగంలో పలు ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోందని వివరించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లోను ప్రభుత్వం పలు నూతన సాంకేతిక విధానాలతో పాటుగా కీలక సంస్కరణలు చేపడుతుంది. వ్యవ సాయ, సమాచార, సీఎంవో శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా ప్రాజె క్టులపై విస్తృత ప్రచారం చేయాలని అధికార యంత్రాంగాన్ని సీఎం జగన్మోహనరెడ్డి ఆదే శించారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజె క్టులు, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (ఎపిడిడిసిఎఫ్), మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పశు సంవర్ధక విభా గాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరిం చాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమ యంలో పూర్తిస్థాయిలో అమలులోకి రావాలని అవశ్యతను సీఎం జగన్ అధికారులకు ఆదే శిం చారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల మధ్య అనుసంధానం సమర్ధవంతంగా ఉండాలి. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి అన్ని ప్రాజెక్టులు ఏర్పాటు కావాలి. పనుల ప్రగతిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలి. ప్రతి 15రోజుల కొకసారి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అధికారుల స్థాయిలో ప్రతి ఆదివారం సమీక్ష చేయాలి. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబం ధించి కార్యాచరణ తయారు చేయాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృ ద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన నిర్దేశించారు అగ్రి ఇన్‌ఫ్రాఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రంగాలు, విభా గాల్లో వివిధ ప్రాజెక్టుల, పనుల పురోగతిని సమా వేశంలో అధికారులు వివరించారు. ఆ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.15,743 కోట్లు. మల్టీపర్పస్ ఫెసిలిటీ కేంద్రాలు (ఎంపిఎఫ్‌సి) రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే విధం గా రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే) వద్ద ఎంపి ఎఫ్‌సిలు- డ్రైసోర్జ్‌ఈ -డ్రైయింగ్ ప్లాట్‌ఫా మ్‌లు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గోదా ములు, ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, జనతాబ జార్లు మొదలు ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రా, పశు సంవర్ధక మౌలిక సదుపాయాల వరకు దాదాపు 16 రకాల ప్రాజెక్టులు. ఆ మేరకు 4,277 డ్రై స్టోరేజిలు, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, పిడిఎస్ కోసం 60 గోదాములు, 1,483 సేకరణ కేంద్రాలు, కోల్డ్ రూమ్స్, టర్మరిక్ బాయిలర్లు, టర్మరిక్ పాలి షర్లు. ఇంకా 7,950 ప్రైమరీ ప్రాసెసింగ్ ఎక్విప్ మెంట్, 10,678 ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, అలాగే 10,678 సేకరణ కేంద్రాల ఎక్విప్‌మెం ట్‌ల ఏర్పాటు. రాష్ట్ర వ్యాప్తంగా 9,899 బల్క్ మిల్లింగ్ కూలింగ్ యూనిట్లు (బిఎంసిఉ), 8,051 ఆటోమేటిక్ పాల సేకరణ కేంద్రాల (ఎఎంసియు) నిర్మాణం. బిఎంసియుల నిర్మా ణానికి రూ.1,885.76 కోట్లు, ఎఎంసియుల నిర్మాణానికి రూ.942.77 కోట్ల వ్యయం అం చనాలు. రాష్ట్రంలో ఇప్పటికే 9,051 చోట్ల బిఎం సియుల కోసం భూమి గుర్తించగా, 6,252 యూనిట్ల నిర్మాణం ఇప్పటికే మొదలైంది. ఈ ఏడాది సెప్టెంబరు 30నాటికి మొత్తం బిఎంసి యుల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మత్స్యకారులు, ఆక్వా రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం 10 ప్రాసెసింగ్ యూనిట్లు, 23 ప్రాసెసింగ్ యూనిట్లతోపాటు, 100 ఆక్వా హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. 100 ఆక్వాహబ్‌లలో ఇప్పటికే 25 హబ్‌లు మం జూరుకాగా, ఈ నెలలోనే వాటి పనులు మొదలు పెట్టనున్నారు. మొత్తం 133 ప్రాసెసింగ్, ప్రిప్రా సెసింగ్ యూనిట్లు, ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం అవుతుందని అం చనా తొలి దశలో 4 ఫిషింగ్ హార్బర్లు. ఉప్పాడ (తూ.గో), నిజాంపట్నం(గుంటూరు), మచిలీప ట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు)లో వచ్చే ఏడాది (2022) డిసెంబరు నాటికి పూర్తి చేయా లని లక్ష్యం. రెండో దశలో శ్రీకాకుళం జిల్లా బుడ గట్లపాలెం. విశాఖజిల్లా పూడిమడక, పశ్చి మగోదావరిజిల్లా బియ్యపుతిప్ప, ప్రకాశం ≫2



## 'బ్రిక్స్' సమావేశాలకు ప్రధాని మోడీ

**జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 22:** దక్షిణాదిప్రపంచం సమ స్యలను చర్చించుకుని పరిష్కరించుకునేందుకు బ్రిక్స్ అనువైన వేదిక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఐదుదేశాల సమ్మిళిత కూటమి బ్రిక్స్ 15వ సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రధాని దక్షి ణాఫ్రికాలోని జోహాన్స్‌బర్గ్‌కు చేరుకున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు 2019 నుంచి ఏకైక కూటమిగా పనిచేస్తు న్నాయి. భవిష్యత్తులో పరస్పర సహకారంకు అనువైన రంగాలను కూడా గుర్తించడంతోపాటు సంస్థాగత అభివృద్ధిపైనా సమీక్షించుకునేందుకు ఈసమావేశం దోహదంచేస్తుందన్నారు. దక్షిణాది ప్రపంచం ఎదుర్కొంటున్న మొత్తం అన్ని సవాళ్ల ను చర్చించేందుకు ఇదే సరైన వేదిక అన్నారు. ఈసదస్సులో భాగంగానే మోడీ బ్రిక్స్ ఆఫ్రికా ఔట్‌రీచ్, బ్రిక్స్ ప్లస్ డైలాగ్ కార్యక్రమాల్లోకూడా పాల్గొంటారు. ఐదుదేశాల నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలుకూడా నిర్వహిస్తారు. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అవు తారాలేదా అన్నది నిర్ధారణకాలేదు. చైనా రాయబారి చెన్ జియావోడాంగ్ ≫2



జాగృత సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

**సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ**

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటువేయని వారికి సంక్షేమ పథ కాలను రద్దు చేయాలని సీబీఐ మాజీ జెడీ వివి లక్ష్మీనారాయణ సంచలన వ్యాఖ్యలు చేసారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నంది గామలో కాకతీయ-అపోలో, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్ విద్యాసంస్థలు రవీంద్రనాథ్ కాపా నిర్వహించిన జాగృత సదస్సులో ఆయన విద్యార్థులను కార్యోన్ముఖులను చేస్తూ మా ట్లాడారు. అంతకు ముందు పున్నవల్లిలో జరిగిన జాగృత కార్యక్రమంలోను ప్రసంగించారు. ఈ సందర్భంగా ≫2

## ఇక సులభంగా..పారదర్శకంగా

# భక్తుల లగేజీ నిర్వహణ!

## డిజిటలైజేషన్,ఆటోమేషన్ ద్వారా వేగంగా సేవలు



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** దేశ విదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకునే భక్తులు కాలినడకన మెట్ల మార్గంలో వచ్చేవారి లగేజీలతో బాటు వైకుం ఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్ల ద్వారా ఆలయం లోనికి చేరుకునే భక్తుల విలువైన లగేజీలను సులభంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నూతన విధానం అమలులోకి వచ్చింది. భక్తులు తమ లగేజీలను, మొబైల్‌ఫోన్లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియను వేగంగా, సులభంగా చేపట్టేందుకు డిజిటలైజేషన్, ఆటోమేషన్ ద్వారా నూతనంగా బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ విధా నం అమలుచేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ నూతన విధానం వద్ద లగేజీగానీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండ కుండా సులభంగా తిరిగి పొందవచ్చని తెలి పారు. నూతన విధానంలో భక్తులు లగేజీ కౌం టర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్ స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తం చేయడం జరు గుతుంది. దర్శన టిక్కెట్ లేని భక్తులకు వారి వివరాలు, పేరు నమోదు చేసుకుని బ్యాగ్‌కు ఆర్‌ఎఫ్ఐడి నిక్షిప్తమైన ట్యాగ్‌ను ట్రైప్‌క్లిప్ ద్వారా జతపరచి ఆటోమేటిక్ జనరేటెడ్ క్యూ ఆర్‌కోడ్ రశీదును ఇస్తారని చెప్పారు. భక్తులకు లగేజీలకు, మొబైల్‌ఫోన్లకు మరింత భద్రత, వేగంగా సేవలం దించేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవ స్థానం చేపట్టిన బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలుచేస్తున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ విధానంలో లగేజీ డిపాజిట్, సుం క్షితంగా తరలింపు, తిరిగి యాత్రికులకు భద్రంగా తిరిగి ఇచ్చేవిధానంపై మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి సివి ఎస్ఒ నరసింహకిశోర్, బెంగుళూరుకు చెందిన దాత వేణుగోపాల్, హైదరాబాద్‌కు చెందిన ట్రాక్ ఇట్‌సంస్థ సిఇఒ వేదాంతం ≫2

# నేటి నుంచి గిడుగు జయంతి వారోత్సవాలు

**అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు**



**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** తెలు గులో వాడుకభాషా ఉద్యమ పితామహుడు గిడు గు వెంకటరామ్మూర్తి 160వ జయంతిని ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు వారోత్సవాలుగా నిర్వహిస్తున్నారు. వీటితో పాటు తెలుగుభాషా ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. ఏపీ సచివాల యంలో ప్రచార వేదిక ప్రాంగణంలో నిర్వహిం చిన పాత్రికేయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అధి కార భాషాసంఘం, భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి. విజయబాబు తెలిపారు. సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా గిడుగు జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రం లో ద్విభాషా విధానాన్ని ప్రోత్సహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పిల్లల భవి ష్యత్తు అవసరాల కోసం ఆంగ్లభాషను ప్రోత్స హిస్తుస్తూనే నిత్యజీవితంలోను, పాలనా వ్యవహా రాల్లోను తెలుగుభాషను ప్రోత్సహించడానికి గతంలో ఎన్నడు లేని విధంగా వారం రోజులుపాటు తెలుగుభాషా వారోత్స ≫2

## చెరువులో శవమై తేలిన బాలిక

**బండరాళ్లతో కొట్టిచంపిన వైనం**

**ప్రకాశం జిల్లా కనిగిరిలో దుర్ఘటన**

**కన్నతండ్రే కాలయముడైనట్లు ఫిర్యాదు**

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కనిగిరి మండలం నేలటూరుగొల్లపల్లి చెరు వులో 13యేళ్ల మైనర్‌బాలికను చంపి చెరు వులో పడవేసిన వైనం మంగళవారం చోటుచేసుకుంది. కనిగిరి పోలీస్‌స్టేషన్ రైటర్ తెలిపిన వివరాల ప్రకారం వెలిగండ్ల మండలం పద్మాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, నరసమ్మ ≫2

## తల్లి, కుమార్తెల హత్య..బాలికపై అత్యాచారం కేసు

# నిందితునికి ఉరిశిక్ష

**చిత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తల్లి, కుమార్తె లను హత్యచేసి ఆమె కుమార్తెపై అత్యాచారం చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ చిత్తూరు మొదటి అదనపుజిల్లా కోర్టు న్యాయమూర్తి రమేష్ మంగళవారం తీర్పు వెలువరించారు. చిత్తూరుఉమ్మడి జిల్లా తంబళ్ళపల్లి మండలం గంగిరెడ్డిపల్లి గ్రామంలో2020 ఆగస్టులో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్వ పరాలను విచారించిన కోర్టు మేరకు నిందితుడికి ఉరి శిక్ష విధిస్తూ తీర్పు విధించడం సంచలనంగా మా



నిందితుడు మౌలాలి

రింది. వివరాలిలా వున్నాయి. తంబళ్లపల్లి మం డలం గంగిరెడ్డిపల్లికి చెందిన గంగులమ్మ, సరళ మ్మలు తల్లి, కుమార్తెలు. సరళమ్మ భర్త లేకపో వడంతో తల్లి గంగులమ్మ వద్దనే వుండేది. సరళ మ్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వు న్నాడు. ఈ క్రమంలో సరళమ్మకు అదే గ్రామా నికి చెందిన మౌలాలీతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ వివాహేతర సంబంధం కొంతకా లం సాగిన అనంతరం సరళమ్మపై మౌలాలీకి అనుమానం రావడంతో సర ≫2

# సిఆర్‌డిఎ, సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**రాజధాని ప్రాంత రైతులకు కౌలు చెల్లింపు వ్యవహారం**

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత రైతులకు కౌలు చెల్లింపు అం శంలో మంగళవారం సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభు త్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తమకు వార్షిక కౌలు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, రాజధాని పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పిటిషన్ దాఖలైంది. తమకు చెల్లించాల్సిన నిర్దేశిత సమయానికి ఈ ఏడాది కౌలు చెల్లించలేదని రైతులు ఫిర్యా దులో పేర్కొన్నారు. దీని వలన తమకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తమ పిర్యాదులో పేర్కొన్నారు.. ఈ అంశంపై నేడు ఏపీ హైకోర్టు విచారణ నిర్వహించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఆర్డీఏలను కోరింది. రైతుల తరపున న్యాయవాది ఉన్నం మురళీ ధర్ వాదనలు విన్పించారు. రైతులకు కౌలు చెల్లించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిం దన్నారు. జారీ చేసిన ఉత్తర్వులకు అనుగు ణంగా రైతులకు కౌలు చెల్లించలేదని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఏటా మే నెలలో కౌలు చెల్లించు వారని రైతులు తరపు న్యాయ వాది హైకోర్టుకు వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు చెల్లింపులు జరప ≫2

# అదిగదిగో మన చందమామ

సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌వీఎం-3 ఎం-4 రాకెట్ ద్వారా ప్రయోగించిన చంద్రయాన్-3 నలభై రోజుల సుదీర్ఘ ప్రయాణంలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా గమ్యానికి చేరుకుంది. ప్రస్తుతం చంద్రునిపై దగ్గరగా 25 కిలోమీటర్ల దూరం, దూరంగా 134 కిలోమీటర్ల కక్ష్యలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తోంది. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు చంద్రునికి దగ్గరగా వచ్చిన సమయాన ఎలాంటి కుదుపులు లేకుండా అత్యంత తక్కువ వేగంతో ఈ ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఇందుకోసం శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 నిర్మాణంలోని పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాఫ్ట్‌ల్యాండింగ్ జరిగేటప్పుడు మార్పులకు శ్రీకారంచుట్టారు. చంద్ర పరిశోధనలు ప్రపంచ శాస్త్రవేత్తలకు కొత్త కాకపోయినా దక్షిణ ధ్రువంపై పరిశోధనలు మన చంద్రయాన్-3తోనే ప్రారంభమైతే ఇది ఒక గొప్ప చరిత్రగా నిలిచిపోనుంది. రష్యా, అమెరికా, చైనా దేశాల తర్వాత చంద్రునిపై పరిశోధనలు చేస్తున్న నాలుగో దేశంగా భారత అవతరించనుంది. చంద్ర పరిశోధనలు భారత్‌కు కూడా కొత్త కాదు. ఇప్పటికి ప్రయోగించిన రెండు చంద్రయాన్‌లు కూడా పూర్తిగా విఫలం కాలేదు. మొదటి ప్రయోగం విజయవంతమై కొంతకాలం తర్వాత మాత్రమే భూకేంద్రాలకు సంబంధాలు తెగిపోయాయి. రెండో ప్రయోగంలో సాఫ్ట్‌ల్యాండింగ్ విఫలమైనప్పటికీ అప్పట్లో ప్రయోగించిన ఆర్బిటర్ ఇప్పటికీ పరిశోధనలు చేస్తూనే ఉంది. చంద్రయాన్-2లో ఆర్బిటర్ చంద్రునికి 100 కిలోమీటర్ల కక్ష్యలో తిరుగుతూ గత నాలుగేళ్లుగా తాను తీసిన ఛాయాచిత్రాలను భూ కేంద్రాలకు పంపిస్తోంది. అప్పట్లో ఎనిమిది పేలోడ్స్‌తో కూడిన ఈ ఆర్బిటర్ ఒక సంవత్సరం పాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు భావించినా అంతకుమించి ఏడున్నర సంవత్సరాల పాటు అది సేవలుఅందించే దిశగా పనిచేస్తోంది.ఇటీవల ప్రొపల్షన్‌మాడ్యూల్ నుంచి విడిపోయిన చంద్రయాన్-3లోని విక్రమ్‌ల్యాండర్ ఆ సమీప కక్ష్యకు వెళ్లినప్పుడు తమ్ముడిలాంటి ప్రస్తుత ల్యాండర్‌ని అన్నలాంటి అప్పటి ఆర్బిటర్ స్వాగతం పలికింది. ప్రస్తుతం ఈ రెండూ చంద్రుని చుట్టూ వేర్వేరు కక్ష్యల్లో తిరుగుతూనే ఉన్నాయి. దీనితో చంద్రపరిశోధనలు భారత శాస్త్రవేత్తలు ఎప్పటినుంచో జరుపుతున్నట్లు లెక్క.

**ఆ 17 నిమిషాలు అత్యంత సంక్లిష్టం:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రునిపై దిగడం అంత ఆషామాషీ కాదు. ముఖ్యంగా చివరి క్షణాలు అత్యంత సంక్లిష్టమైనవి. బుధవారం సాయంత్రం 5.47 గంటల నుంచి 6.04 గంటల మధ్యలోని 17 నిమిషాలు ఉత్కంఠభరితంగా ఉండే అవకాశముంది. చంద్రునిపై దిగడమే ఒక కష్టమైతే, చంద్రుని ఆవలి వైపున చీకటి ప్రదేశంలో మిట్టపల్లాలు ఎక్కువగా ఉండే దక్షిణ ధ్రువంపై వాలడం అత్యంత కష్టం. అందులోనూ చంద్రయాన్-3లో ఉన్న కెమెరాలు ముందుగా చంద్రుని దక్షిణ ధ్రువం ప్రాంతాలను ఫొటోలు తీసి తాపీగా ఉన్న ప్రదేశాన్ని ఎంచుకొని మరీ సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఈ స్థలాన్ని ఎంపిక చేసిన తర్వాత అత్యంత భద్రంగా ల్యాండర్‌లోని నాలుగు కాళ్లలాంటి పరికరాలు తక్కువ వేగంతో కిందికి దిగి సాఫ్ట్ ల్యాండింగ్ అయినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంది. ఏమాత్రం గోతులు, ఎత్తయిన ప్రాంతాలు అక్కడ ఉంటే విక్రమ్ ల్యాండర్ గతంలోలాగా నిరుపయోగమయ్యే ప్రమాదం ఉంది.

**గంటలోనే రోవర్ దిగవచ్చు:** విక్రమ్ ల్యాండర్ దక్షిణ ధ్రువంపై తాపీగా దిగిన తర్వాత ఒక గంటలోనే అందులోని ప్రజ్ఞాన్ రోవర్ నిచ్చెనలాంటి పరికరం నుంచి మెల్లగా దిగనుంది. ఈ సమయం కొంచెం ఎక్కువ, తక్కువ కూడా కావచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. 1749 కిలోల రోవర్‌తో కూడిన ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగిన తర్వాత తాను ఇప్పటిదాకా మోసుకెళ్లిన రోవర్‌తో కలిసి పరిశోధనలు చేస్తుంది. బుల్లి రోవర్ బరువు 26 కిలోలు కాగా, అందులో రెండు అతి చిన్న పేలోడ్స్‌ను అమర్చి ఉన్నారు. ల్యాండర్‌లోనూ ఇంకో మూడు పేలోడ్లు ఉన్నాయి. ఇవి ఒక లూనార్‌డే అంటే 14రోజుల పాటు చంద్రునిపై కొన్ని మీటర్ల దూరం తిరిగి పరిశోధనలు చేస్తాయి. ఇప్పటికే చంద్ర గ్రహంపై నీటి మడుగులు ఉన్నట్లు గుర్తించిన గత చంద్రయాన్‌లకు తోడుగా తాజా చంద్రయాన్-3 పరిశోధనలు మరిన్ని గుప్తమైన విశేషాలు శాస్త్రవేత్తలకు అందిస్తాయన్నది ఆసక్తికరంగా ఉంది.

# ప్రపంచ స్థాయిలో వ్యవ'సాయం'

జిల్లా ఒడ రేకువలో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,111 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు. గ్రామ పంచాయితీల స్థాయిలో విత్తన మరియు మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. ఇంకా ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా 25 చోట్ల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా 25చోట్ల ఫుడ్ ప్రాసెసింగ్‌కు అవకాశం ఉన్న పంటల గుర్తింపు. ఆ మేరకు యూనిట్ల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు కొనసాగుతోందన్న అధికారులు. వచ్చే ఏడాది (2022) జూన్ చివరి నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యం. కస్టమ్ హైరింగ్ సెంటర్లు (సిహెచ్‌సి), ఆర్బీకేల స్థాయిలో మొత్తం 10,750 కస్టమ్ హైరిర్ సెంటర్ల ఏర్పాటు. ఒకొక్క యూనిట్ వ్యయం రూ.15 లక్షలు. అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో 175 చోట్ల హైటెక్ హైవాల్యూం ఫామ్ మెకనైజేషన్ హబ్స్. ఒక్కో హబ్ వ్యయం దాదాపు రూ.1.5 కోట్లు. అలాగే ధాన్యం ఉత ్పత్తి ఎక్కువగా ఉండే నాలుగు జిల్లాల్లో ప్రత్యేక క్లస్టర్ల గుర్తింపు. ఆ మేరకు ఆయా జిల్లాల్లో మండలానికి 5 చొప్పున క్లస్టర్ స్థాయిలో కస్టమ్ హైరింగ్ కేంద్రాలు. ఒక్కోటి రూ.25 లక్షల వ్యయం అంచనాతో మొత్తం 1,035 క్లస్టర్ స్థాయి సిహెచ్‌సిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సీఎం ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖా ఆయా ప్రాజెక్టులపై రైతులకు అవగాహన కల్పించే దిశలో గ్రామ స్థాయి నుంచి ప్రచారాన్ని ప్రారంభించింది. వ్యవసాయ ప్రయోజనాల విషయంలో ఎక్కడ రాజీ పడకూదని ఆయన స్పష్టం చేసారు.ఇదే సందర్భంలో సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కొన్ని కీలకాదేశాలు జారీ చేస్తూ ఆహారశుద్ధికేంద్రాలు,ఆక్వాఫుడ్ ప్రాసెసింగ్,ఉద్యాన పంటల మార్కెటింగ్,ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటుధరలను కల్పించడం ప్రభుత్వ కీలక బాధ్యతగా తీసుకుంటుం దన్నారు.గ్రామీణ వికాసంలో అంతర్భాగంగా ఈ చర్యలు చేపట్టిందన్నారు.పల్లెలు పంటలు,పాడి,మంచి మార్కెటింగ్ వ్యవస్థలతో పాటు అనేక ఆధునీక సాంకేతిక సదుపాయాలతో విరాజిల్లుతాయన్నారు.

## కాలిమడమ నొప్పితో బాధపడుతున్న సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కాలిమడమ నొప్పితో బాధపడుతున్నారు.ఆయన ఇటీవల వ్యాయమం చేస్తున్న సందర్భంలో మడమ మెలికిపడినట్లు సమాచారం.ఈ క్రమంలో మడమ నొప్పికి ఆయన తన వ్యక్తిగత కార్యాలయ పరిధిలోని వ్యక్తిగత ఫిజియోథెరిపిస్టుతో చికిత్స తీసుకుంటున్నారు.అయినప్పటికి ఆయన ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ఆయన బిజీగానే ఉంటున్నారు.ఆయన నొప్పి విషయానికి సంబంధించి ఎంఆర్‌ఐ స్కాన్ చేయించుకోవాలని వ్యక్తిగత వైదు ్యలు సూచించారంటునా ్నరు.ఈ క్రమంలో నిన్న విజయవాడ ఎన్జీవోస్ మహాసభలకు వచ్చి వెళ్తూ ఆయన నగరంలోని మొగల్రాజపురంలోని ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వెళ్ళి ఎంఆర్‌ఐ స్కాన్‌తో పాటు వివిధ రక్త పరీక్షలు చేయించుకున్నట్లు కీలక సమాచారం,ఆయన సుమారు రెండుగంటల పాటు లా ్యబ్‌లో వైద్యపరీక్షలు అనంతరం ఆయన తిరిగి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి వెళ్ళినట్లు సమాచారం.సీఎం జగన్ సతీమణి భారతీరెడ్డి ఆయన వెంట ఉన్నారు.సీఎం జగన్ ప్రతినిత్యం తన వ్యక్తిగత జిమ్‌లో వా ్యయమం చేస్తారని సమాచారం.ఈ క్రమంలోనే ఆయనకు మడప నొప్పి వచ్చినట్లు సమాచారం.సీఎం జగన్ సెప్టెంబరు నుంచి అక్టోబరు నెల వరకు వివిధ జిల్లాల్లో పర్యటించేందుకు సన్నద్ధమవుతున్నారు.ఈ క్రమంలో మడమ నొప్పి సమస్య ఏర్పడినట్లు తెలుస్తోంది.సీఎం జగన్ ఈ నొప్పికి సంబంధించి వైద్యచికిత్స అందుతున్న దశలో తనకు నిర్దేశించే షెడ్యూల్‌ను అనుసరించి సీఎం జగన్ జిల్లాల టూర్‌ను నిర్వహించాలనే నిశ్చయంతో ఉన్నట్లు చెబుతున్నారు.



# నన్ను ఇబ్బంది పెడితే ఊరుకోను..బదులిస్తా!

## నా కుమారుడే నాకు ముఖ్యం

## రెండోరోజు తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి ఘాటు వ్యాఖ్యలు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** భారాసలో నన్ను ఇబ్బందిపెడితే చూస్తూ ఊరుకోనని, తగిన సమాధానంతో బదులిస్తానని తెలంగాణా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాకు నాకుమారుడే ముఖ్యమని, జీవితంలో నేను ఎవరినీ ఇబ్బందిపెట్టలేదు, నన్ను ఇబ్బంది పెడితే ఖచ్చితంగా బదులిస్తానన్నారు. మెదక్,మల్కాజ్‌గిరి కార్యకర్తలే నాకు ప్రాధాన్యం.నేను ఏ పార్టీని విమర్శించను. పార్టీలకు అతీతంగా ఉంటానన్నారు. నా కుమారుడికి టిక్కెట్ ఇస్తే గెలిపించుకుని వస్తానని అన్నారు. తనకు మల్కాజ్‌గిరితోబాటు మెదక్ టిక్కెట్ రోహిత్‌కు ఇస్తేనే బిఆర్‌ఎస్ తరపున పోటీచేస్తానని తేల్చిచెప్పారు. లేకుంటే స్వతంత్రంగా బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ టిక్కెట్‌ల కేటాయింపుపై మాల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి మంగళవారం ఉదయంతిరుమలలో మరోసారి ఘాటుగా స్పందించారు. తాను సోమవారం వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించానన్నారు.మంగళవారం ఉదయం మరోసారి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.అవసరమైతే హారీష్‌రావుపై పోటీచేస్తానని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో తన కుమారుడు ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజాసేవ చేశాడనితెలిపారు.మంగళవారం ఉదయం మరోసారి తిరుమలేశుని విఐపిబ్రేక్ దర్శనంలో దర్శించుకున్నారు.టిటిడిఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తుల లగేజీ నిర్వహణ!

సోమశేఖర్,హార్డ్‌వేర్ కోసం చెన్నైకి చెందిన చార్లెస్ మార్టిన్‌తో కలసి వివరించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమలకు వచ్చిన భక్తులు తమ ఫోన్‌లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియ ఆలస్యమవుతోందని భావించి కొందరు భక్తులు తమవెంట ఫోన్లను ఆలయంలోనికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రస్తుత విధానంలో లగేజీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండకుండా సులభంగా తిరిగి పొందవచ్చన్నారు. నూతన విధానంలో భక్తులు లగేజీ కౌంటర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్‌ను స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ డిపాజిట్ సమయంలో దర్శన టిక్కెట్, ఆధార్, భక్తుల వివరాలు సేకరిస్తామని ,వారి మొబైల్‌ను ఫౌచ్‌లో జాగ్రత్తగా ఉంచి వాటిని క్యూఆర్ కోడ్‌కు అను సంధానం చేసి భక్తులకు రశీదు అందజేస్తారని ఇఒ చెప్పారు. లగేజీ వాహనాలకు జిపిఎస్ అమర్చడం వల్ల భక్తులకు వారి లగేజీ చేరు సమయం మెసేజ్ రూపంలో అందుతుందన్నారు. అదేవిధంగా లగేజీ కౌంటర్ బయట వున్న డిస్‌ప్లే కియోస్కుల ద్వారా రసీదులను స్కాన్‌చేస్తే లగేజీ చేరిందా లేదా తెలుసుకునే వెసలుబాటు కలిగిందన్నారు. వాహనం ద్వారా లగేజీ తిరిగి ఇచ్చే కేంద్రాలకు లగేజీ చేరుకోగానే ట్రాలీ సహాయంతో కలర్‌కోడింగ్ విధానంలో కౌంటర్లకు పంపుతారని వివరించారు. వారి మొబైల్,లగేజీ భద్రపరచిన సెల్ఫ్‌రాక్ నంబర్ తెలుస్తుందని, తద్వారా సులభంగా లగేజీ పొందవచ్చని తెలిపారు. నూతన విధానం నెలరోజుల నుండి అమలులో ఉందని, రోజూ 60వేల మొబైల్‌ఫోన్లు, 40వేలకు పైగా బ్యాగులను డిపాజిట్ ,డెలివరీ చేయడం జరగుతోందని వివరించారు.ప్రస్తుత విధానంలో 16 కేంద్రాలద్వారా 44 కౌంటర్లలో ఈ ప్రక్రియ జరుగుతోందన్నారు. తిరుమలలో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, దివ్యదర్శనం, సర్వదర్శనం, సుపథం, శ్రీవారి మెట్టు, అలిపిరి లగేజీ డిపాజిట్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. కామన్‌లగేజీ కేంద్రాల వద్ద 20 కౌంటర్లు, జిఎన్‌సి వద్ద 6కౌంటర్లు, టిబిసి వద్ద 2లగేజీ తిరిగి ఇచ్చే కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.



# 28న ఢిల్లీకి చంద్రబాబు

## ఎపిలో ఓట్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఈనెల 28న ఢిల్లీలో పర్యటించనున్నారు.. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేయనున్నారు. ఓట్ల తొలగింపులో ఉరవకొండ తరహా ఘటనలు చాలా ఉన్నాయని ఆయన సిఇసి దృష్టికి తీసుకెళ్లనున్నారు.. వైకాపా సానుభూతి పరులకు సంబంధించిన దొంగ ఓట్లను చేర్చడం, తెదేపా అనుకూల ఓట్లను తొలగించటం తదితర అంశాలను ప్రస్తావించనున్నారు. వలంటీర్లతో తెదేపా, వైకాపా అనుకూల ఓట్ల సమాచారాన్ని ప్రభుత్వం సేకరిస్తోందని, తద్వారా అధి కార దుర్వినియోగానికి పాల్పడుతోందని సిఇసికి చంద్రబాబు తెలియజేయనున్నారు. ఓట్ల అక్రమాలపై ఉరవకొండ, పర్చూరు, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన సాక్ష్యాలను కూడ ఆయన అందజేయనున్నారు. ఉరవకొండలో అవకతవకలకు పాల్పడ్డ ఇద్దరు అధికారుల సస్పెన్షన్ విషయాన్ని కూడ బాబు సిఇసికి తెలియజేయనున్నారు. కాగా తెదేపా నేతల ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవటం లేదని కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదు చేయనున్నారు. అక్రమాలు నివారించాలని, బాధ్యులైన ప్రతి ఒక్కరిపైనా ఉరవకొండ తరహా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సిఇసిని కోరనున్నారు.

## హైకోర్టు నోటీసులు

లేదన్నారు.ఈ విషయంలో ప్రభుత్వానికి, సీఆర్డీఏకు విజ్ఞప్తి చేసినా తగిన రీతిలో స్పందించలేదని కోర్టుకు వివరించారు.రైతుల తరపు వాదనలు విన్న హైకోర్టు రైతులకు కౌలు చెల్లించడం లేదని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయంలో వివరణ కోరుతూ సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.తదుపరి విచారణను నాలుగువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# నిందితునికి ఉరిశిక్ష

శమ్మను హత్య చేసి సమీపంలోని ఓ చెరువులో పూడ్చి పెట్టివేశాడు. కుమార్తె సరళమ్మ ఆచూకీ కన్పించకపోవడంతో గంగులమ్మ ఈ విషయంపై మౌలాలీని నిలదీ యడంతో సరళమ్మకు కరోనా సోకడంతో ఆసు పత్రిలో వైద్యం చేయించుకొంటోందని నమ్మించి ఆపై మౌలాలీ గంగులమ్మను సైతం హత్య చేశా డు. తల్లి, కుమార్తెలు ఇద్దరిని హత్య చేయడంతో వారికి చెందిన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు అనాథలు అయ్యారు. అయితే మౌలాలీ ఎప్పటి నుండో గంగులమ్మ, సరళమ్మల వారి ఇంట్లోనే వుండటంతో పిల్లలు మౌలాలీ మాటలు వినేవారు. అక్కడే వుంటే గంగులమ్మ, సరళమ్మల హత్య విషయం బహిర్గతం అవుతుందని భావించిన మౌలాలీ ముగ్గురు పిల్లలను తీసుకొని కర్నాటకకు వెళ్ళి అక్కడే ఒక అద్దె ఇల్లు తీసుకొని పిల్లలను అక్కడే వుంచాడు. ఈ క్రమంలో సరళమ్మ కుమార్తెను మౌలాలీ కర్నాటక రాష్ట్రంలో వున్న అద్దె ఇంట్లో అత్యాచారం చేశాడు. ఈ పరిస్థితుల్లో గంగులమ్మ, సరళమ్మలతో పాటు వారి పిల్లలు కన్పించకపోవడంతో వారి సమీప బంధువు ధనమ్మ తంబళ్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మొదట్లో మిస్సింగ్ కేసును నమోదు చేసిన తంబళ్ళపల్లి పోలీసులు ఆపై ఈ కేసు విచారణకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలో రెండు హత్యల విషయం వెలుగులోకి వస్తే తాను పీకలోపు కష్టాల్లోకి వెళ్ళడం ఖాయమని భావించిన మౌలాలీ గ్రామ విఆర్‌ఓ వద్ద తన గుట్టు మొత్తం చెప్పివేశాడు. ఈ మేరకు విఆర్‌ఓ పోలీసులకు సమాచారం అందించడంతో ఈ మేరకు కేసు నమోదు చేసి తంబళ్ళపల్లి పోలీసులు నిందితుడిని కోర్టుకు హాజరుపరిచారు. కేసు మొత్తం పూర్వపరాలను విచారించిన న్యాయమూర్తి ఈ కేసుకు సంబంధించి నిందితుడు మౌలాలీకి ఉరిశిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు.

# నేషనల్ ఐకాన్‌గా సచిన్ టెండూల్కర్

డటాన్ని ఎన్నికల సంఘం గుర్తించింది. ఇందుకోసం ప్రముఖ సెలబ్రిటీలసాయంతో అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. వారిని నేషనల్ ఐకాన్స్‌గా సంభోదిస్తోంది. గత ఏడాది కూడా పంకజ్ త్రిపాఠిని నియమించింది. అంతకు ముందు ఎంఎస్ ధోనీ, అమీర్‌ఖాన్,మేరీకోమ్ వంటి ప్రముఖులను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌లుగా నియమించి అవగాహన పెంచే కార్యాచరణను అమలు చేసింది.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

ఆయన మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.ఎక్కడ నుంచి తాను పోటీ చేసిన విషయం త్వరలోనే చెబుతానని స్పష్టం చేసారు.ఓటు హక్కును వాడనప్పుడు ఓటు బ్యాంకింగ్‌గా మారుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు కొనసాగేదన్నారు.ఓటు హక్కును వినియోగించుకొని వారి ఇ ప్రభుత్వ పథకాలు రద్దు చేయాల్సిన అవసరాన్ని పదే,పదే స్పష్టం చేసారు.ఓటు హక్కుతో మంచి నాయకున్ని ఎంచుకోవాలన్నారు.అది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు.

## వారం - వర్జ్యం

23-8-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
సప్తమి రా.09-46; విశాఖ తె.04-50
వర్జ్యం ఉ.10-03 ల 11-40
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# నేటి నుంచి గిడుగు జయంతి వారోత్సవాలు

వాలను అన్ని జిల్లా కేంద్రాలతో పాటు తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రధానంగా గుంటూరు.విజయవాడ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు, రాష్ట్ర సచివాలయంలోని ఉద్యోగులకు కథలు, కవితలు ,అంత్యాక్షరీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అదే విధంగా సాహితీ స్రష్టలను, భాషా సేవకులను.:భాషా వారసత్వాన్ని పరిపుష్టం చేసేందుకు కృషి చేస్తున్న వారిని పెద్ద ఎత్తున గుర్తించి సముచిత స్థాయిలో సత్కరించడం జరుగుతుందన్నారు.ఈ నెల 23వ తేదిన ఉదయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ వారోత్సవాలు ప్రారంభమవుతాయి.29వ తేదిన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మధ్యాహ్నం 3గంటలకు జరిగే కార్యక్రమంతో ముగుస్తాయన్నారు.24వ తేది గురువారం ఉదయం 11.30గంటలకు విజయవాడ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలోను, 25వ తేదిన మధ్యాహ్నం ఆంధ్రా లయోలా కళాశాలల్లోను.26వ తేది ఉదయం విజయవాడ న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలోను, సాయంత్రం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలోను, ఈ నెల 27వ తేది ఆదివారం సాయంత్రం 5గంటలకు విజయవాడ ఘంటసాల సంగీత విశ్వవిద్యాలయంలోను,ఈ నెల28వ తేదిన సాయంత్రం 4గంటలకు వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోను పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# చెరువులో శవమై తేలిన బాలిక

దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. కొంతకాలంగా భర్త వేధింపులు తట్టుకోలేక నరసమ్మ తన ఇరువురు పిల్లలతో వేరే చోట కాపురం ఉంటుంది. రెండవ కుమార్తె మంజుల కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. ఎప్పటిలాగే పాఠశాలకు వెళ్ళిన మంజుల ఇంటికి తిరిగి రాకపోయేసరికి తల్లి నరసమ్మ ఆందోళనకు గురైంది. ఈ నేపథ్యంలో గొల్లపల్లి చెరువులో మైనర్ బాలిక మంజుల మృతదేహం ఉన్నట్లు బంధువులు తెలుసుకుని కనిగిరి పోలీసులకు సమాచారం అందించారు. ముఖంపై బండరాళ్ళతో కొట్టినందున స్కూల్ యూనిఫాం ద్వారా మంజుల మృతదేహాన్ని గుర్తించడం జరిగింది. బంధువులు తెలియజేస్తూ కన్నతండ్రే కర్కసంగా కుమార్తెను హతమార్చినట్లు ఫిర్యాదుచేశారు. కనిగిరి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపి, కేసునమోదుచేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీస్ రైటర్ తెలిపారు.

# 'బ్రిక్స్' సమావేశాలకు ప్రధాని మోడీ

మాట్లాడుతూ భేటీ జరిగే అవకాశం ఉందన్నారు. భారత విదేశాంగశాఖ మాత్రం ఈసమావేశం ఉంటుందని ధృవీకరించలేదు. బ్రిక్స్ సదస్సు తర్వాత ఏథెన్స్, గ్రీస్ దేశాల్లో పర్యటిస్తారు. గ్రీస్ ప్రధాని కైరియాకోస్ మిట్సోటాకిస్ ఆహ్వానం మేరకు ఆయన గ్రీస్‌లో తొలిసారి పర్యటనచేస్తున్నారు. 40 ఏళ్ల తర్వాత ఈ దేశంలో ప్రధాని పర్యటన కొత్తబంధానికి తెరతీస్తుందని చెప్పారు.రక్షణ, సాంస్కృతిక రంగాలపరంగా పరస్పర సహకారం,అలాగే రెండుదేశాలప్రజలను మరింతచేరువచేస్తామని చెప్పారు.

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఉత్సాహంగా గడుస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** ఖర్చులధికం. రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభాలు అధికం.

**తుల:** రుణాలు తీరుస్తారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించండి. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు మంజూరవుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY

DrawDate on:22/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 158497
2nd Prize Rs.7000/- 81714
3rd Prize Rs.3500/-
01863 05566 33486 44665 48400
53365 62252 69660 72894 92850
4th Prize Rs.200/-
0758 0799 0912 6162 6725 7435 7822
7884 8692 9335
5th Prize Rs.100/-
0501 0599 2616 4002 6340 7121 7144
7879 7984 8791
6th Prize Rs.50/-
0160 2167 3789 4667 6357 7644 9356
0286 2215 3940 4830 6402 7734 9413
0449 2366 3981 4864 6540 7763 9537
0562 2412 3984 4972 6723 7769 9605
0809 2761 4061 5151 6746 7891 9645
0840 2839 4113 5397 6838 7998 9647
0990 2955 4200 5583 7091 8283 9689
1015 3009 4201 5605 7113 8360 9823
1226 3072 4204 5758 7210 8455 9864
1391 3150 4320 5911 7221 8541 9935
1529 3220 4383 5917 7273 8641
1535 3303 4451 5939 7302 8776
1568 3411 4502 6007 7594 8898
1586 3615 4513 6072 7637 8946
1795 3765 4519 6102 7639 9269

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 465321
2nd Prize Rs.7000/- 70773
3rd Prize Rs.3500/-
00826 02561 12998 15342 22239
24589 29983 37231 41280 88997
4th Prize Rs.200/-
0496 0512 1781 4663 6769 6815 7426
7591 7843 8667
5th Prize Rs.100/-
0530 3324 4232 5433 6025 6637 7053
7469 7756 8574
6th Prize Rs.50/-
0045 1395 3180 4416 6138 7829 9190
0204 1415 3220 4460 6643 7891 9228
0281 1443 3222 4568 6686 8092 9245
0378 1469 3267 4583 6950 8293 9307
0499 1775 3402 5057 6996 8349 9377
0598 2050 3494 5092 7058 8378 9573
0764 2131 3610 5250 7290 8398 9628
0832 2212 3615 5328 7400 8414 9635
0843 2363 3650 5354 7412 8602 9707
0857 2604 3695 5445 7498 8620 9740
0908 2695 3834 5478 7507 8650
0951 2824 4090 5741 7508 9038
1157 2838 4155 5825 7558 9181
1329 3055 4178 5994 7564 9182
1375 3062 4190 6014 7707 9187

## ROSA DEAR SUPER TUESDAY

DrawDate on:22/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 841352
2nd Prize Rs.7000/- 13667
3rd Prize Rs.3500/-
09582 26552 34284 40874 49986
56249 76246 85694 89211 99032
4th Prize Rs.200/-
0478 0787 3450 6516 6704 7945 7972
8353 9487 9773
5th Prize Rs.100/-
1149 1446 3393 4208 4578 4947 6063
8131 8767 9749
6th Prize Rs.50/-
0022 1025 2550 4385 6391 7637 9422
0027 1233 2717 4669 6459 7709 9552
0102 1262 2803 4728 6481 8065 9578
0139 1304 2838 4754 6703 8276 9684
0144 1360 3024 4792 6722 8465 9706
0173 1655 3041 5228 6726 8483 9732
0174 1780 3153 5302 6753 8539 9766
0290 1825 3175 5341 6754 8690 9845
0597 1963 3425 5495 6811 8843 9938
0625 2155 3583 5654 6888 8890 9939
0710 2400 3630 5958 7346 8931
0779 2477 3694 6024 7401 8941
0836 2513 3852 6147 7470 8987
0837 2527 3865 6318 7494 9051
0856 2549 4342 6359 7523 9258

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 275528
2nd Prize Rs.7000/- 63921
3rd Prize Rs.3500/-
11843 17007 17069 18383 33172
33753 50742 85875 91162 95582
4th Prize Rs.200/-
1027 1302 3105 5319 5887
9016 9113 9483
5th Prize Rs.100/-
0877 2782 2799 2810 3470 5336 5952
8843 8861 8874
6th Prize Rs.50/-
0025 1896 3028 4269 6126 7500 9445
0157 1902 3142 4274 6142 7710 9471
0159 1937 3304 4394 6502 7957 9533
0517 2064 3319 4586 6555 8179 9573
0782 2131 3390 4627 6582 8567 9580
0836 2198 3419 4720 6639 8604 9688
0955 2246 3571 4806 6705 8705 9794
1069 2384 3614 4895 6854 8749 9809
1116 2413 3727 4934 6894 8771 9892
1334 2444 3894 5285 7135 8910 9930
1363 2680 3939 5469 7136 8979
1524 2767 3993 5474 7231 8997
1660 2797 3998 5501 7258 9104
1737 2854 4028 5507 7334 9324
1776 2978 4138 5669 7352 9382

## THANGAM VAIRAM CHANCE TUESDAY

DrawDate on:22/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 464189
2nd Prize Rs.7000/- 85235
3rd Prize Rs.3500/-
00978 06242 10930 12446 26351
36032 42832 46374 49069 56773
4th Prize Rs.200/-
0332 4732 5107 5593 5625 6268 7074
7275 7845 8228
5th Prize Rs.100/-
0508 0960 1134 2819 2872 4192 5770
5857 6373 8861
6th Prize Rs.50/-
0234 1218 2381 4402 5624 6846 8513
0258 1244 2806 4488 5726 7083 8536
0429 1287 2853 4549 5788 7185 8991
0552 1299 2891 4611 5878 7261 9324
0562 1393 3060 4721 5967 7280 9383
0576 1522 3128 4781 6046 7289 9444
0586 1550 3227 4796 6136 7300 9462
0595 1680 3256 5045 6262 7310 9733
0611 1740 3362 5068 6329 7469 9735
0640 1842 3387 5090 6436 7560 9962
0776 1879 3420 5319 6555 7647
0851 1981 3762 5325 6622 7850
0869 2136 3831 5359 6661 7881
0896 2310 3844 5538 6715 7967
1018 2373 4388 5617 6777 8212

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 558746
2nd Prize Rs.7000/- 50537
3rd Prize Rs.3500/-
04972 23315 36784 40310 43539
49665 70077 71436 82021 87528
4th Prize Rs.200/-
0796 1022 1317 1712 2608 3296 3697
4743 6260 8594
5th Prize Rs.100/-
2580 4044 4627 5784 6331 7102 8007
8255 9568 9636
6th Prize Rs.50/-
0076 1110 2510 3482 5055 6876 8950
0133 1196 2575 3642 5212 7067 8955
0338 1205 2755 3681 5414 7193 9047
0438 1370 2771 3735 5554 7211 9175
0447 1371 2796 3826 5722 7310 9514
0509 1561 2917 3842 5792 7739 9532
0617 1968 2920 4247 5793 7858 9547
0682 1978 2983 4284 5929 7966 9745
0774 2005 3010 4288 5973 7990 9840
0888 2044 3232 4344 6414 8016 9852
0932 2113 3276 4617 6598 8093
0936 2195 3331 4740 6609 8332
0982 2240 3446 4828 6708 8587
1004 2244 3467 4834 6848 8591
1010 2349 3469 4958 6850 8660

## NALLANERAM MANI CHANCE TUESDAY

DrawDate on:22/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 755137
2nd Prize Rs.7000/- 31469
3rd Prize Rs.3500/-
00296 21754 27107 32339 41609
57236 79567 88997 91222 97138
4th Prize Rs.200/-
0348 1113 2607 2636 2806 3936 4963
7724 9075 9354
5th Prize Rs.100/-
0489 5099 5284 5666 5984 6001 6497
6842 8998 9979
6th Prize Rs.50/-
0120 1942 3566 5002 6125 7485 8952
0142 1962 3686 5039 6171 7546 8980
0157 2182 3696 5097 6218 7668 9158
0307 2290 3776 5109 6329 7674 9255
0337 2292 3878 5193 6346 7797 9334
0479 2412 3918 5212 6440 7812 9565
0586 2423 4055 5308 6480 7979 9572
0666 2523 4057 5435 6500 7985 9621
0667 2751 4141 5505 6838 8092 9628
0882 2802 4251 5565 6912 8099 9652
1152 2884 4468 5740 7090 8429
1281 2953 4499 5745 7129 8507
1504 2982 4826 5765 7191 8551
1512 3373 4848 5848 7265 8563
1607 3538 4913 6037 7384 8789

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 436439
2nd Prize Rs.7000/- 73561
3rd Prize Rs.3500/-
04730 09168 16260 32764 44792
47748 62346 78973 82867 92181
4th Prize Rs.200/-
0696 1431 1514 1574 2205 2463 2965
4098 5424 5783
5th Prize Rs.100/-
0697 1261 1724 3450 5425 5485 6014
6884 8820 9141
6th Prize Rs.50/-
0018 1455 3325 4485 5799 7627 9154
0095 1465 3337 4941 5955 7661 9232
0181 1501 3613 5001 6121 7711 9244
0220 1785 3671 5081 6174 8092 9342
0234 1803 3681 5116 6487 8164 9443
0291 1893 3933 5188 6493 8315 9571
0389 2230 4068 5456 6510 8419 9636
0514 2317 4103 5498 6676 8508 9691
0515 2386 4133 5533 6729 8516 9837
0716 2415 4161 5537 6865 8680 9912
0870 2453 4164 5557 7223 8764
0930 2731 4332 5578 7485 8968
1140 2906 4338 5594 7538 9117
1391 2983 4347 5650 7595 9128
1410 3164 4453 5682 7624 9144

## KUMARAN VISHNU MOON TUESDAY

DrawDate on:22/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 947299
2nd Prize Rs.7000/- 48906
3rd Prize Rs.3500/-
26434 27517 52885 53965 54207
58576 78139 84248 88003 94356
4th Prize Rs.200/-
0490 0903 1714 2044 2473 2809 4638
4864 8886 9946
5th Prize Rs.100/-
3650 3810 4453 4629 5240 5577 6142
6209 8126 9799
6th Prize Rs.50/-
0104 2303 3159 4379 6110 7711 8654
0779 2409 3213 4526 6128 7783 8726
0828 2480 3238 4535 6178 7815 8737
0901 2608 3313 4650 6252 7816 8766
0961 2612 3347 4720 6258 7876 8863
1002 2614 3476 5223 6477 7893 9004
1027 2697 3510 5289 6559 7905 9301
1075 2869 3514 5298 6641 8163 9720
1155 2906 3656 5336 6771 8178 9905
1483 3024 3935 5363 6943 8290 9971
1583 3051 3979 5444 6997 8308
1818 3059 4016 5503 7049 8367
1870 3082 4023 5812 7554 8463
1937 3121 4085 5894 7673 8535
2082 3133 4089 5913 7679 8605

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 785353
2nd Prize Rs.7000/- 62165
3rd Prize Rs.3500/-
18860 22665 26277 26622 42581
50249 52465 69139 81002 83439
4th Prize Rs.200/-
0331 1602 2260 2534 3736 7148 7739
7989 8937 9833
5th Prize Rs.100/-
0484 0513 0540 1628 2229 4358 4519
5585 5733 7795
6th Prize Rs.50/-
0162 1088 2494 3760 5260 7125 8612
0203 1206 2501 3766 5463 7255 8749
0306 1261 2517 3779 5534 7297 9015
0308 1290 2602 3836 5681 7363 9070
0417 1460 2616 3917 5682 7405 9178
0554 1578 2691 3964 5711 7730 9284
0565 1760 2939 4062 5744 7759 9373
0569 1857 2951 4122 5941 7789 9549
0617 2016 3275 4335 6129 7832 9890
0626 2061 3343 4495 6169 7876 9899
0788 2111 3383 4757 6288 7904
0818 2135 3491 4860 6631 7985
0891 2140 3559 4879 6987 8025
0935 2327 3585 4945 6995 8218
1004 2464 3681 5027 7081 8435

## SWARNALAXMI LION CORAL TUESDAY

DrawDate on:22/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 126812
2nd Prize Rs.7000/- 72333
3rd Prize Rs.3500/-
15621 26373 37206 48254 59105
61788 72941 83547 94225 94834
4th Prize Rs.200/-
2019 2587 2789 4308 4347 4455 7435
8094 8996 9823
5th Prize Rs.100/-
2754 4276 4499 5335 6384 6609 6676
8689 8901 9692
6th Prize Rs.50/-
0022 0973 2484 4285 5710 6741 9103
0282 1247 2600 4474 5763 7175 9109
0330 1293 2618 4525 5823 7186 9121
0363 1322 2706 4538 5994 7556 9155
0485 1355 2792 4572 6024 8006 9482
0564 1446 2830 4671 6096 8184 9649
0618 1507 3018 4765 6210 8220 9667
0666 1508 3126 4926 6260 8385 9807
0671 1538 3387 4970 6302 8426 9927
0688 1632 3410 5009 6458 8539 9947
0755 1789 3483 5049 6466 8765
0793 1890 3820 5076 6480 8909
0858 2183 3920 5365 6487 8976
0880 2208 3976 5414 6534 9050
0893 2446 4089 5704 6620 9102

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 836750
2nd Prize Rs.7000/- 47853
3rd Prize Rs.3500/-
14515 25447 25615 36484 47457
58218 69294 71125 82429 93660
4th Prize Rs.200/-
0420 0431 1390 3733 5866 6636 7644
8792 8853 9957
5th Prize Rs.100/-
1781 2693 3287 4585 6273 6320 7532
7584 7714 8109
6th Prize Rs.50/-
0119 1791 2894 4859 6208 7258 8810
0147 1866 3112 4926 6212 7335 8924
0179 1920 3250 4952 6216 7379 9107
0276 1984 3328 4965 6265 7389 9271
0303 2033 3527 5083 6305 7718 9407
0412 2089 3732 5149 6329 7738 9476
0949 2248 3759 5204 6340 7778 9608
1237 2261 3979 5345 6355 7981 9677
1244 2303 4121 5402 6378 8118 9707
1270 2354 4226 5442 6562 8300 9875
1470 2455 4244 5540 6714 8303
1567 2552 4392 5656 6769 8305
1569 2672 4505 6100 6966 8366
1592 2682 4570 6130 7055 8421
1763 2811 4578 6172 7210 8597

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## మదనపల్లెలో మూడు నియోజకవర్గాల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి



మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధనన్ రెడ్డి,హాజరైన వివిధశాఖల అధికారులు

**మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో పీలేరు, తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గాల అధికారులతో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్‌బాషా, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా నవరత్నాలు పేదలందరికి అందేలా చూడాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసి గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. జగనన్న హౌసింగ్ లేవుట్లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాల న్నారు. నాడు-నేడు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యాభివృద్ధి ద్వారా ప్రగతి సాధ్యం అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వేల కోట్ల రుపాయలను ఖర్చు చేస్తొందన్నారు. అధికారులు బాధ్యతతో పనులు చేయించాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఇంటి ముంగిటికే వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తొందని, 104 వాహనం ద్వారా డాక్టర్లు ప్రజల వద్దకు చేరి ఆరోగ్యచికిత్స లు నిర్వహించాలన్నారు. ప్రతిరోజూ వైద్యచికిత్సల కోసం ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారు. ఎంతమందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. తదితర వివరాలను తమకు రిపోర్ట్ పంపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ, వ్యవసాయం, పండ్లతోటల పెంపకంపై సమీక్షించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. రాయితీతో రైతులకు బిందు తుంపర్ల సేద్యంకు సంబంధించి పరికరాలను అందజేయాలన్నారు. పిఎస్‌సి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు ఎప్పటికప్పుడు బిల్లులను అప్‌లోడ్ చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు విన్నవించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఉపాధిహామీ పథకంకింద పనిదినాలు పెంచి పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, మూడు నియోజకవర్గాలకు చెందిన వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలతో సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు వేగవంతానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## పోస్టులరద్దులో సైతం బోర్డు లక్ష్యాన్ని అధిగమించిన దక్షిణ మధ్య రైల్వే

# తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 2,195 పోస్టుల రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను అధిగ మించడంలో నిత్యం రికార్డు సృష్టించే, తెలుగురాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పోస్టులరద్దు ప్రక్రియలోనూ సైతం రైల్వే శాఖ నిర్వేశిత లక్ష్యాన్ని అధిగమించి మరో రికార్డును నమోదు కూడా చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 2,071 పోస్టులను రద్దు చేయాలని రైల్లే బోర్డు మన రైల్వే జోన్‌కు లక్ష్యాన్ని నిర్దేశించగా మన జోన్ మాత్రం అదనంగా మరో 124 పోస్టులను కలిపి మొత్తం 2,195 పోస్టులను రద్దు చేశారు. నీటిలో వర్క్ స్టడీ పోస్టులు సైతం ఉండటం గమనార్హం. ఈ ఏడాది జులై 01 నాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 77 గెజిటెడ్ పోస్టులు, మరో 10వేల 338 నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో తాజాగా దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న 2,195 పోస్టులను రద్దు చేశారు. వీటిలో వర్క్ స్టడీ పోస్టులు సైతం ఉండటం గమనార్హం. ఈ ఏడాది జులై 01 నాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 77 గెజిటెడ్ పోస్టులు, మరో 10వేల 338 నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో తాజాగా దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న 2,195 పోస్టుల రద్దు నిర్ణయం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అన్న చందంలా ఉంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని ఆయా డివిజన్‌లు, విభాగాలు, వర్క్‌షాపులు, యూనిట్లలో రద్దు చేసిన పోస్టుల రద్దు వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ డివిజన్‌లో 187, హైదరాబాద్‌లో 130, విజయ వాడ-247, గుంతకల్లు-214, గుంటూరు-06, నాందేడ్-94, లాలాగూడ వర్క్‌షాప్-60, గుంటుపల్లి వర్క్‌షాప్-43, తిరుపతి వర్క్‌షాప్-58, ఎలక్ట్రికల్ వర్క్‌షాప్-42, మెట్టుగూడ యస్ అండ్ టి వర్క్‌షాప్-60, స్టోర్స్ విభాగం ( రైల్వేప్రింటింగ్ ప్రెస్‌మినహా)-272 పోస్టులను రద్దు చేయాలని నిర్ణయించారు.

**జోనల్‌ప్రధాన కార్యాలయంలో**

జనరల్ అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్, సిపిఆర్‌ఓ, క్యాంటీన్‌లలో-34, పర్సనల్, రైల్వే డిగ్రీ కళాశాల-31, సివిల్ ఇంజినీరింగ్-16, మెకానికల్ (సిఎంఇ, పవన్, యస్‌టిసి)-14, ఆపరేటింగ్, జెడ్‌ఆర్ టిఐ-29, కమర్షియల్-47, యస్ అండ్‌టి, యస్‌టిటి- 20 ఎలక్ట్రికల్-10, మెడికల్(సిఎండి, లాలాగూడ సెం ట్రల్‌ఆసుపత్రి)-65, యస్‌అండ్‌ఏఓ-11, అకౌంట్స్-390, రైల్వే పాఠశాలలు-20, నిర్మాణాల విభాగంలో-95, చొప్పున మొత్తం 2,195 పోస్టులను రద్దు చేశారు. దీంతో ఉన్న సిబ్బందిపై అదనపు పనిభారం పడనుంది.

## రాష్టంలో త్రిప్లింగ్ రైలు మార్గం పనులు

# సీమాంధ్రలో రైళ్ల రద్దు..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ గుణదల- విజయవాడ-విజయవాడ ఈశాన్యం రైల్వే స్టేషన్లలో జరుగుతున్న త్రిప్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున రాయలసీమ వైపు నుంచి ఈశాన్యం వైపు వెళ్లేరైళ్లను ఈ నెల 31 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228, ఈ నెల 29 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 పాసింజర్‌ను ఈనెల 30వరకు రద్దు చేశారు. ఈ నెల 23, 25, 28 తేదీల్లో మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్‌కు బయలుదేరే నెంబర్ 17211 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24, 26, 29 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నంకు బయలుదేరే నెంబర్ 17212 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేశారు. తిరుపతి నుంచి కాకినాడ పోర్ట్‌కు వెళ్లే నెంబర్ 17249 పాసింజర్‌ను ఈ నెల 29 వరకు, కాకినాడ పోర్ట్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17250 పాసింజర్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, కడప నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17487 తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, విశాఖపట్నం నుంచి కడప వెళ్లే నెంబర్ 17488 తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29వరకు, ఈ నెల 26, 28, 31 తేదీల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22707 ఎసి డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25, 27, 30 తేదీల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708 ఎసి డబుల్‌డెక్కర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 26న భువనేశ్వర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 02809 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27న తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28న విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 08583 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 29న తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08584 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 24, 26, 28, 29 తేదీల్లో ధర్మవరం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 07096 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 25, 27, 28 తేదీల్లో మచిలీపట్నం నుంచి ధర్మ వరంకు బయల్దేరే నెంబర్ 07095 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రోక్షణ



ఇఓ కెవి.సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుస అపశృతులు చోటు చేసుకున్నాయి. పరిహారార్థం సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఇఓ కెవి సాగర్‌బాబు వివరించారు. ఆర్చకులు పరిశీలకుల సలహాల మేరకు పరిహార్థం అంటూ సంప్రోక్షణ జరిపించినట్లు తెలిపారు. మంగళవారం రాహుకాల సమయం తరువాత ఆలయార్చకులు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత వారం ధర్మప్రచార రథం మాసోత్సవాలను ప్రారంభించటానికి సంబంధిత శాఖ మంత్రి రాక సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేయటానికి చేపట్టిన శుభ్రతలో భాగంగా పనులు చేపట్టిన నరేంద్ర అనే కార్మికుడు కాలభైరవ ఆలయం వద్ద విద్యుత్ షాక్‌కు గురయ్యారు. అయితే ఆతను ఆలయంలో మృతి చెందలేదని ఆలయాధికారులు సమర్థించుకున్నారు. వారంలో శానిటరీ విభాగానికి చెందిన అధికారి రఘునాథ్‌రెడ్డి, తరువాత ఆలయ అర్చకులు మృతి చెందారు. దాంతో ఆలయంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో అర్చకుల సలహాల మేరకు యాగశాల వద్ద కలశస్థాపన గావించారు. స్థానిక ఆచారాలు, సంప్రదాయాల మేరకు హోమాలు నిర్వహించారు. తెలిసి తెలియక ఒక వేళ తప్పిదం జరిగి ఉంటే ఉపశనం కల్పించాలని కోరుతూ పూజలు నిర్వహించి కలశ నీటితో సంప్రోక్షణ చేయటం జరిగింది. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి సారధ్యంలో పరిహార పూజలు నిర్వహించి ఆలయాన్ని శుద్ధి చేసామని ఇఓ సాగర్‌బాబు వివరించారు.

**అర్చకుని కుటుంబానికి సహాయం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద నిత్యం పూజలు నిర్వహించే అర్చకులు శ్రీపాదరావు(44) గుండెపోటుతో మృతి చెందినారని ఆయన కుటుంబాన్ని అదుకొనుటకు చర్యలు తీసుకుంటామని ఇఓ కెవి సాగర్‌బాబు మంగళవారం వివరించారు. సోమవారం శ్రీపాదరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం వివరిస్తూ అర్చకుని కుటుంబానికి ఆలయం తరఫున సంతాపం తెలిపామన్నారు. అలాగే ఆతని కుటుంబాన్ని ఆదుకొనుటకు కుటుంబంలోని ఆతని సతీమణి అభ్యర్ధన మేరకు అవకాశం కల్పిస్తామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఆలయంలో పని చేసే ఉద్యోగుల సంక్షేమానికి వెనుకడుగువేసే ప్రసక్తి లేదన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యుత్తమ భద్రత

## కొండపై అవసరమైనచోట్ల పోలీసు పికెటింగ్‌లు: జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యుత్తమ భద్రత కల్పించనున్నట్లు తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి తెలిపారు. శ్రీవారి భక్తుల భద్రతే ధ్యేయంగా దేవుని బ్రహ్మోత్సవాల నిర్వహణకు తిరుపతి పోలీసుశాఖ సిద్ధంగా ఉందన్నారు. టిటిడి అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ బందోబస్తు ఏర్పాటుచేయనున్నామన్నారు. గత బ్రహ్మోత్సవాల్లో ఎదురైన చిన్నచిన్న లోటుపాట్లను బేరీజువేసుకుని ఈ సంవత్సరం రెండు బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించామన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్, అక్టోబర్‌లో జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో అటు ఆలయం భద్రత ఇటు తరలివచ్చే లక్షలాదిమంది భక్తులరక్షణకు అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం పోలీసు అధికారులతో ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సమీక్షించారు. తిరుమల పుణ్యక్షేత్రాన్ని పూర్తిగా భద్రతాపరమైన అష్టదిగ్బంధనం చేసి, పోలీసుల నియంత్రణలోనికి తీసుకుని అవసరమైన చోట్ల పోలీసు పికెట్లు ఏర్పాటుచేయాలన్నారు. క్రైమ్ పార్టీ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి భక్తులతో కలసిపోయి నేరాలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీల్లో ప్రవేశం, నిష్క్రమణ వద్ద ఎలాంటి ఘటనలు జరగ కుండా ఎస్‌ఐ ఆపై స్థాయి అధికారులను నియమిస్తూ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమలలో ప్రస్తుతం అవసరమైన అన్నిచోట్ల సిసికెమెరాలు ఏర్పాటుచేసి సిసిటివిలను కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా నేరాలు జరిగిన వెంటనే గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకుని నేరాలు అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. తిరుమల, తిరుపతి తోబాటు ఘాట్‌రోడ్లలో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ, భక్తులకు ట్రాఫిక్ సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు పటిష్టంగా చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వారికి కేటా యించిన పాయింట్‌వదలి ఎట్టిపరి స్థితుల్లో కూడా పక్కకు వెళ్ళకూడదన్నారు. మానవసేవామాధవసేవగా బావించి విధులు నిర్వహించాలని ఎస్‌పి దిశానిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పిలు మునిరామయ్య, కులశేఖర్, వెంకట రావు, విమలకుమారి, ఎస్‌బి డిఎస్‌పి గిరిధర్, తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# యువతలో ధార్మిక భావాలు పెంపొందించండి

## టిటిడి ఛైర్మన్ భూమనతో విశాఖ శారదాపీఠాధిపతి

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** యువతలో ధార్మిక భావాలు పెంపొందించేలా ధార్మిక కార్యక్రమాలను రూపొందించాలని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి సూచించారు. భక్తులకు,వన్యప్రాణులకు రక్షణ జోన్‌గా తిరుమల నడకదారులను అభివృద్ధిచేయాలని సూచించారు. మంగళవారం ఉదయం రుషికేశ్‌లోని స్వరూపానందస్వామిని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు గౌరవపూర్వకంగా కలిశారు. స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఛైర్మన్ దంపతులు స్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడిలో వేదపారాయణదారుల ఖాళీలను భర్తీచేయాలని, ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీటవేయాలని కోరారు. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వరూపానందస్వామి టిటిడి ఛైర్మన్ దంపతులను శాలువతో సన్మానించారు.



# యానాంలో నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త:** యానాం నియోజకవర్గం యానాంలోని యూకేవి నగర్‌కి చెందిన మీసాల మౌనిక తల్లి దండ్రులు పది సంవత్సరాల క్రితం చనిపోయారు. ఈమెకు ఓ అక్క, చెల్లి ఉన్నారు. మౌనిక కాకినాడజిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగిలోని రాయల్ కాలేజీలో నర్సింగ్ చదువుతోంది. ఈమె అక్క, చెల్లికి వివాహాలై అత్తవారింట్లో ఉంటున్నారు. మౌనిక ప్రస్తుతం మేనమామ త్రిమూర్తులు సంరక్షణలో ఉంటోంది. రెండు సంవత్సరాలుగా కురసాంపేటకు చెందిన నిమ్మకాయల చిన్నాతో ప్రేమలో ఉంది. గంజాయికి బానిసైన చిన్నా రెండు నెలల క్రితం రూ.500 రూపాయలు అడిగితే తన సోదరుడు ఇవ్వలేదనో కోపంతో ఒంటికి నిప్పంటించుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు మంటలు ఆర్పి కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.




మౌనిక(ఫైల్)

**చిన్నాను తలుచుకుని కుమిలిపోతూ..** తాను ప్రేమించిన చిన్నా మరణించడంతో షాక్‌కు గురైన మౌనిక అప్పటినుంచి కాలేజీకి వెళ్లడం మానేసింది. నిత్యం చిన్నాను తలచుకుని కుంగిపోయింది. అతనికి సంబంధించిన వస్తువులు, దుస్తులు, ఫోటోలు తన గదిలోని గోడలకు అతికించి చూసుకుంటోంది. కనీసం గది దాటి బయటకు రావడం లేదు. అలానే మానసిక కుంగుబాటుతో సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. మేనమామ త్రిమూర్తులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, యువతి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత బంధువులకు అప్పగించారు. అనంతరం ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**వెంకటగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాక్షస పాలన తలపిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం వెంకటగిరిలోని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నివాస గృహంలో తిరుపతి జిల్లాలోని టీడీపీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. తనపై కూడా 8 కేసులు పెట్టారని, నేను బెయిల్ కూడా తెచ్చుకోలేదని, అరెస్టు చేసుకోమన్నారు. మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, 18 మంది నాయకులపై అత్యాయత్నం కేసు పెట్టడం దారుణమన్నారు. దిష్టి బొమ్మను దగ్ధం చేస్తే 307 సెక్షన్ ఎలా పెడతారని ప్రశ్నించారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లపై కూడా అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. 2024లో వైసీపీ ప్రభుత్వం పతనం తప్పదన్నారు. అక్రమ కేసులు ఎత్తివేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు నరసింహయాదవ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుధీర్‌రెడ్డి, తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుగుణమ్మ, సీనియర్ టీడీపీ నాయకులు గంగా ప్రసాద్ మాట్లాడుతూ వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జి.నాగేశ్వరరావు,నాయకులు మస్తాన్‌యాదవ్, చంద్రమౌళిరెడ్డి, కోటేశ్వరంరెడ్డి, ఏలేశ్వరం రామచంద్రనాయుడు, చెంగారావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు హైదరాబాద్ త్రిపుల్‌ఐటి సిల్వర్ జూబ్లీ వేడుక

## చంద్రబాబు ముఖ్యఅతిథిగా విద్యార్థులతో ముఖాముఖి

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్ త్రిపుల్ ఐటి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబునాయుడు పాల్గొనున్నారు. త్రిపుల్‌ఐటి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఈనెల 23న (బుధవారం) సాయంత్రం 5 గంటలకు క్యాంపస్‌లో నిర్వహించనున్న ఇంట్రాక్షన్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. త్రిపుల్ ఐటి ఆవిర్భావం, ఐటీ సెక్టార్ గ్రోత్ వంటి అంశాలపై విద్యార్థులతో చర్చలో చంద్రబాబు మాట్లాడతారు. ఇదిలా ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా చంద్రబాబు హయాంలో 1998లో త్రిబుల్ ఐటి హైదరాబాద్ ఏర్పాటైంది. కాగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా కొద్ది రోజులుగా త్రిపుల్‌ఐటి యాజమాన్యం పలు ఈవెంట్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా బుధవారం చంద్రబాబు ముఖ్యఅతిథిగా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్,గెజిటెడ్ ఆఫీసర్సు అసోషియేషన్‌గా ఎపిఎన్జీవోస్

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎన్‌జీవోస్ ఇకపై ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్సు అసోషియేషన్(ఏపీఎన్‌జీజీవో)గా మారనుంది. ఆ మేరకు విజయవాడలో జరుగుతున్న ఏపీఎన్‌జీవోస్ 21వ మహాసభలో రెండవ రోజైన మంగళవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఏపీఎన్‌జీవోస్ బైలాస్‌లోను ఇందుకు సంబంధించిన కీలక మార్పులు చేసామని ఏపీ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ సంఘం విధి విధానాలు,నిబంధనలు తదితరంశాల్లో మార్పులు, చేర్పులు చేసామన్నారు. సంఘంలో సభ్యత్వం అధికంగా పెరిగిందన్నారు. ఇందుకు అనుగుణంగా కార్యవర్గంలో పోస్టులు పెంచుతున్నామన్నారు. రాష్ట్రంలో అయిదు పోస్టులు, జిల్లాల్లో రెండు, తాలుకాల్లోని విభాగాలకు సంబంధించి రెండుపోస్టులు పెంచుతున్నట్లు ఆయన వివరించారు. ఏపీఎన్‌జీజీవో 26శాఖలుగా ఉంటుందన్నారు. తమ సంఘంలో చోటు చేసుకున్న మార్పులు, బైలాలో సవరణలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాల్సివుందన్నారు. ప్రభుత్వం ఆమోదించిన తరువాత తాము చేసిన మార్పులు అమల్లోకి వస్తామని శ్రీనివాసరావు వివరించారు. ఏపీఎన్‌జీవోస్ కీలక నేతల్లో ఒకరైన విద్యాసాగర్ మాట్లాడుతూ తమ సంఘంలోని చాలా ఎన్‌జీవో పోస్టులు గెజిటెడ్ అయ్యాయన్నారు. అందువలన గెజిటెడ్‌ను కుడా తమ సంఘంలో కొనసాగించే విధంగా సంఘంలో మార్పులు చేసామ్నారు. ఇకపై తమ సంఘం ఏపీ ఎన్‌జీజీవో కొనసాగుతుందన్నారు. గతంలో ప్రకటించినట్లు తమ సంఘంలో మహిళా నాయకులకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో 250 పోస్టులను మహిళలకు కేటాయించడం జరుగుతుందన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రస్తుత తమ సంఘం మహాసభ ఒక చారిత్రాత్మక పరిణామన్నారు.

# చిరంజీవిని విమర్శించినట్లు నిరూపించాలి: మాజీ మంత్రి కొడాలి




**గుడివాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా స్టార్ చిరంజీవిని తాను విమర్శించినట్లు నిరూపించాలని మాజీ మంత్రి,గుడివాడ ఎంఎల్‌ఏ కొడాలి వెంకటేశ్వ రరావు (నాని) సవాల్ విసిరారు. నేనేం మాట్లాడానో చిరంజీవి ,ఆయన అభిమానులకు తెలుసునన్నారు. ఈ విషయంలో తామంతా ఒక స్పష్టతతో ఉన్నామన్నారు. గుడివాడలో నిర్వహించిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో కొడాలినాని పాల్గొని, భారీ కేక్‌ను కోసారు. చిరు అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి జోలికి వెళ్లని పెద్దాయన చిరంజీవిని విమర్శించేంత సంస్కారహీనుడని కాదన్నారు. ఆయన అభిమానులు ముసుగులో తెలుగుదేశంపార్టీ, జనసేన శ్రేణులు గుడివాడ రోడ్లపై దొర్లారన్నారు. చిరంజీవి, మాకు మధ్యఅగాధం సృష్టించాలని కుట్రలు చేస్తున్నారన్నారు. పెద్దాయనగా ఆయన చెప్పేసూచనలు పాటిస్తామన్నారు. డ్యాన్సులు, నటన చేతగాని వాళ్లకు చిరంజీవి సలహాలు ఇవ్వాలనే చెప్పానన్నారు. పకోడి గాళ్లంటే ఎవ్వరనేది ఆయనకు, అభిమానులకు అర్థమైందన్నారు. ఈ విషయంలో చిరంజీవి అభిమానులకు పూర్తి అవగాహన ఉందన్నారు. తన వెంట ఉండే వ్యక్తుల్లో 60శాతం మంది చిరంజీవి అభిమానులన్నారు. రాజకీయాలకతీతంగా చిరంజీవికి అభిమానులున్నారన్నారు. తనకు ఆయనకు ఎటువంటి విబేధాలు లేవు అన్నారు. చిరంజీవిని వ్యక్తిగతంగా గౌరవిస్తామన్నారు. ప్రజారాజ్యం పార్టీ ప్రచార సమయంలో గుడివాడలోని తన కార్యాలయం మీదుగా చిరంజీవి వెళ్తే రాజకీయాలకు అతీతంగా ఆయనకు చేతులు ఎత్తి నమస్కరించానన్నారు. ఆయనను అనేక సందర్భాల్లో కలిసినట్లు తెలిపారు. ఈ విషయంలో వివాదాలను సృష్టించాలని ప్రయత్నించే వారు అభాసుపాలవుతారన్నారు. తాను ముక్కుసూటిగా మాట్లాడతానన్నారు. అయినప్పటికీ ఆలోచించే మాట్లాడుతున్నారు.

# చెంగల్వరాయునికి కోటి దండాలు షణ్ముఖునికి షోడశాభిషేకాలు

## కిటకిట లాడిన సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతోంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వ హించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ,పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులనుఆకట్టుకునేరీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలుతీర్చిదిద్దుతున్నారు.



**కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆల యంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటలవరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆల యంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలువచ్చిన వారు స్వామికి బెల్లంముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరిణిలో వేస్తున్నారు. వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

వార్త


వినడం నేర్చుకుంటే అవివేకుల మాటలలో కూడా అనేక యదార్థాలు లభిస్తాయి.

-కొల్లిపర పాండురంగారావు

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపు ఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతుందేమోననిపిస్తున్నది. హైదరాబాద్ నగరాన్ని అడ్డాగా మార్చుకొని భిక్షాటనే సంపాదన మార్గంగా మలుచుకున్న అంతర్రాష్ట్ర ముఠాను నగర పోలీసులు మొన్న శనివారం పట్టుకున్నారు. పిల్లలు, దివ్యాంగులనుయాచన వృత్తిలోకి దింపుకున్న ముఠాను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కర్ణాటకలోని గుల్బర్గా ప్రాంతం నుంచి వచ్చి ఇరవై మూడు మందితో భిక్షాటన చేయిస్తున్న ముఠా నాయకుడు ఒకరిని అరెస్టు చేసినట్లు దక్షిణ మండల పోలీసులు వెల్లడించారు. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో పదుల సంఖ్యలో ఇలాంటి ముఠాలు పట్టుబడుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో జరిపిన దాడుల్లో పట్టుబడిన ముప్పైమంది యాచకులను పునరావాస కేంద్రాలకు పంపించారు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో భిక్షాటనే వృత్తిగా జీవించే వారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు, వాటి అమలు విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వృత్తి, వ్యాపారం మరొకటి లేదనే చెప్పొచ్చు. ఎందుకంటే పెట్టుబడి ఉండదు. నష్టాలువచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వఅవస్థలయందు ఈవృత్తి ఆగేపరిస్థితి రాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా దీనికి ఢోకా ఉండదు. అందుకే ఈ వృత్తిలోనికి దిగినవారు ఎవరైనా వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. వదిలిపెట్టరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా వాటిని త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకు మించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై అంగవికలురై మరే పని చేయలేక, పొట్టగడవక, నా అనేవారు లేక, మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గు చూపుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవుడిగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దానిని ఆసరాగా చేసుకొని కాళ్లు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చివేశారు. చిన్న పిల్లలను, వృద్ధులను సమీకరించి ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు.వీటి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయి.తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్షప్రాంతాలకు ఈముఠాలు వెళ్లి అక్కడి నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకు వస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పే కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దించుతున్నారు. వారికిచింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వివిధకూడళ్ల వద్ద దించితిరిగి సాయంత్రం బస్సుకు తీసుకువస్తున్నారు. తాజాగా పోలీసుదాడుల్లో మరికొన్ని విస్తుపోయే విషయాలు బయట పడ్డాయి, పడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నారు. పొరుగునున్న రాష్ట్రాల్లో భిక్షాటన అంతగా లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని ఆ యాచకులే పోలీసుల దర్యాప్తుల్లో ఎన్నోసార్లు వెల్లడించారు. దీనికితోడు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా చట్టం లేదని కాదు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగాతీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. 1970 నుంచి ఆ కోణంలో ప్రభుత్వం ఆలోచించి అనేక తర్జనభర్జనల అనంతరం 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. కానీ దాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్ర హైకోర్టుకూడా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. భిక్షాటన వృత్తిని నియంత్రించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం బహిరంగ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్రస్థాయి ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఆరుమాసాలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. ఆ కమిటీలో హోంశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతీ రాజ్, వైద్యఆరోగ్య శాఖను, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, ఆర్థిక శాఖ కార్యదర్శి తదితరులు సభ్యులుగా ఉంటారు.అలాగే ప్రతి జిల్లాల్లోనూ జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లాస్థాయి సలహా సంఘాన్ని ఆర్డీఓ ఛైర్మన్‌గా, రెవెన్యూ డివిజన్ స్థాయిలో స్థానిక అడ్వయిజరీ కమిటీల్లో వివిధ శాఖల అధికారులతో పాటు పోలీసు అధికారులను కూడా భాగస్వామ్యం చేశారు. అయినా అవన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. చిన్న పిల్లలతో ఈవ్యాపారం చేయిస్తున్న వారు మరింత లాభదాయకంగా మార్చుకునేందుకు ఆ పిల్లలను బలవంతంగా అంగవికలురుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగే అవకాశాలున్నాయి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలు చేసేందుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారి లేక యాచకులైనవారి సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

పరుల దయ కోరడం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే అవుతుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### మహిళలకు ప్రాధాన్యమివ్వండి

కోయిల ముందే కూసినట్లుగా కెసిఆర్ గారు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. చాలా వరకు ప్రస్తుతం వున్న వారికే కేటాయించారు. కానీ మహిళల సంఖ్య చూస్తే అత్యంత తక్కువ. గత రెండు ఎన్నికలలో కూడా మహిళల సంఖ్య చాలాతక్కువ.గతంలో ఎం.ఎల్‌సి కవిత చట్టసభలలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని ఢిల్లీలో ధర్నాచేసి చాలామంది అనుకూల మహిళానాయకులను రప్పించుకున్నారు. ఎంతో కొంత చైతన్యం తీసుకువచ్చారు. చాలా సంతోషం. కానీ ఆ స్ఫూర్తి ఢిల్లీలోనే వదిలినట్లు తెలుస్తుంది. నిన్న ప్రకటించిన బిఆర్ఎస్ జాబితాలో ఎంత మంది మహిళలకు చోటుదక్కింది? 30శాతంఉందా? సగానికి పైగా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు కేవలం పదిలోపే అవకాశమా? ఎంత అన్యాయం? పార్టీలోని మహిళలు ఎందుకు మౌనంగా ఉన్నారు?తమ అధిష్టానం ఎక్కువ మంది మహిళల కోసం ఎందుకు పోరాడ లేదు? కొంత మంది చేసేమహిళల కోసంపోరాటం కేవలం ప్రచారానికేనా?చిత్తశుద్ధి లేదా?చట్టసభలలోమహిళలకు ఎప్పుడుప్రాధాన్యం వస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### అధికారులను నియమించాలి

చాలా మండలాలకు రెగ్యులర్ మండల విద్యాధికారులు లేరు. చాలా చోట్ల సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జ్ విద్య అధికారులుగా కొనసాగుతున్నారు. ఇన్‌ఛార్జ్ వల్ల రెండు పడవలపై ప్రయాణం అన్న విధంగా పరిస్థితి మారింది. ఒక వైపు పాఠశాలనిర్వహణ,మరోవైపు మండలంలోని పాఠశాలల సందర్శన,మధ్యాహ్నభోజన పథకం పరిశీలన,నివేదికలు సకాలంలో ఉన్నత అధికారులకు పంపడం, ప్రైవేట్ పాఠశాలల తనిఖీ ఇవన్నీ కత్తిపై సాములా మారాయి. కొన్ని చోట్ల రెండు, మూడు మండలాలకు ఒక్కరే యంఇఒగా కొనసాగుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ప్రతి మండలానికి ఒకే యంఇఒను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

నేటి కాలంలో యువత ఎక్కువగా కులాంతర వివాహాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.లింగ నిష్పత్తికారణం అబ్బాయిలసంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉండటం వలన కులాంతర వివాహాలపై చూపుపడింది.ప్రేమ వివాహాలు కూడా కులనిర్మూలనకు దోహదపడుతుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి.

-ఆర్. శశికుమార్, నల్గొండజిల్లా

### నిప్పుతో చెలగాటం

భారతదేశ సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి, ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడం జవాన్‌లపై, భూభాగంపై కానీ కయ్యానికి కాలుదువ్వుతుండడంఎంతమాత్రం సహించేది లేదని ప్రధానమంత్రి, రక్షణ మంత్రి ఘాటుగా స్పందించారు. ఇక నుంచయినా నిప్పుతో చెలగాటం ఎంత చేటో గ్రహించగలరు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### ఆధ్యాత్మిక విలువ ఆధారిత విద్య

ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. అతని భవిష్యత్తును నిర్దేశం చేస్తూ అతని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి రూపుదిద్దేది ఈ దశే. ఆధ్యాత్మిక ఆదర్శమే ఎల్లప్పుడూ భారత్ స్వభావం, ఆకాంక్ష. ఆత్మశక్తితో జీవితాన్ని జయించడం మన ఆదర్శం.దైవ అభివృద్ధికి జరిగే ప్రయత్నంగా ప్రపంచాన్ని అంగీకరించాలి. ఇంతవరకు సాధించని అభివృద్ధికై జరిగే ప్రయత్నంగా ఆధ్యాత్మిక విద్యాకృషిని అంగీకరించాలి. సత్యం, వెలుగు, ధర్మ, ఆత్మశక్తితో మన విద్యావిధానం పోత పోయాలి. ఆధునిక పోకడలను ఆకలింపు చేసుకుంటూనే మానవతా విలువలు పెంపొందించే పాఠ్యప్రణాళికలను సిద్ధం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్‌శక్తితో యువత ముందుకుసాగాలి. ఈ విషయాన్ని సదా మననం చేసుకోవాలి. ఈ గొప్ప పరివర్తన దిశగా పనిచేయడం భారత్‌కే సాధ్యం. వ్యక్తికొరకు అతని వికాసం కోసం అంతర ఆధ్యాత్మిక జీవనాన్ని భారత్ ఆవిష్కరణ చేసింది. కనుక ఇప్పుడు జాతికి సమగ్ర సాముదాయక విద్యారూపాన్ని ఆవిష్కరించడం, మానవాళికి నూతన ఆధ్యాత్మిక, శాస్త్రీయ విద్యతోపాటు సామాజిక న్యాయాన్ని అందించాలి.

-డా. ముట్నూరు ఉపేంద్రశర్మ, శ్రీకాకుళంజిల్లా

### వృద్ధులను కాపాడండి

కంటికి రెప్పలా కాపాడాల్సిన జననీ జనకులను వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు కొంత మంది సుపుత్రులు. తమ కష్టార్జితంతో రెక్కలు ముక్కలు చేసుకొని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తునుఅందించిన తల్లిదండ్రుల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంగా కర్కశంగా వ్యవహరిస్తున్నారు. నేటి తరం యువత కళ్లు తెరచి జరుగుతున్న దారుణాలను చూసిచూడనట్లుగా వ్యవహరించకుండా వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ వారికి ఉన్నంతలో ఎలాంటి లోటు లేకుండా చూడాల్సిన కనీస ధర్మం బాధ్యత యువత భుజస్కంధాలపై ఉంది.

- బి.మధుపాల్, నంద్యాలజిల్లా

# బిజెపి ముందు ప్రాంతీయ పార్టీలు నిలబడగలవా?

**నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నారు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురుచూస్తున్నాయి. అందువలననే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు.**

**డాక్టర్ కె.ఆసయ్య, ఐఏఎస్**

భారత రాజకీయాలలో బిజెపి పార్టీ ఏకసామ్య ధోరణులకు ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ నిలబడగలవా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. బిజెపి తన లోపాలతో ప్రాంతీయ పార్టీలకు, కాంగ్రెస్‌కు మార్గాన్ని సులభం చేస్తుంది. తప్పు మీద తప్పు చేసుకొంటూ తన ఓటమిని కొనితెచ్చుకొంటుంది. నరేంద్రమోడ, అదానీ అనుబంధం నేటిది కాదు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఇదే తరహాలో అదానికే రాష్ట్ర కాంట్రాక్టులన్నీ కట్టబెట్టడం. అదానిని చైనా కంపెనీలకు పరిచయం చేసి గుజరాత్-చైనాల మధ్య జరిగిన వాణిజ్య వ్యాపారా ఒప్పందాలు అన్నీ ముఖ్యమంత్రి వ్యాపారవేత్త అదానికే కట్టబెట్టడం జరిగింది. ఆ రీతిలోనే 2014లో మోడీ ప్రధాన మంత్రి అయినాక మొత్తం దేశంలోని కాంట్రాక్టులన్నీ ఆయిల్ ఎగుమతులు, ఆయిల్ ఉత్పత్తులు, ఓడరేవులు, విద్యుత్ ప్రాజెక్టులు, ఉక్కు దిగుమతులు, బొగ్గు దిగుమతులు అన్నీ అదానికే కట్టబెట్టి తన పార్టీ కావలసిన నిధులలో రూ.35,000 కోట్లు సమకూర్చినట్లు ఫండింగ్ లెక్కలు తెలుపుతున్నాయి. ఇక దేశంలో బిజెపిని ఎదుర్కొనగల సత్తా ఉన్న పార్టీ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో బిజెపిని ఢీకొట్టగల సత్తా ఉన్నా బిజెపి 2018లో యిచ్చిన స్లోగన్ 'ముక్త్ కాంగ్రెస్' ద్వారా కాంగ్రెస్‌ను బిజెపిని ఎదుర్కొనే శక్తి లేకుండా చేస్తుంది. ఎన్నికలలోగానీ, పొత్తులలో గానీ కాంగ్రెస్‌ను ఎదగకుండా అవకాశాలన్నింటినీ లాగేసుకుంటుంది. కాంగ్రెస్ సరైన సమయంలో గట్టిగా తన అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వెనుకబడిపోవడంతో ఆయా రాష్ట్రాలలో అధికారాన్ని చేజార్చుకొంటుంది. అదే బిజెపి తన అధికారంతో వీలులేకపోయినా ప్రాంతీయ పార్టీలలో దూరిపోయి నేనే ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని చాటుకొంటుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలను కోల్పోయింది, కోల్పోతుంది. ఉదా: ఈశాన్య రాష్ట్రాలలో నాగాలండ్, మేఘాలయ, త్రిపుర తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ స్థితిని నిలబెట్టలేకపోవడంతో బిజెపి ఆయా రాష్ట్రాలలో దూరిపోతూ అందుకు కారణం కాంగ్రెస్ పాత తరం నాయకుల అలసత్వం, చేతగానితనం, సమయస్ఫూర్తితో సరైన సమయంలో స్పందించకపోవడం. కాంగ్రెస్ నూతన తరం నాయకత్వాన్ని స్వాగతించి అధికారాన్ని కట్టబెట్టటంలో వెనుకాడడంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ అధినాయకత్వం నమ్ముకున్న నాయకులు చురుకుదనంతో వ్యవహరించకపోవడంతో చేతికి వచ్చిన అవకాశాలను కూడా నిలుపుకోలేకపోవడం. కాంగ్రెస్ గాంధీ, నెహ్రూల వారసులు ప్రత్యక్షంగా రాజకీయ రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దుకోలేని నిస్సహాయత, అజ్ఞానం అని చెప్పక తప్పదు.ఇంకా కాంగ్రెస్ నాయకత్వం దేశంలో అధికారంలో ఉన్నామని భ్రమ నుండి బయట పడకపోవడమే ఇందుకు కారణం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సోనియా గాంధీ చుట్టూ వున్న నాయకులు తెలివిగా, సమయస్ఫూర్తితో బిజెపిని జాతీయ స్థాయిలో ఎదుర్కొనకపోవడం. గతంలో కాంగ్రెస్ అంటే పరిస్థితులు వాటంతటవే సర్దుకొనేవి. నేడు అలా జరగదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం నిధులు రాష్ట్రాలకు అందించటం లేదు. దాంతో రాష్ట్రాలలో బిజెపినిగానీ, ప్రాంతీయ పార్టీలనుగానీ ఎదుర్కోవటంలో కాంగ్రెస్ సత్తా చూపటం లేదు. అందుకే కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోవటానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని ముందుకుపోవాల్సిన స్థితి ఏర్పడింది. ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌ను జాతీయ పార్టీగా చూస్తూ పొత్తుకు వెనుకాడుతున్నాయి. అంతేగాక కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంటే ప్రాంతీయ పార్టీల మనుగడ చిక్కుల్లో పడుతుందని భావించి ఆచితూచి కాంగ్రెస్ పొత్తుకు ముందుకు వస్తున్నాయి. నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నారు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురు చూస్తున్నాయి. అందువలనే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎం.పి, యువనేత రాహుల్ గాంధీని పరువునష్టం కేసులో ఇరికించి కోర్టు ద్వారా ఎం.పి.గా తొలగించడం, 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం, ఢిల్లీలో రాహుల్‌గాంధీ నివాసాన్ని ఖాళీ చేయించడం ద్వారా బిజెపియే కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి అవకాశాలను కల్పించినట్లయింది. బిజెపి అక్రమ చర్యను ఎండగడుతూ వచ్చిన విమర్శలను ప్రధాని మోడీ ఎదుర్కోలేక రాహుల్ గాంధీని లోక్‌సభ సభ్యత్వం నుండి బహిష్కరణకు అతివేగంగా గురిచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.రాహుల్ గాంధీ లాంటి బర్తరఫ్ ఏ పార్టీ కైనా జరగవచ్చు. ఇది అప్రజాస్వామికం, నియంతృత్వం చర్య అని దేశంలోని ప్రాంతీయ పార్టీలు 15 కలిసి కాంగ్రెస్‌తో కలిసి బిజెపిని ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా పని చేయడానికి ముందు కువచ్చాయి. అదే సత్తా 2024 సాధారణ ఎన్నికలలో ఐక్యత చూపించినట్లయితే కేంద్రంలో అధికారాన్ని దక్కించుకోవటం చాలా సులువవుతుంది. బిజెపి నియంతృత్వ ధోరణిని, అప్రజాస్వామికంగా కేంద్ర స్వయంప్రతిపత్తిగల సంస్థలో ఈ.డి, సి.బి.ఐ.లను బిజెపిని తనను వ్యతిరేకించిన వారిపై దాడులు జరిపించి, భయపెట్టి నోరుమూయించడం/బిజెపిలో చేరేటట్లు ప్రేరేపించడం వంటివి చేయడం అసంబద్ధం, అన్యాయం. ప్రాంతీయ పార్టీల మీద, కాంగ్రెస్ మీద అక్కసు కురిపిస్తూ ప్రతిపక్షం ఎదగకుండా చేయడం సబబు కాదు. మైనారిటీలో ఉంటే బిజెపి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చు. బిజెపిబలమైన జాతీయ పార్టీగా ఎదిగాక కూడా దుశ్చర్యలకు పాల్పడరాదు. ఏదిఏమైనా బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు అవకాశాలు కల్పిస్తుంది. అందులో పెద్ద నోట్లరద్దు, రాఫెల్ అక్రమాలు, జమ్ముకాశ్మీరు విభజన ప్రకరణం రద్దు చేయడం, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను ప్రయివేటు వారికి అమ్మకం, ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టడం, గుజరాత్ వ్యాపారుల అప్పుల రద్దు, బిజెపి ఎగ్జిస్టెన్స్ కోసం పాకులాడడం, ప్రాంతీయ పార్టీల డొమైన్‌లో చొరబడడం వంటి చర్యలు బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు బలాన్ని అందిస్తుంది. అదానికి ఆస్ట్రేలియా, శ్రీలంకలో బొగ్గు విద్యుత్ కాంట్రాక్టులు లభ్యమయ్యేలా చేయడం. ప్రతిపక్ష పార్టీల మీద ఇ.డి, సిబిఐ కేసులు, కక్షపూరితంగా బనాయించి అరెస్టులు చేయడం, ఇది గత పదిసంవత్సరాల బిజెపి.బెదిరించి, అదిరించి నాయకులను తమ బిజెపిలో చేర్చుకొంటుంది. ఈ స్థితి నుండి బయట పడాలంటే ప్రతిపక్షాలు బిజెపికి లొంగిపోవాలి. అలా అనిపొరులు తటాయిస్తున్నారు.కనుక జాతీయ పార్టీల కలయికతో బిజెపిని అధిగమించాలని చర్చలు, ప్రొటెస్టు సమావేశాలు నిర్వహించి బిజెపికి దీటుగా నిలబడి ప్రజాస్వామ్యం ఇండియాలో పునరుద్ధరించాలనే గట్టి ప్రయత్నంలో ఉన్నాయి. ●

# జనారణ్యంలోకి వన్యమృగాల వలస!

**ఐ.పి.రావు**

ఇటీవల కాలంలో మన తెలుగు ఉభయ రాష్ట్రాల్లో దినపత్రికల్లో, దూరదర్శన్ అనేక ఛానెల్స్‌ల్లో జనావాసాలపై జంతువులు దాడి చేస్తున్న సంఘటనలు నిరంతరం నిర్విరామంగా ప్రసారం చేయడం జరుగుతుంది. గత వారంలో తిరుపతి కాలినడక మార్గంలో చిరుతదాడిలో చిన్నారి మరణించడంతో యావత్ ప్రజలు దుఃఖంలో మునిగిపోయారు. దీంతో ఈ వన్యమృగాలు సంచారం పట్ల ప్రభుత్వం, ప్రజలు దృష్టి పెట్టారు. గత శతాబ్ద కాలంగా దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చాలా నివాస గృహాలు, పొలాలపై వానరాలు, ఏనుగులు దాడులుచేస్తూ ఇటు మనుషులు, అటు వంటచేలు దెబ్బతింటున్న మాట వాస్తవం. ఇక వీధికుక్కలు దాడులు చెప్పనవసరం లేదు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ పాముకాటు కూడా ఎక్కువగా నమోదు అవుతూ ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీనికితోడు ప్రస్తుతం అడవుల్లో సంచరించే పులులు, సింహాలు, చిరుతల ఎలుగుబంటి వంటి క్రూరమృగాలు వాటి నివాస స్థావరాలు అయిన అడవులను వదిలి జనావాసాలపైకి రావడం చర్చనీయాంశం అయింది. ముఖ్యంగా దట్టమైన అడవులు కొండలు గుట్టలు మధ్య నివసించే ఈ మృగాలు ఈ రోజు గ్రామాల్లోకి, పట్టణాల్లో నగరాల్లో ఎక్కువగా రాత్రి పూట సంచరిస్తూ అనేక మందిని గాయపరుస్తూ, కొంత మంది మృతికి కారణం అవడానికి కారణం ఏమిటి? సూక్ష్మంగా పరిశీలిస్తే అభివృద్ధి పేరుతో అడవులను ధ్వంసం చేయడమే అని తెలుస్తోంది. అడవుల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. మంచిదే కానీ ఇదే సాకుతో మొత్తం అడవులను నరికి మైదానాలుగా మార్చడం సబబా? పర్యావరణం జీవవైవిధ్యం దెబ్బతింటుంది అని గ్రహించాలి. దంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. అదే సమయంలో టూరిజం పుంజుకుంది. అనేకమంది విహారయాత్ర లకు సిద్ధపడుతున్నారు. కొండలు కోనలు దర్శించడానికి ముందు కు వస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పర్యా టకానికి ప్రాధాన్యత ఇస్తుంది. దీంతో అటవీ ప్రాంతంలో కొత్త కొత్త భవనాలు రిసార్ట్‌లు, హోటల్స్ నిర్మిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, పని ఒత్తిడి నుంచి రిలాక్స్ అవడానికి అనేక మంది వీకెండ్, సెలవుల్లో కుటుంబ సభ్యులతో, స్నేహితులతో వివిధ పర్యాటక ప్రదేశాలు ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో పర్యటించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. దీంతో అడవులు నరికి వేత ఎక్కువగా ఉంటుంది. ప్రైవేటీకరణ ఆధునీకరణ పేరుతో కార్పొరేట్ వ్యక్తులు మొత్తం అడవులను నిర్వీర్యం చేస్తున్నారు. దీంతో వన్యమృగాలకు నివాస ప్రాంతాలు కరవయ్యాయి. దీనికి తోడు, వాటికి కావలసిన ఆహారం జింకలు, దుప్పులు వంటివి లభ్యంకాకపోవడంతో జనావాసాలపైకి చొచ్చుకు వస్తున్నాయి. ఇక ముఖ్యంగా అడవుల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంది. రంగు రాళ్లు, విలువైన ఖనిజాల కోసం అడవులను ధ్వంసం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా 'ఎర్రచందనం' అక్రమార్కులు తిరుపతి చుట్టుపక్కల ఉన్న అడవులను నిర్మూలిస్తున్నారు. ఇటువంటి అక్రమార్కులకు, స్మగ్లర్లకు అనేక రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో ఈ అడవులు దోపిడీకి అంతులేకుండాపోతుంది. చివరికి అడవుల్లో నివసించే జంతువులు మనుషులపై దాడి చేస్తున్నాయి. మన ఆవాసాలను ఆక్రమించడానికి వస్తున్నాయి. తస్మాత్ జాగ్రత్త. ముఖ్యంగా ప్రభుత్వాలు అటవీ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. అటవీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి.అటవీ సరిహద్దు ప్రాంతంలో ఫెన్సింగ్‌ను బలోపేతం చేయాలి.అటవీ పోలీసు, నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి. అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. నూతన టెక్నాలజీ, సాధనాలు ఆయా సిబ్బందికి అందించాలి. ముఖ్యంగా పుణ్యక్షేత్రాలు, సందర్శనా ప్రదేశాలువద్ద రక్షణ భద్రత కల్పించాలి. అదే సమయంలో ప్రజలు కూడా అప్రమ త్తంగా ఉండాలి. తమతో వచ్చే పిల్లలు, వృద్ధులను తమతో పాటు దగ్గర ఉంచుకొని ప్రయాణం చేయాలి. ప్రజలు ప్రభుత్వం, ఆయా అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు పాటించి, శుభయాత్రగా తమతమ పర్యటనలు ముగించాలి. ముమ్మాటికీ జంతువులు మనుషులపై దాడి చేయడానికి ప్రధాన కారణం అడవులను ధ్వంసం చేయడమే అని అందరూ గ్రహించాలి. అడవుల మనుగడపై మానవ మనుగడ ఆధారపడి ఉంటుందని గ్రహించాలి. ●

# చైతన్యంతోనే వినియోగదారుల హక్కుల రక్షణ

**డాక్టర్ పి.ఎస్.చారి**

వినియోగదారు హక్కు అనేది ఒక నిర్వచనం ప్రకారం వినియోగదారుడు ఉపయోగిస్తున్న వస్తువు నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక వినియోగదారుగా ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు. వినియోగదారులు మార్కెట్లో రాజుగా చెప్పబడుతున్నందున అతను ప్రాథమిక అవసరాల హక్కు, భద్రతా హక్కు, సమాచార హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, ప్రాతినిధ్య హక్కు, పరిహారంపొందే హక్కు, విద్యా హక్కు,ఆరోగ్యకరమైన పర్యావరణహక్కు పేరుతో ఎనిమిది హక్కులను వినియోగించుకోవాలి. ప్రముఖ అమెరికన్ రాజకీయ కార్యకర్త రచయిత రాల్ఫ్ నాడెర్ అనే మేధావిని వినియోగదారుల ఉద్యమ పితామహుడుగా పేర్కొంటారు. 40 సంవత్సరాలుగా కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ వినియోగదారుల ఉద్యమాన్ని కలిపి జరుపుకోవడానికి ప్రచారాన్ని నిర్వహిస్తోంది. వినియోగదారులను ప్రభావితం చేసే సమస్యలపై ప్రపంచవ్యాప్త చర్యను సమీకరించడంలో సహాయపడటానికి వినియోగదారుల అంతర్జాతీయ సభ్యులు ప్రతి సంవత్సరం ప్రచార అంశాన్ని ఎంచుకోవడానికి సహాయంచేస్తారు. వినియోగదారుల హక్కుల సారాంశంగా 2018లో డిజిటల్ మార్కెట్ ప్లేస్‌లను ఫెయిరర్ చేయడం,2019లో విశ్వసనీయ స్మార్ట్ ఉత్పత్తులు, 2020లో సస్టయినబుల్ కన్స్యూమర్, 2021లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం, 2022లో ఫెయిర్ డిజిటల్ ఫైనాన్స్, 2023 వినియోగదారులకు సాధికారత కల్పించేలా నిర్ణయించారు. కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రభుత్వ విధానం, కార్పొరేట్ ప్రవర్తనలో మార్పులను సాధించడానికి ప్రయత్నిస్తుంది. అదే సమయంలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహనను పెంచుతుంది. దీని ప్రచారాలు తరచుగా వినియోగదారుల న్యాయం, రక్షణ,ఆహార విధానం, డిజిటల్ వినియోగదారు హక్కులు స్థిరత్వం వంటి అంశాలపై ఉంటాయి. జంక్‌ఫుడ్ మార్కెటింగ్, అనైతిక ఔషధ ప్రమోషన్, కార్పొరేట్ సామాజిక బాధ్యత, ప్రభుత్వాల అనైతిక లేదా నిలకడలేని ప్రవర్తన వంటి సమస్యలపై కూడా కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రచారం చేసింది. 1980ల నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువుల పరిశ్రమలో గణనీయమైన పురోగతి, విస్తరణ జరిగింది. ఇది వివిధ రకాల వినియోగ వస్తువులను మార్కెట్‌కు ఆకర్షించింది. అయితే లోపభూయిష్టమైన సమాచారం, వ్యాపారులు, తయారీదారులు నియంత్రణ కారణంగా వినియోగదారుల సార్వభౌమాధికారాన్ని కూడాప్రభావితం చేసింది. టెలివిజన్, వార్తాపత్రిక, లేదా మ్యాగజైన్‌లపై వారిప్రకటనలపై పరిమిత పర్యవేక్షణ ఉండేది. అయితే ఈ తయారీదారులు అందించిన సేవలు అనుకున్నంత తృప్తిగా లేవు. భారతీయ మార్కెట్లో కల్తీ, తక్కువ ప్రామాణిక కథనాల సంఖ్యను జోడించే విధంగా సంస్థలచే వినియోగదారుల వస్తువులను తయారు చేశారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి, వినియోగదారులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం అనేక నిబంధనలను ప్రవేశపెట్టింది. అందులో ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872, సేల్ ఆఫ్ గూడ్స్ యాక్ట్ 1930, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976మొదలైనవి ఉన్నాయి. ఈ చర్యలు వినియోగదారునికి కొంత ఉపశమనాన్ని అందించాయి. అయితే కల్తీ నాణ్యత లేని వస్తువుల సమస్యలను పరిష్కరించడానికి 1986 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకువచ్చారు. 1986లో వినియోగదా




రుల రక్షణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. ఈబిల్లు డిసెంబర్ 24,1986 రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. భారతదేశంలో వినియోగదారుల హక్కు నినాదం మీ ఉత్పత్తులు, మీ హక్కులు, వినియోగదారుల రక్షణ చట్టం ఉద్దేశ్యం వినియోగదారుల వివాదాలను పరిష్కరించడం. ఈ వివాదాల పరిష్కారం కోసం వినియోగదారుల కౌన్సిల్‌లు,ఇతర అధికారాలను ఏర్పాటు చేయడంలో సహాయం చేయడం. సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఇది విజయవంతం అయినప్పటికీ, ఆన్‌లైన్ లావాదేవీలు లేదా టెలిషాపింగ్‌కు సంబంధించిన నిబంధనలు లేకపోవడం, అనేక రకాల మోసపూరిత అన్యాయమైన పద్ధతుల పరిష్కారించడానికి ఈ చట్టంలో చర్యలు చేర్చబడలేదు. ఉత్పత్తి బాధ్యతకు సంబంధించిన కేటాయింపు లేకపోవడం, నిబంధనలు లేకపోవడం వంటి కొన్నిలోపాలు ఉన్నాయి. అన్యాయమైన ఒప్పందాలకు సంబంధించినది, ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లకు కేటాయింపు లేకపోవడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగం కోసం ఎటువంటి నిబంధనలు లేవు. అందువలన వినియోగదారుల రక్షణ చట్టం 2019 తీసుకువచ్చారు. ఈ విభాగంలో మూడు కొత్త పద్ధతులు జోడించబడ్డాయి. అమ్మకం, ఇ-కామర్స్ కోసం కొత్త నిబంధన,రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి కమిషన్‌లను జతచేయాలని ఆదేశిస్తుంది. జిల్లా కమిషన్‌లు ఫిర్యాదులను స్వీకరించడానికి విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు, ఉత్పత్తులు 50 లక్షల రూపాయలకు మించకూడదు.విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ 50 లక్షల రూపాయలకు మించినప్పటికీ రెండు కోట్ల రూపాయలకు మించని పక్షంలో ఫిర్యాదులను స్వీకరించడానికి రాష్ట్ర కమిషన్లకు అధికార పరిధి ఉంటుంది.విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ రెండు కోట్ల రూపాయలు మించి ఉంటే ఫిర్యాదులను స్వీకరించడానికి జాతీయ కమిషన్ అధికార పరిధిని కలిగి ఉంటుంది.వినియోగదారుల వివాదానికి సంబంధించిన ప్రతి ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని చట్టం పేర్కొంది. ఈచట్టంకింద దాఖలు చేయబడినఫిర్యాదు, ఫిర్యాదుకు వస్తువులు, సేవల విశ్లేషణ లేదా పరీక్ష అవసరం లేని సందర్భాలలో వ్యతిరేక పక్షం నోటీసు అందిన తేదీ నుండి మూడు నెలల వ్యవధిలో, ఐదు నెలల వ్యధిలో నిర్ణయించబడుతుంది. అవసరమైతే వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారులను ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను దాఖలు చేయడానికి కూడా వీలుకల్పిస్తుంది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం పోర్టల్‌ను ఏర్పాటు చేసింది.ఇది భారతదేశం అంతటా వినియోగదారులకు, అనుకూలమైన, వేగవంతమైన చవకైన సౌకర్యాన్ని అందిస్తుంది. తద్వారా ఏదైనా వివాదం తలెత్తినప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరమ్‌లను సంప్రదించవచ్చు.వినియోగదారుల రక్షణచట్టం 2019 మధ్యవర్తిత్వం, ప్రత్యామ్నాయ వివాదపరిష్కారం కోసం నిబంధనలను నిర్దేశిస్తుంది. తద్వారా పార్టీలు వ్యాజ్యం, ఇబ్బంది లేకుండా కేసును సౌకర్యవంతంగా పరిష్కరించగలుగుతారు.2019 చట్టం వినియోగదారుల హక్కుల ప్రమోషన్ రక్షణకోసం సలహా సంస్థగా పనిచేస్తుంది.వినియోగదారుల రక్షణచట్టం, 2019 ప్రకారం ఎంపిక కమిటీలకు అవకాశంలేదు. ఈ చట్టం సభ్యులను నియమించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, అన్యాయమైన వ్యాపార విధానాలు, తప్పుడు లేదా తప్పుదోవపట్టించే ప్రకటనలకు సంబంధించిన విషయాలనునియంత్రించడానికి వినియోగదారుల రక్షణ చట్టం 2019లోని సెక్షన్ 10 ప్రకారం సెంట్రల్ ఆథారిటీగా పిలువబడే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆథారిటీని కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ చట్టం కింద చేయబడిన నేరాలు, జరిమానాలు తప్పుడు, తప్పుదోవ పట్టించేప్రకటనలకు శిక్షఉంది.చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేసే తయారీదారులు లేదా సేవాప్రదాత ఎవరైనా రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించబడుతుంది. అంతేకాక జరిమానా తోపాటు పదిలక్షల రూపాయల వరకు పొడిగించవచ్చు. కల్తీపదా ర్థాలతో కూడిన ఉత్పత్తులను తయారు చేయడం, విక్రయించడం, పంపిణీ చేయడం వంటి వాటికి శిక్ష, జరిమానా విధించబడుతుంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కర్ణాటకలో మళ్లీ మొదలయిన ఫిరాయింపుల పర్వం

## ఈసారి బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి రావాలని తహతహ

**బెంగుళూరు, ఆగస్టు 22:** కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ రాజకీయ ఫిరాయింపులు మొదలయ్యాయి. కాంగ్రెస్ బిజెపిలమధ్యనే ఎక్కువ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కాషాయం పార్టీకి చెందిన మాజీ మంత్రి బిజెపి ఎమ్మెల్యే ఎస్టీసోమశేఖర్; జనతాదళ్‌ఎస్ నేత ఆయనూర్ మంజునాథ్‌లు కాంగ్రెస్‌నేతలను కలిసి చర్చించడం ఇపుడు రాజకీయ వర్గాలకు తావిస్తోంది. బిజెపిపట్ల సోమశేఖర్ అసంతృప్తితో ఉన్నా రని తెలుస్తోంది. ఆయన న కాంగ్రెస్‌లో చేరేందుకే ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కలిసారని అంటూనా. అలాగే మాజీ ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కూడా అయిన మంజునాథ్ బిజెపినుండే ఎన్నికయినా ఇపుడు జెడిఎస్‌లో ఉన్నారు. ఆయన కూడా డిప్యూటీసిఎం డికెశివకుమార్‌ను కలిసి చర్చలుజరిపారు. 2019లో అనాడు జరిగిన 14 మంది ఎమ్మెల్యేల తిరుగుబాటులో సోమశేఖర్‌కూడా ఉన్నారు. అధికారికంగా తాను ముఖ్యమంత్రిని తననియోజకవర్గం యశ్వంతపూర్‌లో అభివృద్ధి పనులకోసం కలిసినట్లు చెపుతున్నారు. ఇపుడు బిజెపి వరకూ ఉన్న ఎమ్మెల్యేల్లో కొందరు కాంగ్రెస్‌ను వీడి వెళ్లినవారే. తిరిగి వారంతా మళ్లీ ఘర్‌వాపసీ ఆహ్వానిస్తున్నారు. అయితే స్థానికంగా ఉన్న పార్టీనేతలు మాత్రం తనను కాంగ్రెస్‌లోకి వెళ్లాలని ఒత్తిడిచేస్తున్నారని చెప్పారు. పార్టీ నాయకులతో రాష్ట్రస్థాయిలోతనకు మంచి సంబంధాలున్నాయని, స్థానిక నాయకులనుంచే తప్పుడా ఉందన్నారు. కొందరు తనను ఎన్నికల్లో ఓడించేందుకు సైతం కృషిచేసారన్నారు. భవిష్యత్తులో టికెట్ పార్టీపనవారులతోచర్చలుజరుపుతానని అన్నారు. యెల్లాపూర్‌ఎమ్మెల్యే శివరామ్ హెబ్బార్‌కూడా ఇపుడు అదేపరిస్థితిలోఉన్నారు.



ఆనాటి తిరుగుబాటులో బిజెపికి మద్దతు తెలిపి మంత్రికూడా అయ్యారు. ఇక మహాలక్ష్మి లే ఔట్ ఎమ్మెల్యే గోపాలయ్య కూడా కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే ఆయన తాను పార్టీమారే ఉద్దేశ్యంలేదని చెపుతున్నా మదిలో ఉన్నట్లు అనుయాయులు చెపుతున్నారు. ఇక వ్యవసాయ మంత్రి చెలువరాయస్వామి మాట్లాడుతూ బిజెపి, జెడిఎస్‌లనుంచి సుమారు 15 మంది ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారన్నారు. హోంమంత్రి పరమేశ్వర మాట్లాడుతూ ఎవరైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కనీసం 20 స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో ఉందన్నారు. ఈ ఫిరాయింపులపైనే శివకుమార్ స్పందించారు. తనకు224 మంది ఎమ్మెల్యేలతోను మంచి సంబంధాలున్నాయని 13 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేల ఘర్‌వాపసీపై తనకు సమాచారం లేదని అన్నారు. రాజకీయసంబంధాలకంటే తనకు వ్యక్తిగత సంబంధాలే మెండుగా ఉన్నాయన్నారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం 40 శాతం కమిషన్ నినాదంపై దర్యాప్తుకు నియమించింది. ఇందుకోసం ఒక విచారణకమిషన్ ఏర్పాటుచేస్తామని డికెఎస్ చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నాగమోహనదాస్ నేతృత్వంలో ఒక కమిటీ ఈ విచారణచేస్తుందన్నారు. కర్ణాటక కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి కెంపన్న చేసిన ఆరోపణలపై వాస్తవాలు వెలికితీయనున్నట్లు చెప్పారు. అలాగే ప్రజాపనులశాఖ డిప్యూటీ కార్యదర్శి ఈ 40 శాతం కమిషన్‌పై సమగ్ర విచారణకు కూడా ఆదేశించారు.

# ఓ నాలుగు నెలలు ఉల్లి తినకుంటే పోలా!

## మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



**ముంబయి, ఆగస్టు 22:** పెరుగుతున్న ఉల్లి ధరలను కట్టడి చేసి దేశీయంగా సరఫరాను పెంచేందుకు కేంద్రం చర్యలుచేపడుతోంది. ఈ క్రమంలోనే ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకాన్ని విధించింది. దాంతోపాటు జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కిలో ఉల్లిని రూ.25కే సరఫరా చేస్తామని ప్రకటించింది. కానీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఉల్లి ధరలో ఎలాంటి మార్పులేదు. ఈ నేపథ్యంలో ఉల్లి ధరలపై మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎక్కువ ధరకు ఉల్లి కొనుగోలు చేయలేని వారు కొన్ని నెలలపాటు వాటిని తినకుంటే ఎలాంటి వ్యత్యాసం ఉండదని మహారాష్ట్ర మంత్రి దాదాభూసే వ్యాఖ్యానించారు. రూ.10 లక్షల విలువైన కారును ఉపయోగిస్తున్నప్పుడు రిటైల్ ధర కంటే రూ.10, 20 ఎక్కువ ధరకు ఉల్లిని కొనుగోలు చేయవచ్చు. ఒకవేళ పెరిగిన ధరల ప్రకారం ఉల్లిని కొనుగోలు చేసే స్తోమత లేకుండా రెండు, మూడు నెలలు వాటిని తినకుంటే ఎలాంటి తేడా ఉండదు. కొన్నిసార్లు క్వింటాల్ ఉల్లి ధర రూ.200 పలికితే మరికొన్ని సందర్భాల్లో క్వింటాల్ ధర రూ.2,000గా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని దాదాభూసే అన్నారు. ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధించిన 40 శాతం సుంకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తీరుకు నిరసనగా నాసిక్‌లో వ్యాపారులు వేలాన్ని నిలిపేశారు. దేశంలో పెద్ద ఉల్లి మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఉంది.

# నూహ్ హింస

## కీలక నిందితుడి అరెస్టు!

**గురుగావ్, ఆగస్టు 22:** హర్యానాలోని నూహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగడానికి కారణమైన కీలక నిందితుల్లో ఒకరిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చెలరేగడానికి కారణమైన నిందితుల కోసం పోలీసులు గత వారం గాలింపు చర్యలు చేపట్టిన విషయం విదితమే. ఆరావళిలో నిందితుడు తల దాచుకున్నారని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దిధరా గ్రామానికి చెందిన ఆమీర్ అనే నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వారిపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో అతడి కాలులోకి బుల్లెట్ దూసుకుపోయింది. దీంతో అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతడి నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఆమిర్‌పై లూటీలు, హత్యలకు సంబంధించి 100 కేసులు నమోదయ్యాయి. దీంతో ఇతడిపై రూ.25వేల రివార్డును కూడా ప్రకటించారు. స్థానికంగా ఓ మతపరమైన ఊరేగింపుపై కొంత మంది రాళ్లు రువ్వడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘర్షణలు గురుగావ్ వరకు వ్యాపించాయి. ఇప్పటి వరకు ఈ ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందారు. పోలీసులు 280 మంది నిందితులను అరెస్టు చేశారు.

# తాలిబన్ల రెండేళ్ల పాలనలో 200 మంది మాజీ ప్రభుత్వాధికారుల హత్య!

**కాబుల్, ఆగస్టు 22:** అఫ్గానిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకుని ఇటీవలే రెండేళ్లు పూర్తయింది. ఈ మధ్య కాలంలో దాదాపు 200కుపైగా మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా సిబ్బంది తాలిబన్ల చేతిలో హతమైనట్లు ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొంది. సైన్యం, పోలీసు, ఇంటెలెజెన్స్ వర్గాలను ఎక్కువగా లక్ష్యం చేసుకున్నట్లు అఫ్గానిస్థాన్‌లో ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ తెలిపింది. 2021 ఆగస్టు 15 నుంచి ఈ యేడాది జూన్ వరకు అఫ్గాన్ మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా బలగాల విషయంలో 800కుపైగా హక్కుల ఉల్లంఘనల కేసులను యుఎన్ఎఎంఎ నమోదు చేసింది. విచారణ లేకుండా హత్యలు, ఏకపక్ష అరెస్టులు, నిర్బంధం, చిత్రహింసలు వంటివి ఇందులో ఉన్నాయి. తాలిబన్లు చుట్టుముట్టడంతో అప్పటి దేశాధ్యక్షుడు అష్రఫ్ ఘనీ తన పదవికి రాజీనామా చేసి, విదేశాలకు వెళ్లిపోయిన విషయం విదితమే.



'ఈ క్రమంలోనే అధికారం చేజిక్కించుకున్న తాలిబన్లు, మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతాబలగాలపై విరుచుకుపడ్డారు. వందల మందిని అక్రమంగా నిర్బంధించారు. చిత్రహింసలు పెట్టారు. కొందరిని నిర్బంధ కేంద్రాల్లోనే చంపేశారు. మరికొందరిని గుర్తుతెలియని ప్రదేశాలకు తీసుకెళ్లి హతమార్చారు. హత్యల్లో దాదాపు సగం కేసులు మొదటి నాలుగు నెలల్లోనే చోటు చేసుకున్నాయి. కాబుల్, కాందహార్, భాల్క్ ప్రావిన్స్‌లలో అత్యధికంగా ఉల్లంఘనలు నమోదయ్యాయి. 424కుపైగా ఏకపక్ష అరెస్టులు, 144కుపైగా చిత్రహింసలు, దాదాపు 14 అదృశ్య ఘటనలు ఇందులో ఉన్నాయి' అని నివేదిక పేర్కొంది. మాజీ ప్రభుత్వం, సైన్యంతో సంబంధం ఉన్న వ్యక్తుల దుస్థితిని ఈ నివేదిక ప్రదర్శిస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ తెలిపారు. అందరికీ క్షమాభిక్ష ప్రసాదిస్తామని బహిరంగ ప్రకటన చేసిన తాలిబన్లు, మాట తప్పి, నమ్మక ద్రోహానికి పాల్పడ్డారన్నారు. హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నావారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ పరిణామాలతో దేశ భవిష్యత్తు స్థిరత్వానికి ముప్పు పొంచి ఉందని నివేదిక పేర్కొంది. మరోవైపు తాలిబన్ నేతృత్వంలోని అఫ్గాన్ విదేశాంగ శాఖ ఈ నివేదికను తోసిపుచ్చింది. తాలిబన్ల చేతాలో మాజీ ప్రభుత్వ సిబ్బంది. సైన్యంపై హక్కుల ఉల్లంఘనల గురించి తమకు తెలియదని పేర్కొంది. అసలు ఇటువంటి ఘటనలే నమోదు కాలేదని తెలిపడం విశేషం.

# ఆసుపత్రిలోనే రాత్రంతా మహిళా కమిషన్ చీఫ్ బైఠాయింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** ఢిల్లీ సేవల అధికారి ప్రేమోదయ్‌ఖాఖాచేతిలో లైంగిక హింసకు గురయి చికిత్స పొందుతున్న టీనేజర్‌ను పరామర్శించేందుకు వెళ్లిన ఢిల్లీ మహిళా హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌ను అనుమ తించక పోవడంపై ఆమె తీవ్ర నిర సన వ్యక్తంచేసారు. సెయింట్ స్టీఫెన్ ఆసుపత్రిలోనే ఆమె నిద్రించి తనను బాలికను కలిసేందుకు అనుమతించే వరకూ తిరిగి వెళ్లనని ధర్నా నిర్వహించారు. సోమవారంనుంచి ఆమె ఆసుపత్రిలోనే ఉండిపోయారు. పోలీసులు మాత్రం బాలిక తల్లి తమను ఎవ్వరూ కలిసేందుకు ఇష్టపడటంలేదని చెప్పిందని అందువల్లనే ఆమెనుఅనుమతించలేదని చెప్పారు. బాధితురాలు ఇప్పటికీ వైద్యులపర్యవేక్షణలోనే ఉందని చెప్పారు. సోమవారం ఉదయం 11 గంటలకు తానిక్కడకు వచ్చానని, ఢిల్లీపోలీసులు తనను బాధితురాలిని కలిసేందుకు అనుమతించలేదన్నారు. రాత్రంతా కూడా ఇక్కడే ఉన్నానన్నారు. పోలీసులు ఎందుకు తనను కలవనీయడంలేదో తనకు తెలియడంలేదని స్వాతిమలివాల్ చెప్పారు. కమిషన్ ఢిల్లీ పోలీసులకు నోటీస్ ఇచ్చిందని, స్థానిక ప్రభుత్వ మహిళా శిశుసంక్షేమశాఖకు కూడా నోటీసులు ఇచ్చిందని చర్యలు ఏం తీసుకున్నారో తెలియజేయాలని పంపించినట్లు తెలిపారు. ఢిల్లీ ఉత్తర విభాగం డిసిపి సాగర్‌సింగ్ కల్సి మాట్లాడుతూ సీమారాణిని కోర్టులో హాజరుపరిచామని, ఖాఖాను ఈరోజే హాజరుపరిచినట్లు చెప్పారు.



# మరో 48 గంటల్లో సముద్రంలోకి అణు జలాలు!

**టోక్యో, ఆగస్టు 22:** జపాన్‌లో సునామీ కారణంగా దెబ్బతిన్న పుకుషిమా అణు రియాక్టర్‌లో పేరుకుపోయిన వ్యర్థ జలాలను మరో 48 గంటల్లో పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టనున్నారు. ఈ విషయాన్ని జపాన్ ప్రధాని పుమియో కిషిదా మంగళవారం వెల్లడించారు. ఇప్పటికే జపాన్ నిర్ణయాన్ని చుట్టుపక్కల దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి పర్యవేక్షక సంస్థ ఐఎఇఎ మాత్రం ఇప్పటికే ఈ ప్లాన్‌కు అనుమతి మంజూరు చేసింది. జపాన్ వద్ద శుద్ధి చేసినట్లుగా చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణు జలాలు ఉన్నాయి. అంటే ఇవి 500 ఒలింపిక్ సైజు స్విమ్మింగ్ పూల్స్‌కు సమానం. 2011 సునామీలో రియాక్టర్ దెబ్బతిన్న నాటి నుంచి జపాన్ ఈ అణుజలాలను నిల్వచేసి ఉంచింది. కానీ ఇప్పుడు చోటు సరిపోని పరిస్థితికి చేరుకొంది. దీంతో వీటిని వివిధ దశల్లో శుద్ధి చేసి రానున్న 30 యేళ్లపాటు నీటిలోకి విడుదల చేయనున్నారు. విడుదల చేసే నీరు, సముద్ర పరిస్థితులు అన్నీ అనుకూలంగా ఉంటే, ఆగస్టు 24 నుంచి నీటి విడుదలకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఇప్పటికే అధికారులు ప్లాంట్ నిర్వాహకులను కోరారు. ఆదివారం జపాన్ ప్రధాని ఈ ప్లాంట్‌ను సందర్శించాఇరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీటి విడుదల చేయక తప్పని పరిస్థితి అని పేర్కొన్నారు. ఈ ప్లాంట్‌ను మూసివేయాలంటే నీటి విడుదల చేయాల్సిందేనన్నారు. టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) ఈ నీటిని వడగట్టి 60 రకాల రేడియో యాక్టివ్ పదార్థాలను తొలగిస్తున్నట్లు చెబుతున్నారు. కానీ ఈ నీటిలో ట్రీటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2011లో సుమారు 9 తీవ్రతతో వచ్చిన భూకంపం ఈ ప్లాంట్‌ను దెబ్బతీసింది. ఒకప్పటి సోవియట్‌లోని చర్నోబిల్ తర్వాత ఇదే అతిపెద్ద అణు ప్రమాదం. వెంటనే అధికారులు సుమారు 1.50 లక్షల మంది ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. తాజాగా ఈ నీటి విడుదల ఆసియా-పసిఫిక్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఈ నీటి కారణంగా ఇక్కడి మత్స్య సంపదకు డిమాండ్ పడిపోతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలు ఈ నీటి బాధితుల్లో ఉన్నాయి. జపాన్ ఈ సముద్రాన్ని తన వ్యక్తిగత మురుగుకాల్వగా భావిస్తోందని బీజింగ్ తీవ్రంగా విమర్శించింది. దక్షిణ కొరియాలో ప్రజలు ఆందోళనకు దిగారు. ఇప్పటికే పుకుషిమా అణుకేంద్రం సమీపంలోని జలాల నుంచి పట్టిన చేపల దిగుమతిపై ఈ రెండు దేశాలు నిషేధం విధించాయి.



# బాలాకోట్ సెక్టార్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

## పిఒకెలో మెరుపుదాడులు అవాస్తవం- ఆర్మీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోమరోసారి మెరుపుదాడులు నిర్వహించారన్న సమాచారాన్ని భారత ఆర్మీ అధికారులు ఖండించారు. ఈనెల 21, 22 తేదీల్లో ఈ మెరుపుదాడులుచేసారని వార్తలు వెలువడ్డాయి. భారత ఆర్మీ పాకిస్థాన్ సరిహద్దులు దాటి ఆక్రమిత కాశ్మీర్‌లోకి రెండునుంచి 2.5 కిలోమీటర్లు చొచ్చుకువెళ్లారని ఒకపత్రిక రాసింది. పీఓకేలోని నైకల్‌సెక్టార్‌లోని కోట్లీ ప్రాంతంలో నాలుగు ఉగ్రస్థావరాలు, లాంచింగ్ ప్యాడ్‌లను ధ్వంసంచేసిందని వార్త వచ్చింది. అయితే ఈ వార్తలను ఆర్మీ ధృవీకరించలేదు. అయితే ఇద్దరు ఉగ్రవాదులు మాత్రం చొరబాటుకు ప్రయత్నిస్తే వారిని మట్టుబెట్టినట్లు తెలిపింది. పూంచ్‌జిల్లా బాలాకోట్‌సెక్టార్‌లోని వాస్తవాధీనరేఖను దాటుకుని వచ్చేందుకు యత్నించారని వారిని మట్టుపెట్టినట్లు తెలిపింది. అలాగే భారీఎత్తున ఆయుధాలు, ఆయుధ సామగ్రి, ఒక ఎకె47, రెండు మ్యాగజైన్లు, 30 రౌఐండ్ల బుల్లెట్లు లభించాయి. రెండు చేతిగ్రేనేడ్‌లు కూడా ఉన్నట్లు తెలిపారు. వారిద్ద పాకిస్థాన్ తయారీ ఉనన మందులు కూడా లభించాయి. బాలకోట్‌సెక్టార్‌లోని సరిహద్దురేఖను దాటుకుని వచ్చేందుకు ఉగ్రవాదులు వేచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చిందని అందువల్లనే మరింత అప్రమత్తం అయినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితులు సక్రమంగా లేవు. దీనిని సాకుగా తీసుకుని ఉగ్రవాదులుప్రవేశించేందుకు యత్నించారని ఆర్మీ వెల్లడించింది. ఆర్మీ వారిపై కాల్పులుప్రారంభించిందని ఇద్దరిలో ఒకరు చనిపోయినట్లు తెలిపింది. అదనపు బలగాలను ఆప్రాంతానికి రప్పించి మొత్తం గాలింపుచేసామని ఈ కాల్పుల్లో మొత్తం ఇద్దరు తీవ్ర గాయాలపాలుకాగా ఇద్దరూ చనిపోయినట్లు తేలింది.





# ప్రభుత్వ పాఠశాలల్లో చంద్రయాన్ 3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారం!

**లక్నో, ఆగస్టు 22:** చంద్రయాన్3 వ్యోమనౌక చంద్రుడి ఉపరితలంపై కాలుమోపే అపురూప ఘట్టాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం చేయించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 23న సాయంత్రం 5.27 గంటల సమయానికి చంద్రయాన్ 3 చంద్రుడిపై దిగే ప్రక్రియ ఇస్రో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. వెబ్‌సైట్, యూట్యూబ్ ఛానల్, డిడినేషనల్ మాధ్యమాల ద్వారా ఆ అరుదైన దృశ్యాలను వీక్షించవచ్చు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, విద్యాసంస్థల్లో సాయంత్రం 5.15 గంటల నుంచి 6.15 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలపై అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ హుల్గీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను సాయంత్రం ఆ సమయం వరకు తెరిచి ఉంచడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు.

చారిత్రక ఘట్టాన్ని విద్యార్థులకు చూపించి వారికి అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ప్రయోగం విద్యార్థుల్లో ఉత్సుకతను రేకెత్తించడమే కాకుండా అన్వేషణ పట్ల ఇష్టాన్ని ప్రేరేపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జులై 14న శ్రీహరికోటలోని షార్ ప్రయోగ వేదిక నుంచి చంద్రయాన్ 3 రోదసిలోకి దూసుకెళ్లింది. చంద్రయాన్ 3కి సంబంధించిన విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది.

ఆ తరువాత విక్రమ్ ల్యాండర్‌లో నుంచి ప్రజ్ఞాన్ రోవర్ విడిపోనుంది. రెండు వారాల పాటు ల్యాండర్, రోవర్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు సాగిస్తాయి. ఈ ప్రయోగం విజయవంతమైతే అమెరికా, రష్యా, చైనా తర్వాత జాబిల్లిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారత్ అవతరించనుంది. ఇక, దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంలో సరికొత్త చరిత్రను లిఃఖించనుంది.

# రెండురోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఎన్నికల ముందు అరెస్టు భయం వెంటాడుతోంది. తాజాగా ఆయన జార్జియాలో ఎదుర్కొంటున్న' ఎన్నికల ఫలితాల్లో జోక్యం' ఆరోపణలపై లొంగిపోవాల్సి ఉంది. ఇప్పటికే ఆయన స్వయంగా పుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్ని ఫాని విల్లీస్ అనుమతించారు. ట్రంప్ ఈ బెయిల్ పొందాక సాక్షులను ప్రభావితం చేయనంతవరకు స్వేచ్ఛగా ఉండవచ్చు. ట్రంప్‌పై వ్యవస్థీకృతంగా పనిచేయడం, తప్పుడు ప్రకటనలు ఇవ్వడం వంటి 13 ఆరోపణలున్నాయి.



'నేను జార్జియాలోని అట్లాంటాకు గురువారం వెళతాను. అక్కడ రాడికల్ వామపక్ష డిస్ట్రిక్ట్ అటార్ని ఫాని విల్లీస్ నన్ను అరెస్టు చేస్తారు' అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో వెల్లడించారు. ఫాని విల్లీస్ దీనిని ప్రచారం చేసుకుని డబ్బు పోగుచేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని మొత్తం జెబైడెన్ ఆధీనంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సమన్వయం చేస్తోందని ఆరోపించారు. ఈ యేడాది ట్రంప్ ఎదుర్కొంటున్న నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇది ఒకటి. గత కేసుల్లో కూడా ఆయన బెయిల్ పొందారు. ఇప్పటికే ట్రంప్‌పై చట్టపరంగా భారీగా ఆంక్షలున్నాయి.

ట్రంప్ ఈ ఆరోపణలు మొత్తం పూర్తిగా అవాస్తవాలని అంటున్నారు. పూర్తిగా రాజకీయ దురుద్దేశపూర్వకంగానే వీటిని చేపట్టి నట్లు ఆయన చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న వారితో బుధవారం ఫాక్స్ న్యూస్ నిర్వహించే టివి చర్చలో తాను పాల్గొనబోనని ప్రకటించారు. బుధవారమే కాదు ఆపైన జరిగే చర్చల్లోనూ పాల్గొనేది లేదని స్పష్టంచేశారు. రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదైన వారు, తమ పార్టీ తరపున దేశాధ్యక్ష పదవికి అంతిమ అభ్యర్థి ఎవరో తేల్చడానికి ప్రైమరీ ఎన్నికలు నిర్వహిస్తారు.

# 29న మణిపూర్‌అసెంబ్లీ సమావేశాలు

**ఇంఫాల్, ఆగస్టు 22:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు ఇప్పటికే ఒకసారి వాయిదాపడ్డాయి. ఈనెల 21 వతేదీ జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలు కుకీల హైవే స్తంభన కార్యక్రమం వల్ల నిలిచిపోయింది. తిరిగి ఈనెల 29వ తేదీ నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. మంగళవారం ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. 12వ మణిపూర్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు 29నుంచి జరుగుతాయని ముఖ్యమంత్రి కార్యాలయం కేబినెట్ సమావేశం తర్వాత ట్విట్టర్‌లోప్రకటించింది. సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు మణిపూర్ కేబినెట్ ప్రతిపాదనలను గవర్నర్ అనసూయా ఉయికేకు పంపించినప్పటికీ సమావేశం జరగలేదు. అయితే రాజ్‌భవన్‌నుంచి ఎలాంటి నోటిఫికేషన్ మాత్రం రాలేదు. దీనితో ఎమ్మెల్యేలు డైలమాలో పడ్డారు. పది మంది కుకీ ఎమ్మెల్యేలు పార్టీ రహితంగా ఒకప్రకటనచేస్తూ అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నామని, ఈశాన్యరాష్ట్రంలో జరుగుతున్న హింసను కట్టడిచేయడంలో కేంద్రం, రాష్ట్రం విఫలం అయ్యాయన్నారు.


# థాయిలాండ్ ప్రధానిగా రియల్ ఎస్టేట్ కింగ్ శ్రెత్తా థావిసిన్

**బ్యాంకాక్, ఆగస్టు 22:** థాయిలాండ్ పాపులిస్టు ఫ్యూథాయ్‌పార్టీ ప్రధాని అభ్యర్థిగా శ్రెత్తా థావిసిన్ మెజార్టీ ఓట్లు సాధించారు. దేశ 30వ ప్రధాన మంత్రిగా మంగళవారం ఆయన ఎన్నికయ్యేందుకు అసవరమైన ఓట్లను రాబట్టారు. ఓట్లలెక్కింపు ఇంకా కొనసాగుతున్నా ఆయన మద్దతుదారులు మాత్రం థావిసిన్ విజయంపై అనిశ్చితికి తెరదించారు. ఎందుకంటే ఆయన విజయబాటలను ఫార్వార్డ్ పార్టీ, కన్సర్వేటివ్‌సెనేటర్లతోకలిసి స్తంభింపచేసేందుకు యత్నించింది. రియల్‌ఎస్టేట్ దిగ్గజంగా పేరున్న శ్రెత్తా పార్లమెంటులో 11 పార్టీల సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపిస్తారు. వీటిలో రెండు మిలిటరీ సానుకూల పార్టీలుకూడా ఉన్నాయి. ఈ పార్టీలకు గద్దెదిగుతున్న ప్రధాని ప్రయూత్‌ఛాన్ ఓఛాతో కూడా అనుబంధం ఉంది. మూవ్‌ఫార్వార్డ్ పార్టీని ఈ సంకీర్ణం నుంచి మినహాయించారు. కొత్తప్రభుత్వం ఎన్నికల ఫలితాలకు ద్రోహంచేయడమేనని, విమర్శలుచేస్తే ఫ్యూథాయ్‌పార్టీ నాయకులు రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడంకోసం ఈ సంకీర్ణం అనివార్యం అవుతున్నదని అన్నారు. ఈ ఎన్నికల క్రమంలోనే మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రా కూడా తన పోయిన వలస ఆశ్రయంనుంచి ఎనిమిదేళ్ల జైలుశిక్షను కూడా ప్రారంభించాల్సివస్తోంది. అయితే ఇపుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వంతో తనకున్న సంబంధాల కారణంగా జైలుశిక్షను తగ్గించడం, లేదా తక్సిన్ జైలుఏశిక్షను రద్దుచేయడం వంటివిచేయవచ్చునిఇతర పార్టీలు పేర్కొంటున్నాయి. మాజీప్రధాని దేశానికి వస్తున్నట్లు సమాచారం రావడంతో వందలాదిమంది అభిమానులు ఎర్రటి దుస్తులతో ప్లకార్డులుధరించి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈపరిస్థితుల్లో థాయిలాండ్‌లోని రాజకీయ పరిస్థితులు అస్థిరంగా మారాయి. అయితే ఫ్యూథాయ్ పార్టీపైనా మద్దతుదారులు కొందరు విమర్శలుచేస్తున్నారు. మిలిటరీ సానుకూల పార్టీలతో కలిసి వెళ్లకూడదన్న నిర్ణయాన్ని షెత్రా పక్కదారిపట్టించారని మాజీ శత్రువులతోక లిసి వెళ్లడం మంచిదికాదన్నారు. మాజీ ప్రధాని థక్సిన్ మరికొన్ని పార్టీలు మిలిటరీ మద్దతుతో ఏళ్లతరబడి సమస్యలు ఎదుర్కొన్నాయి. 15ఏళ్లక్రితమే థక్సిన్ థాయిలాండ్‌ను వదిలివెళ్లిపోయారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో ఆయన తన రెండోసారి ప్రధాని పదవీకాలాన్ని తగ్గించుకుని విదేశాలకువెళ్లిపోయారు. అప్పటినుంచి థక్సిన్ సోదరి యింగ్లక్ షినవత్రా పాలించారుఏ. అప్పటి ఆర్మీచీఫ్‌ప్రయూత్‌ఛాన్ఓఛా ఆమెప్రభుత్వాన్ని గద్దెదించి తానే పాలనపగ్గాలుచేపట్టారు.



# ఉక్రెయిన్ డ్రోన్ల ఎఫెక్ట్

## మాస్కో ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిపివేత



**మాస్కో, ఆగస్టు 22:** ఇటీవల కాలంలో రష్యాపై వరుసగా డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. ఉక్రెయిన్‌వైపు నుంచి వస్తోన్న ఈ దాడిని పుతిన్ సేనలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. తాజాగా మాస్కో సమీపంలో, సరిహద్దుల్లోని బ్రియాన్స్క్ ప్రాంతంలోకి మంగళవారం నాలుగు ఉక్రెయిన్ డ్రోన్లు దూసుకురాగా, రష్యా సైన్యం వాటిని కూల్చేసింది. ఈ నేపథ్యంలోనే ముందు జాగ్రత్త చర్యగా మాస్కోలోని నాలుగు ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో విమానాల రాకపోకలను అధికారులు నిలిపివేసినట్లు రష్యా అధికారిక మీడియా వెల్లడించింది. 'వుకోవో, షెరిమెటివో, దొమోదెడొవో, జుకోవ్‌స్కీ ప్రాంతాల్లో గగనతలాన్నిర మూసివేశాం. ఈ నాలుగు ఎయిర్‌పోర్టుల్లో విమానాల ల్యాండింగ్‌ను అనుమతించట్లేదు. ఇక్కడి నుంచి బయల్దేరే విమానాలు కూడా ఆలస్యం కానున్నాయి' అని ఓ అధికారి చెప్పినట్లు ఒక కథనం వెలువడింది. దీంతో దాదాపు 50 విమానాల రాకపోకలపై ఈ ప్రభావం పడింది. మరోవైపు ఉక్రెయిన్ జరిపిన తాజా డ్రోన్ దాడుల్లో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని రష్యా రక్షణ శాఖ ధ్రువీకరించింది. గత కొద్ది రోజులుగా రష్యా భూభాగాలను లక్ష్యంగా చేసుకుని తరచూ డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. గత ఆదివారం కూడా ఉక్రెయిన్‌కు చెందిన ఓ డ్రోన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ఘటనలో రైల్వే స్టేషన్ పైకప్పు కూలి ఐదుగురు గాయపడ్డారు. గతవారం మాస్కోలో అధ్యక్ష భవనానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. కీవ్ ప్రయోగించిన డ్రోన్‌ను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసినట్లు మాస్కో వర్గాలు తెలిపాయి. డ్రోన్ శకలాలు పడి మాస్కో ఎక్స్‌పో సెంటర్ కాంప్లెక్స్ భవనం పాక్షికంగా ధ్వంసమైనట్లు పేర్కొన్నాయి. అప్పుడు కూడా సమీపంలోకి విమానాశ్రయాల్లో రాకపోకలు నిలిపివేశారు. అయితే ఈ దాడులకు బాధ్యత వహిస్తూ ఉక్రెయిన్ ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు.

# ఇండియా బ్లాక్ కన్వీనర్ పదవిపై లాలూ సెటైర్!

**పాట్నా, ఆగస్టు 22:** ఇండియా కూటమి కన్వీనర్ ఎంపికలో ఎలాంటి సందిగ్ధం లేదని ఆర్జేడి అధినేత కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ స్పష్టంచేసారు. గోపాల్‌గంజ్ జిల్లాలోని తన స్వస్థలం పుల్వారియాగ్రామంలో మీడియాతో మాట్లాడిన లాలూ ఇప్పటివరకూ కన్వీనర్‌పేరును నిర్ణయించలేదని, ఎవరినయినా ఈ కూటమికి నియమించవచ్చని అన్నారు. బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు ఇండియా బ్లాక్ కన్వీనర్‌బాధ్యతలు అప్పగిస్తారా అన్న సమచారంపై స్పందించేందుకు ఆయన సమాధానం దాటవేసారు. అయితే ఈ కన్వీనర్‌పదవిపరంగా విపక్షాలు, నితీష్ మధ్య ఎలాంటి ఒప్పందం లేదని, ఇండియాగా అవతరించక ముందునుంచి కూడా ఎలాంటి డీల్ లేదన్నారు. బిజెపి నాయకులు పదేపదే తరచూ నితీష్‌కుమార్ తన సిఎం పోస్టును తేజస్వియాదవ్‌కు ఇస్తారని, ఆయన ఇపుడు జాతీయ రాజకీయాల్లోకి వస్తారని పలేపదే పోస్టులుపెట్టారు. దీనిపై సిఎం పదవిని తేజస్వికి అప్పగించి ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీష్‌కుమార్ వస్తారా అన్న ప్రశ్నలపై లాలూ యాదవ్ ఇందుకోసం ప్రత్యేక డీల్ ఏదీ లేదన్నారు.



# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి



గణపవరం ప్రభాతవార్త ఆగస్టు 22: నిరుపేద కుటుంబాలు ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించాలని, గర్భిణీ స్త్రీలు డెలివరీ కేసులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సుఖ ప్రసవాలు జరిపి లక్ష్యాలు అధిగమించాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. మంగళవారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందుకు సంబంధించిన రిజిస్టర్లను, కంప్యూటరు డేటాను ఆమె పరిశీలించారు. హాస్పటల్లో ఉన్న రోగులు, బాలింతలతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. హాస్పటల్ లో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. హాస్పటల్లో అన్ని రూమ్స్, వాష్ రూమ్స్, శానిటేషన్, పరిసరాలను ఆమె పరిశీలించి వైద్య అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టరు సూచనలను చేశారు. ఈ నెలలో డెలివరీలకు తక్కువ కేసులు రావడంపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. కచ్చితంగా హాస్పటల్లో ప్రసవాలు సంఖ్య పెరగాల్సిందేనని ఆదేశించారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న హాస్పిటల్లో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఫుల్ ఫ్లెడ్జిగా ఉన్నను ఎందుకు తక్కువ డెలివరీలు వచ్చాయని ,ఇదే పునరావతం అయితే చర్యలు తప్పవని, ఈ నెలలో టార్గెట్ అధిగమించి నివేదిక సమర్పించాలని వైద్య అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. హాస్పిటల్ కి వచ్చిన రోగిని చిరు నవ్వుతో పలకరిస్తే సగం రోగం తగ్గుతుందని, వైద్య అధికారులు సిబ్బంది ఫ్రెండ్లీ వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. రోజుకు ఎంతమంది వైద్య సేవలు పొందుతున్నారు, ఇన్, ఔట్ పేషంట్ల సంఖ్యను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ డెలివరీలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని, డెలివరీ లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి మహేశ్వరరావు, గణపవరం తహసిల్దార్ పమ్మి లక్ష్మి, ఈ ఓ పి ఆర్ డి పివి సత్యనారాయణ, పీహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ పి సంతోష్ నాయుడు, పి కిరణ్మయి, సి హెచ్ ఓ జె విల్సన్ బాబు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర కార్యాచరణ అమలు : ఎమ్మెల్యే ఆళ్ల నాని



**ప్రభాతవార్త–ఏలూరు :** గడపగడపకు కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారానికి సత్వరమే కార్యాచరణ చేపట్టాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. స్థానిక 3,4,5 డివిజన్ల లో 59వ సచివాలయంలో ఇటీవల నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే ఆళ్ళ నాని అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలని, అర్హత కలిగి కూడా పథకాలు అందని వారికి పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి పట్టాల మంజూరు, రేషన్ కార్డుల జారీ, కుటుంబ సభ్యుల విభజన, సదరం సర్టిఫికెట్లు, పెన్షన్లు, పారిశుధ్య సమస్యలు తదితర సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, ఇతర ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకట కృష్ణ, డిప్యూటీ మేయర్ సుధీర్ బాబు, నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాలు

### -జిల్లా ఇంఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్



**ప్రభాతవార్త–ఏలూరు :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, ఆకాంక్షల మేరకు నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గం స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో కైకలూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం అనంతరం కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావుతో కలిసి రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే దెందులూరు, నూజివీడు, కైకలూరు నియోజకవర్గ సమీక్షలు జరిగాయని ఇంకా నాలుగు నియోజకవర్గాల సమీక్ష చేయవలసి వుందన్నారు. ఈ రోజు కైకలూరు నియోజకవర్గం సమీక్షా సమావేశంలో 10 అంశాల పనితీరుపై అన్ని శాఖల అధికారులతో సుధీర్ఘ చర్య జరిపామన్నారు. వీటిలో భూ రీసర్వే, 22ఎ, అనాదీన భూములు, 90 రోజులు హౌసింగ్ ఓటిఎస్, రక్షిత నీటి సరఫరా, ప్రాధాన్యత నిర్మాణ భవనాలు, గడప గడపకు మన ప్రభుత్వం, నాడు–నేడు అంశాలపై సమీక్షించడం జరిగింది. సమావేశంలో స్థానిక శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు,స్థానిక ప్రజా ప్రతినిధులు నియోజవర్గంలో పలు సమస్యలు గురించి ప్రస్తావించడం జరిగిందన్నారు. వాటిలో రాష్ట్రస్థాయిలో చేయవలసిన పనులను నోట్ చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలో పరిష్కరించే సమస్యలను ఇక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెప్టెంబరు 2వ వారంలోగా ఈ సమీక్షలు పూర్తచేసి సెప్టెంబరు నెలాఖరుకు ఆయా నియోజకవర్గాల్లోని సమస్యలను సియంఓ దృష్టికి తీసుకు వెళతామన్నారు. ఈ సమీక్షా సమావేశాల వల్ల నియోజకవర్గ సమస్యలు త్వరితగతిన లక్ష్యాన్ని సాధించడానికి ఉపయోగపడుతుందని, మంత్రి తెలిపారు. వర్షాభావం వల్ల కలిదిండి వంటి శివారు ప్రాంతాల్లో మంచినీటి సమస్య మా దృష్టికి వచ్చిందని దీనిపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. త్రాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి పట్టిసీమ నుంచి ఎక్కువ నీరును విడుదల చేసేందుకు చర్యలుచ తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## పడిపోయిన విద్యుత్ స్తంభాలు నిలబడేదెప్పుడో...?

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : గత ప్రభుత్వంలో జంగారెడ్డిగూడెం పట్టణం రాత్రిళ్లు దీపపు కాంతులతో వెలగాలని ఆనాటి ప్రజాప్రతినిధులు స్థాణిక అశ్వారావుపేట రోడ్డులో డివైడర్ల మధ్య కరెంటు స్తంభాలను వేయించి విద్యుత్ కాంతులు వెదజట్టడానికి లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో ఈ పట్టణం జంగారెడ్డిగూడెమేనా అని ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఆశ్చర్యపోయే వారు. జంగారెడ్డిగూడెం మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా అభివృద్ధి చెందడంతో ప్రప్రథమంగా జరిగిన నగర పంచాయతీలో పాలకవర్గం, టీడీపీకి దక్కింది. వారి పాలనలో ఈ స్థానిక అశ్వారావుపేట రోడ్డులోని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళే రోడ్డులో మొట్టమొదటి కరెంటు స్తంభాన్ని ఒక వాహనం ఢీకొట్టింది. ఆనాడు ఆ వెహికల్ వాహనదారుడి వద్ద నుంచి నగర పంచాయతీ అధికారులు ఫైన్ రూపంలో, కొత్త కరెంటు స్తంభాన్ని వేయించడానికి సొమ్ములు తీసుకున్నారని తెలిసింది. అతనిపై కేసు కూడా పెట్టారని అంటున్నారు. ఈ కరెంటు స్తంభం పడిపోయి నాలుగేళ్లుకు పైగా అవుతున్నా నేటికీ దాని స్థానే కొత్త స్తంభాన్ని వేయకపోవడంతో పాత స్తంభం డివైడర్ మధ్యలో మట్టిలో కూరుకుపోతోంది. ఇదిలా ఉండగా స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో ఇటీవల కాలంలో ఇటు వైపు గల మొదటి కరెంటు స్తంభాన్ని ఒక వాహనం ఢీకొనడంతో ఇది కూడా పడిపోయింది. దీనిపై మున్సిపల్ అధికారులు ఏ చర్యలు తీసుకున్నారో ? వారికేతెలియాలి. ఇదిలా ఉండగా, విద్యుద్దీపాల



వెలుగుల కోసం కరెంటు స్తంభాల్లో మరి కొన్ని వాహనాలు ఢీకొనడంతో వాటిని అక్కడ నుంచి అధికారులు తొలగించారు. ఇప్పటికైనా ప్రస్తుతం మున్సిపాల్టీ పాలకవర్గానికి అధికార పార్టీ అయిన వైసీపీ కైవసం చేసుకోవడంతో పూర్వంలాగా అన్ని కరెంతు స్తంభాలు వేయించి విద్యుత్ వెలుగులు ప్రజలకు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో మున్సిపాల్టీ సభ్యులుగా ఉన్న ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీదర్, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాలు దృష్టి పెట్టి పూర్తి స్థాయిలో విద్యుత్ వెలుగులు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విధంగా విద్యుత్ వెలుగులు పూర్తి స్థాయిలో వెలిగేదెప్పుడో అధికారులకే తెలియాలి.



## మతిస్థిమితం లేని వ్యక్తికి ........ ఊరట









పాలకొల్లు...ప్రభాతవార్త : 45 సంవత్సరాల మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డు పక్కన పడి ఉండటాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేసి వైద్య సేవలు అందించాలని ఆదేశాలు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ వ్యక్తిని పరామర్శించిన జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి. మంగళవారం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో మతి స్థిమితం లేని వ్యక్తిని పరామర్శించి, వివరాలను జిల్లా జాయింటు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. యల మంచిలి మండలం సంఘటి రేవు - కట్టుకాల్వ ప్రధాన రహదారి ప్రక్కన 45 సంవత్సరాల మతి స్థిమితంలేని వ్యక్తి ఉండడం, విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టరు ఆదేశాలతో యలమంచిలి మండలం తహశీల్దారు బృందం, స్థానికులు సహకారంతో పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ప్రభుత్వ వైద్యాధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ పూర్తి ఆరోగ్యం కోలుకునే వరకు వైద్య సేవలు, కావలసిన మందులు అందజేయాలన్నారు. అలాగే భోజన తదితర సదుపాయాలు కలుగ చెయ్యలన్నారు. పూర్తిగా కోలుకున్న తర్వాత వారి ఇంటికి పంపించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట యలమంచిలి తహశీల్దారు యం.సునీల్ కుమార్, వైద్యాధికారులు, హాస్పిటల్స్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి అభిమానుల రక్తదానం





ప్రభాతవార్త నరసాపురం : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు సందర్భంగా ఈ రోజు నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో గల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు నరసాపురం నియోజకవర్గం చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. 33 మంది అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ రావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తం దొరక్క ఏ ఒక్కరు చనిపోకూడదు అని చిరంజీవి గారు పిలుపుతో నిరంతనం రక్తదానం చేస్తు ఎంతోమంది ప్రాణాలు కాపాడిన అభిమానులు అభినందమియులు అన్నారు. అనంతరం ఆయన పుట్టినరోజు కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, జక్కం బాబ్జి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కోటిపల్లి సురేష్, వలవల నాని, అభిమానులు కోపల్లి శ్రీనివాస్ బోయిడి శ్రీను, పులపర్తి సుబ్బారావు, దాసరి కృష్ణాజి, గుగ్గిలపు శివరామకృష్ణ, దివి సత్యన్, బల్ల సత్తిబాబు, పిల్లా శ్రీవారి, లక్కు బాబి, ఉలిశెట్టి ములస్వామి, పొలిశెట్టి సాంబ, ముక్కు గిరి, దూసనపూడి కోటి, గన్నాబతుల కుమార్, చల్లా హేమ, కర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్న ప్రతి పని అమలు చేయడానికి కృషి

### 100% లక్ష్య సాధనకై ప్రణాళిక - కౌన్సిల్లో ప్రసాదరాజు





నరసాపురం: ప్రభాతవార్త : పారదర్శక పాలన అందిస్తున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టితో పనిచేసి పట్టణ అభివృద్ధికి దోహదపడాలి. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన అజెండా అని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించినా వాటిని అధిగమించి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు మున్సిపాలిటీ అభివృద్ధికి మంచి సలహాలు ఇస్తే తప్పకుండా వాటిని ఆచరణలో పెడతామని అన్నారు. బస్ స్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్ ఆధునికరణ, రహదారుల నిర్మాణం ,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, సుందరమైన స్మశాన వాటిక అభివృద్ధి , ప్రజలందరికీ అందించే పరిశుభ్రమైన మంచినీటికి నూతన పైప్ లైన్ వ్యవస్థ, ఓపెన్ ఇయర్ థియేటర్లో ప్రజా సౌకర్యార్థం నూతన కళ్యాణమండపం నిర్మాణం, పార్కుల అభివృద్ధి, లైబ్రెరీ నిర్మాణం, సబ్ సెంటర్లు, ఎటిగట్టు అభివృద్ధి తదితర పనులకు పట్టణ పరిధిలో ఎక్కువ నిధులు ఖర్చు చేసి పట్టణ రుపురేఖలు మార్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకున్నాం. ప్రజల మౌలిక వసతుల కల్పనలో అధికారులు పూర్తి నిమగ్నమై ఉండాలన్నారు. రెండవ విడత గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వార్డుకు 10 లక్షల చొప్పున ప్రతి సచివాలయంకు 20 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయిస్తామని అన్నారు. పారిశుధ్య నిర్వహణ లో రాజీలేదని ఆయన అన్నారు. పట్టణంలో పశువులు, కుక్కలు, పందుల బెడద లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగా రాయుడు, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, కౌన్సిలర్లు కోటిపల్లి సురేష్ పాలూరి బాబ్జి కోఆప్షన్ సభ్యులు వైకేఎస్ సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## 27 నుండి సెప్టెంబర్ 3వరకు రక్షాబంధన్ వారోత్సవాలు

నిడదవోలు ఆగస్టు 22 (ప్రభాతవార్త) : దేశ,ధర్మ, సమాజ రక్షణలో అలుపెరుగనిపోరాటం చేసిన అల్లూరి,ఛత్రపతి శివాజీ ల స్ఫూర్తితో హిందూ సంఘటన కార్యంలో భాగస్వాములు అవ్వడానికి ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 3 వరకు జన జాగరణ రక్షాబంధన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (%=ూ%) ఖండ కార్యవాహ గమిని వెంకటరత్నం తెలిపారు. మంగళవారం గోలింగేశ్వర స్వామివారి ఆలయంలోని గీతా మందిరం నందు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఖండ సమావేశము నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 3న ఆదివారం నాడు నాలుగు గంటలకి హిందూ సంఘటన సమ్మేళనం జరుగునని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకారిణి వేదుల సిద్దు,



హిందూ సంఘాల వేదిక కన్వీనర్ బండి సూర్యనారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు నీలం రామారావు, ఆకుల సత్యనారాయణ స్వామి అర్చకులు చింతా నందు,తుట్టగుంట రమణ మూర్తి, బలిజిపల్లి చందు ,చక్కా భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఇస్రో విజయం - యావత్ భారత ఆశయం



భీమవరం ఆగష్టు 22 ప్రభతవార్త :చంద్రయాన్- 3 ప్రయోగం అతి తక్కువ గంటల్లోనే విజయవంతం సాధించే స్థితికి వచ్చిందని ప్రపంచమంతా భారతదేశంపైనే దృష్టి సారించిందని, ఇది భారతదేశానికి అఖండ విజయం అని తప్పక విజయం సాధిస్తుందని డిఎన్ఆర్ కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు అన్నారు.శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాడ వాడల నిర్వహిస్తున్న చంద్రగ్యాన్ 3 విజయవంతం సాధించాలని చేస్తున్న , విజయ స్ఫూర్తి కార్యక్రమంలో డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో ఇస్రో విజయం తథ్యం, చంద్రయాన్ త్రి విలజయం సాధించాలంటూ ర్యాలీ నిర్వహించారు.ప్లకార్డులతో ,జాతీయ జెండాలతో సుమారు 600 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులతో చంద్రయాన్-3 విజయం సాధించాలని అంటూ ముక్త కంఠంతో నినాదాలతో ర్యాలీ అందరిని ఆకట్టుకుంది . ప్రిన్సిపాల్ డా.ఎం అంజన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో చంద్రయాన్ - 3 విజయం సాధించి ప్రపంచంలోనే గుర్తింపు పొందిన దేశంగా ఆశిస్తున్నామని , గతంలో చంద్రయాన్ 2 లోని ఆర్బిటర్ , తాజాగా త్రీ లోకి వచ్చిందని అప్పట్లో చంద్రయాన్ -2 విఫలమైన ఇప్పటికీ చంద్రకక్షలోనే తిరుగుతున్న ఆర్బిటర్ - చంద్రుడి దక్షిణ ధ్రువం పై సాఫ్ట్ లాండింగ్ కోసం అన్వేషణ సాగిస్తున్న విక్రమ్ ల్యాండర్ కు వెల్కమ్ బట్టీ అంటూ స్వాగతం పలికిందని ప్రస్తుతం చంద్రయాన్ త్రి తప్పకుండా విజయం సాధిస్తుందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జూలై 14 వ తారీఖున ఇస్రో పరిశోధకులు ప్రవేశపెట్టిన ప్రయోగాత్మక ప్రక్రియలో చంద్రయన్ ,క్షణం క్షణం చంద్రుడి కక్షలోకి వెళుతూ కొన్ని ఛాయాచిత్రాలను పంపుతుందని, చంద్రయాన్ 3 , 23వ తేదీ బుధవారం 6:04 నిమిషాలకు లక్షల్లోకి ల్యాండ్ అవుతుందని ఇస్రో పరిశోధకులు ప్రొఫెసర్ రాధాకన్ సాది అన్న మాటలు నెరవేరతాయని ఆశిద్దామని ఏది ఏమైనప్పటికీ ప్రపంచ గుర్తింపు కోసం ఇస్రో పరిశోధకులు చేస్తున్న చంద్రయన్ -3 విజయం సాధించడం తథ్యం అని అన్నారు. యావత్ భారతం ఈ విజయంపై సంపూర్ణ సభ్యత్వం కావాలని ఆకాంక్షిస్తూ ప్రార్థన చేయాలని.భీమవరం పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ , డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ప్రవీణ్, లైబ్రరియన్ కే శిరీషఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించ గా , వైస్ ప్రిన్సిపాల్ వివికె వర్మ, అధ్యాపకులు విద్యార్థని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు కూడా ఎంతో కోలాహలంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ కాలినడకన వంతెన నుండి , శ్రీరాంపూర్ నుండి డిఎన్ఆర్ కళాశాల రోడ్లో నుంచి ఇంజనీరింగ్ కళాశాలకు చేరింది, రేపు విజయం అనంతరం గురువారం నాడు ఉదయం హర్షాతిరేకాలు తో బారి ర్యాలీ నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు .

## ఏపీ విలేజ్ అగ్రికల్చర్ అనుబంధ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా తొర్లపాటి కుమార్



లింగపాలెం ప్రభాతవార్త ఆగస్టు 22 :ఏపీ విలేజ్ అగ్రికల్చర్ అనుబంధ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా తొర్లపాటి కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడ ఏపీ ఎన్జీవో హోమ్ లో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా విజయ్ మోహన్, ఉపాధ్యక్షులుగా తొర్లపాటి కుమార్, సత్యరాజ్, అసోసియేట్ అధ్యక్షుడిగా పి.రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శిలుగా బి. జాన్ క్రిస్టోఫర్, బాలసాగర్, కోశాధికారిగా ఎన్. రాంచరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనను నియమించినట్లు తొర్లపాటి కుమార్ తెలిపారు. అనంతరం తొర్లపాటి కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రలలో పని చేస్తున్న వి.ఏ.ఏ, వి.హెచ్.ఏ, వి.ఎస్.ఏల సమస్యల పై పోరాడుతూ సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన చెప్పడం జరిగింది. తొర్లపాటి కుమార్ ను పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, ఏలూరు జిల్లా ఉద్యోగులు అభినందించారు...

## రీ సర్వే పై పూర్తి అవగాహన అవసరం
## జాయింట్ కలెక్టర్ రామ్



పాలకొల్లు ఆగస్టు 22.ప్రభాతవార్త :రీ సర్వేపై పూర్తి అవగాహన కలిగి, ఒక ప్రణాళిక బద్ధంగా పని చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకొల్లు పట్టణం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలాలకు సంబంధించిన రెవిన్యూ అధికారులకు నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వేలో భాగస్వాములు అయిన వారందరూ కలిసికట్టుగా పని చేసినట్లయితే మంచి నాణ్యమైన రీ సర్వే జరుగుతుందన్నారు. రీ సర్వే కార్యక్రమంపై మొదటి నుండి ఖచ్చితమైన ప్రొసీజర్ను కలిగి ఉండాలన్నారు. ప్రతి రైతుకు రీ సర్వే గురించి తెలియ చేసి నిబంధన ప్రకారం చేయాలని సూచించారు. రీ సర్వేలో రైతులు భాగస్వాములుగా ఉండాలన్నారు. వారికి నోటీసులు కూడా అందజేయాలని, వారికి ఎంత అవగాహన కలిగి ఉంటే అంత బాగా రీ సర్వే జరుగుతుందన్నారు. రీ సర్వేపై అవగాహన పెంచుకొని తప్పులు లేకుండా నాణ్యమైన రీ సర్వే చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములకు గతంలో ఉన్న సరిహద్దులు మాత్రమే తీసుకోవాలన్నారు. పట్టా భూమి ఎవరైతే ఎంజాయ్మెంట్ లో ఉన్నారో సరిచూసుకోవాలన్నారు. రీ సర్వేను లో సులువైన పద్ధతులను పాటించి మంచి రిజల్ట్ తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె జాషువా, తహశీల్దార్లు సి హెచ్ పెద్దిరాజు, ఆర్ వి కృష్ణారావు, యం సునీల్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎమ్మార్పీ బాబు, మండల సర్వేలు, గ్రామ సెక్రటరీలు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా అర్.సి ఆనంద్ కుమార్



భీమవరం ఆగష్టు 22 ప్రభాతవార్త : పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా పనిచేస్తున్న అర్.సి ఆనంద్ కుమార్ ను డిప్యూటేషన్ పై జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా నియమిస్తూ ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.లక్ష్మి షా ఉత్తర్వులను జారీ చేసినారు.ఈమేరకు మంగళవారం ఆయన విధుల్లోచేరి స్థానిక కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదల గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిర్మాణాలలో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.

## చెయ్యి చెయ్యి కలుపుదాం పర్యావరణ పరిరక్షణ తోడ్పడదాం



చింతలపూడి ప్రభాతవార్త ఆగస్టు 22....పర్యావరణ పరిరక్షణ కోసం భూమ్మీద పుట్టిన ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని చింతలపూడి మున్సిపల్ కమిషనర్ రాంబాబు గారు పేర్కొన్నారు మంచి మనసుతో ఎకో భారత్ అనే ప్రాజెక్ట్ ద్వారా పర్యావరణానికి హాని కలిగించని వస్తువులు తయారు చేస్తూ ప్రకృతిని పరీక్షించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాంబాబు గారు పేర్కొన్నారు ఈ ఎకో భారత్ ప్రాజెక్టులో భాగంగా ఎకో ఫ్రెండ్లీ ప్లాస్టిక్ లిమిటెడ్ తో కలిసి బయోడీగ్రేడబుల్ బ్యాగ్స్ ని ఆయన విడుదల చేశారు ఈ కార్యక్రమంలో బయోడీగ్రెబుల్ బ్యాగ్స్ ని విడుదల చేసి పర్యావరణ పరిరక్షణ వాటి కోసం చేయాల్సిన కృషి గురించి చర్చించారు ఎకో భారత్ సోషల్ ఇనిషియేటివ్ లో భాగం అవుతున్నందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు ఎకో ఫ్రెండ్లీ ప్లాస్టిక్ లిమిటెడ్ పార్ట్నర్స్ పి.వంశీ ఎస్.రవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ ఉద్దేశించి పర్యావరణం సమాజానికి మంచి జరగాలన్న ఉద్దేశంతో తమ ఎకో భారత్ బయోడీగ్రేడబుల్ బ్యాగ్స్ మార్కెట్లోకి తీసుకొస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు సీపీఐ ప్రచార జాతబస్సు రాక

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : సీపీఐ ప్రచార జాత బస్సు యాత్ర బుధవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక జేపీ సెంటర్కు చేరుకుంటుందని సీపీఐ మండల కార్యదర్శి టివి.రమణరాజు తెలిపారు. అనంతరం జేపీసెంటర్లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కేంద్ర కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ తదితరుల నాయకులు పాల్గొంటారన్నారు.

## జంగారెడ్డిగూడెంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుక



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకను మంగళవారం జంగారెడ్డిగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం గంగానమ్మ, ఆంజనేయస్వామి వార్ల ఆలయాల్లో గౌరవాధ్యక్షుడు మద్దాల ప్రసాద్ ఆధ్వర్యంలో అభిమానులు ప్రత్యేక పూజలు ననిర్వహించారు. అనంతరం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును క్లబ్ అధ్యక్షుడు దాకరాపు కృష్ణ, అచ్యుత శ్రీనివాసరావు, రొంగల ప్రసాద్, బవిరిశెట్టి తిలక్, వలవల తాతాజీ, ఉక్కుర్తి సీతారామ్ కలిసి ప్రారంభించారు. రక్తదాతలను పీసపాటి రామలక్ష్మి, షేక్ హసీనా, జ్యోతిలు శాలువతో సత్కరించారు. చిరంజీవి అభిమానులు 22 యూనిట్లు రక్తాన్ని దానం చేశారు. జంగారెడ్డిగూడెం ఏరియాలో రాఘవరాజు ఆదివిష్ణు రక్తదానం చేశారు. అనంతరం అమ్మనాన్న వికలాంగుల సేవా కేంద్రం వద్ద చింతల నాని, కొమ్మిశెట్టి సత్యనారాయణ, అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిరంజీవి యువత సభ్యులు మల్లిపూడి రవి, మాచినీడి శ్రీను, కొల్లిపర నారాయణ, వసంతాటి మంగరాజు, ఉజ్జీవ శ్రీను, శేషు, బసవరాజు వేణు, షేక్ మస్తాన్, పిండి హరి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది క్షేత్రం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు ప్రత్యేక పూజలు జరిపించారు. దేవస్థానానికి మధ్యాహ్నం 1 గంట వరకు వివిధ సేవల రూపేణా ఒక లక్షా 46వేల 97 రూపాయలు ఆదాయం సమకూరింది. సుమారు 800మంది భక్తులకు నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహన కృష్ణ (బాబి), పర్యవేక్షకులు కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## చలో విజయవాడ పోస్టర్లు ఆవిష్కరణ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించి మంగళవారం జంగారెడ్డిగూడెంలో అన్ని సంఘాల నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకుడు ఆర్.నాగదుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ఉద్యోగులను మోసం చేస్తోందన్నారు. మిగిలిన రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇస్తుంటే ఇక్కడ మాత్రం సీపీఎస్ రద్దు చేయకుండా పేరు మార్చి ఆదర్శమని పచ్చి అబద్దాలు చెబుతుందన్నారు. ఏపీటీఎఫ్ జిల్ల కార్యదర్శి యువి.నరసింహరాజు, యుటీఎఫ్ మ ండల ప్రధాన కార్యదర్శి టి.రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వి.రత్నం, కే.సుబ్బారావు, నాగార్జున, మోహనరాణి, కేఎస్ఎన్.పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా కాస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



ఆగిరిపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త. : ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో అడవి భూముల్లో నాటు సారా కాస్తున్న వారిపై స్థానిక ఎస్సై ఎన్. చంటిబాబు తన సిబ్బందితో మంగళవారం దాడి చేశారు. సారా కాస్తున్న గండికోట విజయ్ కుమార్ గుర్రం వెంకటేశ్వరరావు లను అదుపులోనికి తీసుకుని వారి వద్ద 20 లీటర్ల నాటు సారా స్వాధీన పరుచుకొని, అక్కడ నాలుగు డ్రమ్ముల్లో ఉన్న ఎనిమిది వందల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి వినియోగించే పాత్రను స్వాధీనపరచుకొని ఇద్దరు ముద్దాయిలను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి నూజివీడు కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై ఎం చంటిబాబు తెలిపారు.

## విద్యతోపాటు క్రమశిక్షణ అవసరం

ఆగిరిపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త :బాల బాలికలు విద్యుత్ తో పాటు చిన్నతనం నుంచి క్రమశిక్షణ మంచి అలవాటులతో విద్యను అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలని ఆగిరిపల్లి ఎస్సై నంబూరి చంటిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని తోటపల్లి లో గల హిల్ పారడైజ్ స్కూల్ నందు బాల బాలికలకు మంచి స్పర్శ చెడు స్పర్శ అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా కానిస్టేబుల్ ఎం అమలేశ్వరి డి పావని సీఈవో గొరపాటి అజయ్ కుమార్ ప్రిన్సిపాల్ బి సాయిబాబు ఏఎస్ఐ ఈశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ది చేకూరాలి : రవాణా శాఖ మంత్రి విశ్వరూప్

### -ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను సెప్టెంబరు కల్లా పూర్తిచేయాలి




**ప్రభాతవార్త-ఏలూరు :** పేద ప్రజలకు మంచి జరగడమే మన రాష్ట్ర ప్రభుత్వ విధానమని రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం కైకలూరు శాసనసభ నియోజకవర్గంలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, కైకలూరు నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో బాధ్యతీయుత పరిపాలన అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షకు ఇది చక్కటి పరిష్కారమన్నారు. నియోజకవర్గ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు లేవనెత్తిన జిల్లాస్థాయిలో పరిష్కరింపబడే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పేదప్రజల జీవన ప్రమాణాల స్థాయిని మెరుగు పరిచేందుకు నవరత్నాల కార్యక్రమం ద్వారా విన్నూత్న రీతిలో ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. వాటిని అర్హులైన పేదలందరికీ అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదలందరికీ ఇళ్ళు పథకంలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి లబ్దిదారులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను కూడా తెలుసుకుని వాటిని పరిష్కరించడం ద్వారా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. కైకలూరు నియోజకవర్గంలో మంజూరైన 79 గ్రామ సచివాలయ భవనాలు, 45 రైతు భరోసా కేంద్రాలు, 57 వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులనుల్లో ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని మిగిలిన వాటిని సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ కైకలూరులోని యంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో అంభేద్కర్ భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజురుకు చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ ను కోరారు. ఇప్పటికే ఇందుకోసం ఏలూరు పార్లమెంటు సభ్యులు రూ.30 లక్షల మంజూరు చేశారన్నారు. కైకలూరు సిహెచ్ సిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముదినేపల్లి, కైకలూరు తదితర ప్రాంతాల్లో కొండదొరలు శ్రీకాకుళం నుంచి కూలిపనికోసం రావడం జరిగిందని వారికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే దీనిపై జిల్లా కలెక్టర్ కమిటీ కూడా వేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి 27 సొసైటీలకు కమీషన్ విడుదల చేయవలసిందిని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఎస్సీ ఏరియాల్లో స్మశాన వాటికలకు కైకలూరు నియోజకవర్గం పరిధిలో భూమి కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భూమి రీ సర్వేపై కొంతమంది కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ మంచి ఉద్దేశ్యంతో ఎంతో ధైర్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నూరు సంవత్సరాల తర్వాత భూమి రీ సర్వేను చేపట్టారన్నారు. దీనికి రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 22ఏ కి సంబంధించి సత్వర పరిష్కారం చూపవలసిన అవసరం ఉందని తద్వారా రిజిస్ట్రేషన్లుకు సులభతరం అవుతుందని దీనివలన ఎక్కువగా పేదవారికి లబ్దిచేకూరుతుందన్నారు.

## చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా గర్భిణీలకు ప్రోటీన్ పౌడర్ పంపిణీ



పెనుమంట్ర ఆగస్టు 22 (ప్రభాతవార్త) : మండలం మార్టేరు గ్రామంలో మంగళవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. చిరంజీవి యువత జిల్లా సెక్రెటరీ వరి కూటి సాయి కిషోర్ సమక్షంలో వీరాభిమాని షేక్ మహమ్మద్ ఆలీ అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం దగ్గర గర్భిణీ లకు ప్రోటీన్ పౌడర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంగళదాస్ దానయ్య, జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ ముంతాజ్ బేగం, జనసేన పార్టీ ఆచంట మండల అధ్యక్షుడు జవ్వాది బాలాజీ, ఆచంట టౌన్ ప్రెసిడెంట్ నంబూరు విజయ్, జనసేన పార్టీ మండల కార్యవర్గ సభ్యులు వినుకొండ తేజ, రామానాయుడు, పట్నాల రవి కిరణ్, కుమార్ నాయుడు, షేక్ అనీఫ్ మిరియాల, శ్రీనివాస్, ప్రసాద్ నాగు, పితాని వెంకట్, వల్లూరి టౌన్ ప్రెసిడెంట్ ఉమ, ఆచంట మండలం జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు శేఖర్ మొదలకు జనసైనికులు చిరంజీవి .అభిమానులు పాల్గొన్నారు.


## ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలి.ఎమ్మెల్యే వాసుబాబు




గణపవరం ప్రభాతవార్త ఆగస్టు 22: ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనిస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. మంగళవారం గణపవరం నిడమర్రు మండలాల మానవత సేవా సంస్థ, ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయి ర్యాలీ గణపవరం గ్రామంలో శాంతియుత ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళశాల నుండి పోలీస్ ఐలాండ్ వరకు మానవత శాంతి ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే వాసు బాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శాంతి మార్గంలో పయనిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పరిసరాలను పరిరక్షించినవారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలసి ప్రపంచ శాంతి ర్యాలీ నిర్వహించి మానవహారాన్ని చేపట్టారు. శాంతికి చిహ్నంగా పావురాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గణపవరం మానవత గౌరవ అధ్యక్షులు వంకాయల రామారావు, కాకర్ల వినాయక్,అధ్యక్షులు కంతేటి కృష్ణంరాజు, బుద్ధవరపు పుల్లయ్య, చేబ్రోలు నాగేశ్వరరావు ఎం చిరంజీవి, పి ఆంజనేయులు, బొడ్డు శ్రీను, ఉదయగిరి నాగబాబు,సంకు శ్రీనివాసరావు, వెల్లంకి నరేష్, సాగిరాజు జానకిరామరాజు, జిల్లా అధ్యక్షులు తాడేపల్లి మోహన్ రావు, ఆలపాటి నాగేశ్వరావు, గమిని రాంబాబు, గద్దం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి : జేసీ





ఇరగవరం, అత్తిలి- ఆగస్టు 22( ప్రభాత వార్త): రీ సర్వేలో పశ్చిమగోదావరి జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. ఇరగవరం మండలం ఇరగవరం తహశీల్దారు కార్యాలయంలో మండల అధికారులు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, సర్వే సిబ్బందితో ఏర్పాటుచేసిన ఒకరోజు అవగాహన సదస్సులో జిల్లా జాయింటు కలెక్టరు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు వారీగా ప్రగతిని అడిగి తెలుసుకుని, రీ సర్వేలో తీసుకోవలసిన జాగ్రత్తలు, టీమ్ లు ముందుకు సాగే సులువు పద్ధతులను జిల్లా జాయింటు కలెక్టరు వివరించారు. 100 సంవత్సరాలు తరువాత జరుగుచున్న రీ సర్వే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రతి ఒక్కరు ఛాలెంజ్ గా తీసుకోవాలన్నారు. ప్రతి రైతుకి నోటీసు అందించాలని, సర్వే జరుగు చున్నపుడు తహశీల్దారు తప్పని సరిగా ఉండాలని ఆయన తెలిపారు. తొలి విడత రీ సర్వేలో పశ్చిమగోదావరి జిల్లా మంచి ప్రగతిని సాధించిందని, రెండో విడతలో కూడా ఇదే స్ఫూర్తిని కొన సాగించాలన్నారు. ఇప్పటికే రెండవ విడత రీ సర్వేలో భాగంగా 46 గ్రామాలకు 30 నోటిఫికేషన్ లు జారీ చేయడం జరిగిందన్నారు. రైతుల సమక్షంలోనే రీ సర్వే ప్రక్రియ జరిగితే అనుమానాలకు, వివాదాలకు తావు ఉండదని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లో సర్వే రాళ్లను పాతించి రైతులకు చూపించిన తరువాత సర్వే ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా జాయింటు కలెక్టరు సుందర్ రెడ్డి సూచించారు. జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహశీల్దారు బి మాలతి, డివిజన్ సర్వేయరు కె.శ్రీనివాస్, మండల సర్వేయర్లు, వీఆర్వో లు, రెవిన్యూ, సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వే పొడిగించాలి. - మండల బిజెపి అధ్యక్షులు

ఆగిరిపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలంలో ఓటర్ల సర్వే గడువును పొడిగించాలని మండల బిజెపి అధ్యక్షులు కొవ్వలి బాబురావు మంగళవారం సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కోరారు. మండల వ్యాప్తంగా సర్వే చేయడంలో బోధిస్తాయి అధికారి విఫలమయ్యారని ఫిర్యాదు చేయగా ఈరోజు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల బిజెపి అధ్యక్షుని సబ్ కలెక్టర్ విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఫారం సిక్స్, సెవెన్, ఎయిట్ లు సక్రమంగా సర్వే జరిగేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన సబ్ కలెక్టర్ కు బిజెపి అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఉపాధ్యాయులకు ఆంగ్ల మాధ్యమంపై కార్యశాల

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఛత్రపతి శివాజీ శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం కొయ్యలగూడెం డివిజన్ స్థాయిలోని జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్ఏ ఇంగ్లీష్, టీజీటీ, పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఆంగ్ల మాధ్యమ బోధనపై ఒక రోజు కార్యశాల నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాదబాబు ఒక ప్రకటనలో తెలిపారు. డీవైఈవో రామన్నదొర ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.

## అట్టహాసంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### అంబరాన్నంటిన సంబరం



భీమవరం ఆగష్టు 22 ప్రభాతవార్త : పద్మభూషణ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా, భీమవరం చిరంజీవి యువత ఆధ్వర్యంలోఅట్టహాసంగా జరిగాయి. ఉత్సాహం గా, ఉల్లాసంగా అభిమానుల కేరింతలమద్య కేకుల కటింగులతో, సేవాకార్యక్రమాలతో పుట్టినరోజు వేడుకలు అంభ రన్నటాయి. మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. భీమవరం అంకాల ఆర్ట్ అకాడమీ భవనంలో ముందుగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన కేకును సూర్య మిత్ర ఎగ్జిమ్స్ సి .ఇ .ఓ . యిర్రింకి గంగారామ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేకును కట్ చేసి,అభిమానులకు అందించి మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం హైదరాబాదులో ప్రప్రదమం గా బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేసి, ప్రజల్లో రక్తదానంపై అవగాహన కల్పించి,అభిమానులతో రక్తదానం చేయించి లక్షలాది మంది ప్రాణాలు కాపాడిన మెగాస్టార్ చిరంజీవి అన్ని వర్గాల ప్రజలను, వారి అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు వుండపల్లి రమేష్ నాయుడు, భీమవరం టౌన్ వైడ్ మెగా ఫాన్స్ అధ్యక్షులు చల్లా రాము,సంఘ సేవకులు అల్లు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో ధరణి వాలంటరీ బ్లడ్ బ్యాంకుకు ,40 మంది అభిమానులు రక్తదానం చేశారని, రక్తదానం ??ప్రాణదానంతో సమానమని, రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు . ముందుగా యిర్రింకి గంగారామ్ స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెగా ఫాన్స్ నాయకులు కె .వరం, గ్రంధి వెంకట్రావు, గోపా సత్యనారాయణ ,పరిమి రామకృష్ణ, యాసా అనిల్, చింతా లక్ష్మణ్, బోడపాటి పెదబాబు, కొప్పినీడి బాబి, కొప్పర్తి కోటి ,కొమ్మన శ్రీను,కె .వి . కృష్ణారావు, కొల్లి పెద్దిరాజు ,శివ, కర్రి వీరభద్రం, ఉప్పలపాటి మణిదీప్ ,బండారు అజయ్, అమరపల్లి నాని,టి .రాంబాబు మెగా అభిమానులు పాల్గొన్నారు.

## అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులుగా పెనుగొండ ఎన్నిక



పెనుమంట్ర, ఆగస్టు-22, ప్రభాతవార్త: తెలుగు రచయితకు అపురూప గౌరవం దక్కింది. మధ్య ప్రదేశ్ లోని జబల్ పూర్ లో ఈనెల 20 నుండి జరుగుతున్న అఖిల భారతీయ అభ్యుదయ రచయితల సంఘం18వ జాతీయ మహాసభలులో జాతీయ అధ్యక్షుడుగా తెలుగు రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లక్ష్మీనారాయణ దాదాపు 45 ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం లో వివిధ హోదాల్లో పని చేశారు. ప్రధాన కార్యదర్శి గా, అధ్యక్షుడు గా పని చేశారు. ఎనిమిదేళ్ళు గా జాతీయ కార్యదర్శి గా ఉన్నారు. పెనుగొండ అనేక, వివిధ మొదలైన విమర్శగ్రంథాలు రచించారు. గుంటూరు జిల్లా సాహిత్య చరిత్ర రాశారు. అనేక కథాసంపుటాలకు సంపాదకులుగా వ్యవహరించారు. అనేక అరసం రాష్ట్ర మహాసభలకు నేతృత్వం వహించారు. సోమవారం మధ్యాహ్నం జరిగిన భారతీయ అభ్యుదయ రచయితల సంఘం సర్వసభ్య సమావేశంలో పెనుగొండ జాతీయ అధ్యక్షులుగాను, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచపాళెం, ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. తెలుగు రచయిత పెనుగొండ జాతీయ అధ్యక్షులు అయిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ అరసం కార్యవర్గం, విభిన్న జిల్లాల అరసం శాఖలు ఆయనకు శుభాకాంక్షలు అందజేశాయి. అరసం అఖిల భారత సంఘం అధ్యక్షునిగా ప్రముఖ సాహితీ వేత్త పెనుగొండ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా జబల్పూర్ సదస్సులో ఎన్నికయినందుకు స్థానిక ప్రముఖ కవి, రచయిత యన్.కే.నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వారు ఆద్వర్యంలో అభ్యుదయ రచయితల సంఘం కార్యక్రమాలు విస్తృతంగా జరిగి, జన జాగృతి కలిగించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## టిడిపి అధికారంలోకి రాగానే తల్లికి వందనం అమలు చేస్తాం - పితాని వెంకట్



పెనుమంట్ర ఆగస్టు 22 (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందన కార్యక్రమం అమలు చేస్తామని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. మంగళవారం ఆయన మండలం లోని ఎస్ ఇలింద్రపర్రు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకోవడానికి ఏటా రూ.15.00 వేలు చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం నెలకు రూ.1500 అకౌంట్లలో వేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని వెంకట్ గుర్తు చేశారు. యువగళం పేరిట నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతితో పాటు, రానున్న ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర మండల టిడిపి అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, పెనుమంట్ర మండల తెలుగు యువత అధ్యక్షుడు తమనంపూడి దుర్గారెడ్డి, ఆచంట నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ గణపతినీడి రామమోహన్ రావు, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లబోయిన శ్రీనివాస్, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ, నెగ్గిపూడి గ్రామ ఇంచార్జ్ తేతలి రాజారెడ్డి, నెగ్గిపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు దీర్ల బాలాజీ రెడ్డి, పెనుమంట్ర మండల క్లస్టర్ ఇన్చార్జిలు కర్రి అచ్యుత రామారెడ్డి, చింతపల్లి రామకృష్ణ, వెలగల బుల్లి రామిరెడ్డి, తెలుగుదేశం ఉపాధ్యాయ సంఘం పెనుమంట్ర మండల అధ్యక్షుడు పాల ప్రసాద్, పెనుమంట్ర మండల మాజీ వైస్ ఎంపీపీ కట్ల బాలాజీ పవన్ కుమార్, కాకెపల్లి భాస్కరరావు, మార్టేరు గ్రామ టిడిపి అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, నెగ్గిపూడి తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెలగల మల్లిఖార్జున రెడ్డి, చైతన్య పితాని ఫాలోవర్స్, మహిళలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎబియస్ వికె లో ఉచిత గుండె వైద్య శిబిరం



భీమవరం ఆగష్టు 22 ప్రభాతవార్త : పెద్దల ,పిల్లల గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం ను మంగళవారం ఉదయం మేంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో నిర్వహించారు . పెద్దలను కార్డియో తోరాసిస్ సర్జన్ , స్థానిక తేజ హాస్పిటల్ అధినేత డాక్టర్ పొనమండ చంద్రశేఖర వర్మ ఈసీజీ , ఎకో పరీక్షలు చేసి వైద్య సేవలు అందించారు. పిల్లలకు విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ కు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్ (ఇంటర్ వెన్షనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్) 15 సంవత్సరం లోపు వయసు ఉన్న పిల్లలను పరిశీలించి,2డి ఎకో పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు..వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ఎబియస్ వికె వైద్య సహాయ కేంద్రం నకు సహకారం అందిస్తున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు, కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, ఎస్ ఐ జి హాస్పిటల్స్( హైదరాబాద్)అధినేత దండు శివరామరాజు , అల్లూరి ట్రస్టీ బి.బలరాం, వైద్య సేవలు అందించిన డాక్టర్ విక్రమ్, చంద్రశేఖర్ వర్మలను అభినందించారు..వసుధ కో..అర్డినేటర్ ఎం వి .రామరాజు,అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం ట్రస్టీ బి.బలరాం,ఎస్ ఎల్ జి హాస్పిటల్స్ ప్రతినిధి , వై రణదివే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ప్రకాశంచౌక్లో ప్రకాశంపతులు విగ్రహం ఏర్పాటుకు కృషి



భీమవరం ఆగష్టు 22 ప్రభాతవార్త :స్వాతంత్ర ఉద్యమం లో ఉద్యమ కారుడు , టంగుటూరి ప్రకాశం పంతులుగారు భీమవరం వచ్చి జెండా ఎగరవేసిన ప్రదేశానికి ప్రకాశం చౌక్ అని నామకరణం చేయటం గొప్ప విశేషమని, అదే ప్రాంతంలో ఆయన విగ్రహం పెట్టడానికి అనేకమార్లు ప్రస్థానంలోకి వచ్చిందని ,జిల్లా కేంద్రమైన సందర్భంలో అధికారులతో సంప్రదించి ప్రకాశం చౌక్ లో ప్రకాశం గారి విగ్రహాన్ని నెలకొల్పుతామని, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకోవడం విగ్రహ ప్రతిష్టలు చేయడం బాధ్యత అని భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు.ప్రకాశం జయంతోత్సవ కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి ప్రకాశం చౌక్ నామకరణం ,ప్రకాశం గారి ఉద్యమం, భీమవరంతో ప్రకాశం గారికి సంబంధాలు గురుంచి వివరించి ప్రకాశం చౌక్ లోని విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు.భీమవరం జిల్లా కేంద్రమైన సందర్భంలో, ప్రకాశం చౌక్ లో ప్రకాశం గారి విగ్రహం నెలకొల్పడం అందరికీ సమ్మతమేనని , భీమవరం ప్రజలంతా ఈ విషయాన్ని సమర్థిస్తున్నారని రంగసాయి తెలిపారు.జయంతోత్సవ కమిటీ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాస్, గంట సుందర్ కుమార్ లు కూడా ఎమ్మెల్యేశ్రీనివాసునుఅభ్యర్ధనపూర్వకంగానెలకొల్పాలని కోరారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తప్పకుండా ప్రకాశం చౌక్ లో విగ్రహం నెలకొల్పుతానని అన్నారు.

## మహిళా సాధికారత టిడిపితోనే సాధ్యం

టి. నర్సాపురం, ఆగస్టు-22, ప్రభాతవార్త: మహాశక్తి కార్యక్రమం లో భాగంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టో లోని అంశాలను టి నర్సాపురంలో వివరించటం జరిగింది. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో మహిళకు భద్రత కరువైందని, ఆర్థిక ఎదుగుదల లేదని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళలు ఎవరి మీద ఆధార పడకుండా వారంతట వారు ఆర్థికంగా ఎదిగేలా 18 నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500/- తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15,000/- అందిస్తామని తెలిపారు. ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుగుతుందని అన్నారు. మహిళల రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పథకాలు అన్ని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండపల్లి రవి, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకట రమణ ,కుంజం సుభాషిణి, పెండ్యాల రమాదేవి, జారం చాందిని, ఆకుల అరుణ, జోనుబోయిన సోంబాబు, పెద్దిన చంద్రశేఖర్, కొల్లి రమేష్, పాపాచార్యుల వీరేశలింగం, పెద్దిన సత్యనారాయణ, పేరం రాంబాబు, గందం ముత్తయ్య ,తోట లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ-నిధి పేటియం ద్వారా రుణ వాయిదాలు చెల్లించే విధానం అమలు :డిఆర్డిఏ పిడి



ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ నిధి-మహిళా బ్యాంకు నూతనంగా ప్రారంభించిన పేటియం మిషన్ పద్ధతి ద్వారా రుణ వాయిదాలు చెల్లించే విధానం రాష్ట్రంలో ప్రవేశపెట్టబడింది. దీనిని ప్రయోగాత్మకంగా ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నందు మొట్టమొదటిసారిగా అమలు చేయడం జరిగిందని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.ఆర్.విజయరాజు తెలిపారు. ప్రస్తుతం స్త్రీనిది లోను తీసుకున్న సభ్యురాలు రుణవాయిదాలు స్వయం సహాయక సంఘాల లీడర్ ద్వారా గ్రామ సమాఖ్యకు చెల్లించుట జరుగుతుంది. గ్రామ సమాఖ్య ఖాతా నుండి గ్రామసంఘం అధ్యక్షుల ద్వారా విఓఏ స్త్రీనిధి ఖాతాకు స్త్రీనిధి రుణ వాయిదాలు బదిలీ చేయుట జరుగుతుంది. ఈ మొత్తాలు స్వయం సహాయక సంఘాలు చెల్లించిన వివరాలు విఓఏ ద్వారా సిసిలు తీసుకుని తమ లాగిన్ నందు సర్దుబాటు చేయుట జరుగుతుంది. దీని వలన స్వయం సహాయక సంఘాలు విఓ ఖాతాలో చెల్లించటం వల్ల బ్యాంకు వారి నిబంధనల ప్రకారం స్వయం సహాయక సంఘాలకు చార్జీలు పడటం, స్వయం సహాయక సంఘాలు బ్యాంకుకు వెళ్లి కట్టే సమయం వృధా అవటం, స్వయం సహాయక సంఘాలు విఓఏలకు, విఓ నాయకులకు నగదు రూపంలో చెల్లింల్లిచడం వలన వీటిలో కొంత మొత్తాలు లెక్కలలోనికి రాకపోవడం, స్వయం సహాయక సంఘాలు విఓ ఖాతాలలో సమయం ప్రకారం రుణ వాయిదాలు చెల్లించినప్పటికీ అదే విఓ లో మిగిలిన స్వయం సహాయక సంఘాలు రుణ వాయిదాలు లేటుగా చెల్లించినట్లయితే వడ్డీలు పడే అవకాశం ఉన్నది. అందువల్ల స్త్రీనిధి-మహిళా బ్యాంకు నూతనంగా ప్రారంభించిన పేటియం మిషన్ పద్ధతి ద్వారా రుణ వాయిదాలు చెల్లించే విధానం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో ప్రవేశపెట్టబడింది. ఈ పేటియం మిషన్ నందు విఓఏ తన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి తన గ్రామసంఘంలో స్త్రీనిది రుణాలు తీసుకున్న సంఘ సభ్యులు సులభ పద్దతిలో రుణాలు చెల్లించుటకు ఏర్పాటు చేయబడినద. దీని ద్వారా ముందుగా సంఘం ఐడి నెంబర్ నమోదుచేయగా ఆ సంఘంనకు సంబందించిన స్త్రీనిది రుణ సభ్యుల వివరాలు చూపటం జరుగుతుంది, సభ్యులు చెల్లించవలసిన వాయిదా మొత్తాలు, అప్పునిల్వ చూపటం జరుగుతుంది. పేటియం మిషన్ నందు వాయిదా మొత్తాలు చెల్లించుటకు డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మరియు పోన్ పే, గూగుల్ పే కార్డుల స్కాన్ మరియు క్యూఆర్ కోడ్ ల ద్వారా నేరుగా సంఘ సభ్యులు స్త్రీనిది ఖాతాకు సులభతరంగా జమ చేయవచ్చు. దీని వల్ల స్వయం సహాయక సంఘాల రుణ వాయిదాలు చెల్లించుటకు బ్యాంకు కు వెళ్ళే సమయం ఆదా అవుతుంది, నగదు లావాదేవీలు ఎలాంటి అవకతవకలు పాల్పడటానికి అవకాశం ఉండదు. సభ్యులకు రుణ వాయిదాల మొత్తాలు తెలిసేలా పారదర్శకం గా ఉంటుంది మరియు సంఘ సభ్యులకు వాయిదా చెల్లించిన వెంటనే రశీదు పొందవచ్చును. ఇప్పటివరకు ఉంగుటూరు మండలం నందు 54 గ్రామసమాఖ్యలలో, 750 స్వయం సహాయక సంఘాలకు రూ.18.24 కోట్లు రుణాలుగా ఇవ్వగా, నేటికి అప్పునిల్వ రూ.10.09 కోట్లుగా ఉన్నది. కావున సెప్టెంబర్ నెల నుండి ఈ పద్ధతి ద్వారా అన్ని సంఘాలలో అమలు అయ్యేలా మండల, గ్రామ సమాఖ్య స్థాయిలో అన్ని సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి, ఉంగుటూరు మండలంలోని అన్ని విఓ లలో ప్రతినెలా 15వ తేదీలోపు పూర్తిఅయ్యేలా మరియు ఇదే పద్ధతిని రానున్న రోజులులో అన్ని మండలాల నందు అమలు అయ్యేలా తగు చర్యలు తీసుకుంటున్నామని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.ఆర్.విజయరాజు తెలియజేశారు.

## డిగ్రీ కోర్సులపట్ల అవగాహన కల్పించాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం ఆగస్టు 22 ప్రభాతవార్త :ఇంటర్మీడియట్ స్థాయి నుండే డిగ్రీ కోర్సులు పట్ల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారుమంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లాలోని ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపల్స్ తో సమావేశమై కాంట్రాక్టు లెక్చర్ల బదిలీలపై సమీక్షించారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలల విద్యా విధానంపై చర్చించారు. ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన తర్వాత ఏ ఏ కోర్సులు చదివితే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి అనే వాటిని ఇంటర్మీడియట్ స్థాయి నుండే వారికి అవగాహన కల్పించాలన్నారు.

## జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ మేరీ ప్రశాంతి



జీలుగుమిల్లి, ఆగస్టు-22, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు బాగుందని ఆమె అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజలు పోలీస్ స్టేషన్ ను సంప్రదించి న్యాయం పొందాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలవరం డిఎస్పి ఏ శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు, ఎస్సై వి చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



లింగపాలెంప్రభాతవార్త ఆగస్టు 22: దృభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టినరోజు వేడుకలు లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో మెగా ఫ్యాన్స్ మండల అధ్యక్షులు మాదాసి. కృష్ణ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా ధర్మాజీగూడెం సెంటర్లో భారీ అభిమానుల మధ్య కేక్ కటింగ్ జరిగింది .తర్వాత ధర్మాజీగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్ కుందనపు. ప్రియా, గారు మరియు ధర్మాజీగూడెం మాజీ సర్పంచ్ కర్రి. వెంకటేశ్వరావు గారితో కలిసి ఫ్రూట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ గారు మాట్లాడుతూ ఆయన అభిమానులుగా పుట్టటం చాలా సంతోషం దేవుడు మీకు మంచి ఆయుష్షు దయచేయాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండలం మెగా ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్ కొప్పుల. రంగా ,వైస్ ప్రెసిడెంట్ నందిగం. సూరిబాబు, జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ,పటాన్. వలి ,ధర్మాజీగూడెం వార్డ్ మెంబర్ చల్ల .నాగబాబు జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ .రాంకుమార్ జనసేన పార్టీ ధర్మాజీగూడెం నాయకులు పూజారి. సతీష్ అంబటి. ప్రసాదు జనసేన పార్టీ బోగోలు నాయకులు పమిడికొండ కిషోర్ వెంకట ముత్యం చారి తదితరులు పాల్గొన్నారు

## కైకరంలో గడప గడపకు మన ప్రభుత్వం



నిడమర్రు, ఆగస్టు 22, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) ఈ కార్యక్రమంలో పాల్గొని గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో బలపర్చాలని కోరారు. అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యలను పరిష్కరించాలి



నిడమర్రు, ఆగస్టు 22, ప్రభాతవార్త : వీవోఏల సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు కోరారు. మంగళవారం నిడమర్రు మండలం బువ్వనపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు)ను కలిసి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, పెంచిన వేతనాన్ని వారి వ్యక్తిగత ఖాతాలకు జమ చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.లలితకుమారి, ఎ.కిరణ్మయి, సీహెచ్.లక్ష్మి, పి.ముత్యాలు, వై.స్వరూపారాణి, సీహెచ్వీ.లక్ష్మి, డి.విజయలక్ష్మి తదితరులు పాలొష్టన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు సీఎం బాటలు - ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



నిడమర్రు, ఆగస్టు 22, ప్రభాతవార్త: విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు సీఎం జగన్మోహన్‌రెడ్డి బాటలు వేస్తున్నారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీరామపురం ఎంపీపీ పాఠశాలలో రూ.14లక్షల అంచనాతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నాడు-నేడు పథకం కింద పాఠశాలలు అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత విద్యకు సీఎం జగన్మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సౌకర్యాలను వినియోగించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి సత్యవతి, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంఈవో పి.శేషు, వైసీపీ మండల అధ్యక్షుడు సంకు సంకు సత్యకుమార్, నౌడు అచ్చారావు, నాయకులు జి.విజయకుమారి, రాంబాబు పాల్గొన్నారు.

## గ్రామదేవత ముత్యాలమ్మను దర్శించిన మాజీ ఎమ్మెల్యే 'గన్ని'



నిడమర్రు, ఆగస్టు 22, ప్రభాతవార్త : నిడమర్రు మండలం సిద్ధాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీముత్యాలమ్మ వారిని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే, గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి, కుటుంబ సభ్యులు అమ్మవారికి చలిమిడి, పానకాలు సమర్పించారు. అనంతరం చంద్రబాబు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చానమిల్లిలో రక్తదాన శిబిరం



నిడమర్రు, ఆగస్టు 22, ప్రభాతవార్త : నిడమర్రు మండలం చానమిల్లి గ్రామంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. చిరంజీవి యువత, రూత్ లెస్ ఇండి ఫిల్మ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరూ రక్తదానాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బేతు గణేష్‌బాబు, బేతు సతీష్‌కుమార్, సంకు దీపక్, బేతు బాబి, కూర్మాల ఫణి, గరికపాటి సాయిరామ్, బేతు రాజశేఖర్, బేతు వెంకటేశ్వరరావు, వెంట్రపాటి తాతాజీ, గౌతు వెంకన్న, కొండపల్లి సంజయ్, జనసైనికులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో అందరినీ ఆకర్షిస్తోన్న సుస్వాగతం బోర్డు





జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎక్కడ ఉందో అని తెలియని వారు అనేక ఇబ్బందులు పడే వారు. గతంలో ఏర్పాటు చేసిన మండల ప్రజాపరిషత్ కార్యాలయం బోర్డు వంగిపోయి, చెట్ల మధ్య ఉండేది. దీనిపై వార్త దినపత్రికలో గతంలో వార్త రావడం, ఆ బోర్డును అధికారులు సరి చేయటం కూడా జరిగింది. కొద్ది రోజుల క్రితం మండల ప్రజాపరిషత్ అధికారులు సీఎం జగన్మోహన్‌రెడ్డి, ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి ఫొటోలతో సుస్వాగతం అంటూ ఏర్పాటు చేసిన బోర్డు అందరినీ ఆకర్షిస్తోంది. ఇప్పటి వరకు పంచాయతీల వద్దనే సర్పంచ్‌ల ఫొటోలతో స్వాగతం బోర్డులు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ఎంపీపీ కొదమజ్యోతి ఫొటోతో సహా అందరి ఫొటోలు వేయడంతో పలువురు ఆనందిస్తున్నారు. ఇదే విధంగా ఏలూరు జిల్లాలోని అన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయాల సమీపంలో సుస్వాగతం బోర్డులు ఏర్పాటు చేయిస్తే ప్రజాప్రతినిధులకు గౌరవించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## భీమా నమోదు, క్లయింలు అప్లోడ్ చేయండి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం ఆగష్టు 22 ప్రభాతవార్త : వైఎస్ఆర్ బీమా నమోదు, క్లైమ్ లు అప్లోడ్ చేయడంలో అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి వైఎస్ఆర్ బీమా పథకంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. బీమా నమోదు జిల్లాలో 97 శాతం పూర్తి అయినదని, మిగిలిన 3 శాతం పెండింగ్ కు గల కారణాలను తెలుసుకొని నూరు శాతం నమోదు జరిగే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 1,2020 నుండి అక్టోబర్ 20,2020, జూన్ 1.2021 నుండి జూలై 30,2021 నో పాలసీ పిరియడ్ లో అందిన 2,875 దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వానికి లేఖ రాయవలసిందిగా డి ఎల్ డి ఓ, కార్మిక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. క్లైములు రిజిస్ట్రేషన్ చేయడం, అప్లోడ్ చేయడం సహజ మరణం అయితే ఏడు రోజులు, ప్రమాద వశాత్తు మరణం అయితే 14 రోజుల లోపు నిర్ణీత గడువులోపుగా చేయాలన్నారు.సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ యం.ఎస్.ఎస్. వేణుగోపాల్, డిఎల్ డివో కేసిహెచ్ అప్పారావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, ఏ.పి.యం. ఇన్సూరెన్స్ టి.మురళి కృష్ణ, నరసాపురం ఇ ఓ ఆర్ డి, వెల్ఫేర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్లజోడుతో మచ్చలు పడుతున్నాయా?



ఇష్టమున్నా లేకున్నా కొంతమందికి కళ్లద్దాలు వాడక తప్పదు. అయితే అదే పనిగా కళ్లజోడు పెట్టుకోవడం వల్ల కొంతమందికి ముక్కుమీద మచ్చలు పడుతుంటాయి. మరి వీటిని ఎలా తగ్గించుకోవాలి? తెలుసుకుందాం..

**కలబందతో...** అందరికీ ఎక్కువగా అందుబాటులో ఉండే



సహజమైన పదార్థాల్లో కలబంద కూడా ఒకటి. కళ్లద్దాల వల్ల ముక్కుమీద ఏర్పడే మచ్చలను తగ్గించడానికి కూడా ఇది బాగాఉపయోగపడుతుంది. కలబంద రసం లేదా అందులో ఉండే జిగురు లాంటి పదార్థాన్ని (జెల్) తీసుకుని మచ్చలు ఉన్న చోట అప్లై చేయాలి. ఇది సమస్య నుంచి తొందరగా ఉపశమనాన్ని ఇస్తుంది.

**కీరాదోసతో..** ఫేషియల్స్ వేసుకున్నప్పుడు కళ్లు విశ్రాంతి పొందడానికి, చల్లగా ఉండటానికి కళ్లపైన కీరాదోస ముక్కలు పెడతాం. అయితే ఇదే కీరా వల్ల ముక్కు, మీద ఏర్పడే మచ్చలు కూడా తగ్గుతాయి. ఎలాగంటే, కీరాదోస ముక్కతో మచ్చలు ఉన్న చోట రుద్దుకోవచ్చు లేదా కీరా రసానికి బంగాళాదుపం, టమాటా రసం కలిపి ఈ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట రాయాలి. బాగా ఆరనిచ్చి తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**ఇవి కూడా...**

- నారింజ తొక్కల పొడి, పాలు, పెరుగు బంగాళాదుంప, టమాటా.. ఇలాంటి పదార్థాలను ఉపయోగించి మచ్చలు తగ్గించుకోవడానికి ప్రయత్నించవచ్చు.
- అలాగే సబ్బు, గోరు వెచ్చటినీరు ఉపయోగించి కళ్ళద్దాలను శుభ్రపరచాలి. లేదంటే కళ్లద్దాలపై ఏర్పడే బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రగా అయిపోవడం, కంటి చుట్టూ చర్మం నల్లగా మారిపోవడం, మచ్చలు ఏర్పడటం జరుగుతుంది.
- అలాగే రోజూ తగినన్ని నీళ్లుతాగుతుంటే రక్తప్రసరణ ఉంటుంది.
- కల్లద్దాలతో ఎక్కువగా అవసరం లేనప్పుడు వాటిని తీసేస్తూ ఉండాలి.





# ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్త దానం..

**మూడు దశాబ్దాల కిందటే ఎండి చదివారామె. కానీ వైద్యాన్ని ఆదాయ మార్గంలా చూడలేదు. ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్తం అందించడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారు విశాఖపట్టానికి చెందిన డా.ఎ.సుగంధి. ఆ లక్ష్యానికి కట్టుబడి ఇంత వరకూ వేలమందికి ప్రాణదానం చేశారామె. ఆ మహాయజ్ఞం అంత సులభంగా సాగలేదు అంటూ ఈ క్రమంలో ఎదురైన సవాళ్లను తెలుసుకుందాం..**



నేను ఎంబిబిఎస్ చదవా. మావారు శివప్రసాద్ ఉదరకోశ నిపుణులు. ఢిల్లీ ఎయిమ్స్‌లో చదివారు. ఇద్దరూ డాక్టర్లే కదాని ఇంట్లో పెద్దవాళ్లు విశాఖలో ఓ పెద్ద ఆసుపత్రి నిర్మించి ఇచ్చారు. కానీ మా లక్ష్యం సేవ. దానికి మా మామగారు ఎఎస్ రాజా మంచి మనసు కూడా తోడయ్యింది. ఆయనకు వ్యాపారవేత్తగా మంచి పేరుంది. ఈ నేపథ్యంలోనే విశాఖ ప్రజలకు మేలు చేయాలని కుటుంబం నుంచి ఒకరు పూర్తిగా ప్రజాసేవకే అంకితమవ్వాలని ఆయన కోరుకున్నారు. ఆ ఆశయం కోసం నేను ముందు కొచ్చాను. సమయానికి రక్తం అందక అప్పట్లో ఎంతోమంది మృతి చెందే వారు. అందుకే బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలనుకున్నా.

ఇందుకోసం ఆంధ్ర వైద్య కళాశాల నుంచి ఎండి పాథాలజీ చదివా. రక్తనిధి కేంద్రం నిర్వహణకు ఆ కోర్సు పెద్దగా ఉపయోగపడలేదు. అందుకే ఏడాది పాటు వెల్లూరులోని ఓ కేంద్రంలో శిక్షణ తీసుకున్నా. ఆ అనుభవంతో 1995లో ఎఎస్ రాజా స్వచ్ఛంద రక్త నిధి కేంద్రాన్ని ప్రారంభించాం. అప్పట్నుంచీ దాని నిర్వహణ నేనే చూసుకుంటున్నా.

**మొదటి రోజే నిరాశ....**

బ్లడ్ బ్యాంక్ ప్రారంభించాం సరే.. మరి దానికి రక్తదానం చేసేవాళ్లు ఉండాలిగా! కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులని అడిగితే ఆ రోజు ముందుకొచ్చింది 15 మంది మాత్రమే. అప్పట్లో రక్తదానంపై అనేక అపోహలు ఉండేవి. దీంతో దాతలు దొరికేవారు కాదు. మాకు రోటరీ, రెడ్‌క్రాస్, లయన్స్, ఎన్‌జీవోలు, ఇతర సంస్థలతో స్నేహ సంబంధాలు ఉన్నాయి కదా ఈ పని తేలిక అనుకున్నా. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. మూడు నెలలు గడిచాక. ఇక నడపలేం అనే స్థాయికి వచ్చేశా. 50 మందికి రక్త కావాల్సొస్తే.. రక్తం ఇచ్చేవారు పదిమందే ఉండేవారు. నా స్నేహితురాలి 1 ఏళ్ల పాప సమయానికి రక్తం అందక చనిపోయింది. ఆ సంఘటన నన్ను చాలా బాధపెట్టింది. మా దృష్టికి రానివి ఇంకెన్నో. అప్పటి నుంచి దీన్ని ఒక సవాలుగా తీసుకున్నా. రక్తదానం అవగాహన కోసం ప్రత్యేక బృందాలు నియమించా. పదేళ్లు నిర్విరామంగా పనిచేశా. కావాల్సిన వాళ్ల ఇళ్లల్లో పెళ్లిళ్లకూ వెళ్లలేని పరిస్థితి. అంతలా శ్రమించాల్సి వచ్చింది. మొదటి ఏడాది 7వేల యూనిట్లు మాత్రమే సేకరించాం. ఆ తర్వాత ఏడాది పది వేల యూనిట్లు 2011లో గరిష్ఠంగా 21 వేల యూనిట్లు.. ప్రస్తుతం ఏటా 15 వేల యూనిట్లు సేకరిస్తున్నాం.



**ఖర్చుకు వెనకాడలేదు....** ఈ బ్లడ్ బ్యాంకు నిర్వహణ కోసం ఎప్పుడూ వెనకాడలేదు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా రూ.కోట్ల విలువైన పరికరాలు కొనుగోలు చేశాం. ముఖ్యంగా కోవిడ్ సమయంలో టెస్టింగ్ పరికరాలను విదేశాల నుంచి తెప్పించాం. డెంగీ వస్తే రోజుల తరబడి ప్లేట్‌లెట్స్ కోసం క్యూలు కట్టేవారు. కొవిడ్‌లోనూ ఇదే పరిస్థితి. అందుకే ప్లాస్మా వేరు చేసే ఆధునిక పరికరాలూ కొనుగోలు చేశాం. రక్తం డోనర్ దగ్గర నుంచి సేకరించినప్పటి నుంచీ బ్లడ్ గ్రూపింగ్, టెస్టింగ్, నిల్వ వరకు అత్యున్నత ప్రమాణాలు పాటిస్తాం. ఓపెన్ హార్ట్, కాలేయం, ఇతర అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సల్లో ఎక్కువమంది మా వద్ద నుంచే రక్తం తీసుకెళ్తారు. ఇప్పటివరకు 500 ఓపెన్‌హార్ట్ శస్త్రచికిత్సలకు రక్తం అందించాం.

**వినియోగం పెరిగినా...** గతంతో పోలిస్తే వినియోగం పది రెట్లు పెరిగింది. కానీ రక్తదానం చేసేవారు మాత్రం పెరగలేదు. గతంలో విద్యాలయాలు, పరిశ్రమలు, సంస్థలు ఏటా శిబిరాలు నిర్వహించి రక్తం అందించేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. విద్యార్థులకు సమయం లేదు. పరీక్షలున్నాయి. ల్యాబ్ అంటూ దాటవేస్తున్నారు. ఇదే కొనసాగితే మళ్లీ రక్తం కొరత ఏర్పడే పరిస్థితులున్నాయి. దీనికి ప్రాంతీయ రక్త నిధి కేంద్రం ఏర్పాటు చక్కని పరిష్కారం. రీజనల్ బ్లడ్ బ్యాంకుని ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నాం. ❑

# పోషకాలు పడేస్తున్నారా ?

మట్టి పేరుకొని ఉంటుంది. నమలడానికి ఇబ్బంది..ఇలా రకరకాల కారణాలు చెప్పి కొన్ని రకాల పండ్లు, కూరగాయల తొక్క తీసేస్తుంటాం. దాని ద్వారా బోలెడు పోషకాలను వృథా చేస్తున్నామని తెలుసా?



**దుంపలు..** ఉడికించాక బంగాళదుంప, చిలగడ దుంపల పొట్టు తీసేస్తుంటాం. కానీ వాటిల్లో ఫైబర్, బి,సి విటమిన్లు, పొటాషియం, క్యాల్షియం, ఐరన్ మెండుగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారికి రక్తహీనత ఉన్నవారికి ఇవి చాలా మంచిది. క్యారెట్‌పై మట్టి త్వరగా వదలదని పీల్ చేస్తుంటాం. నిజానికి లోపలి గుజ్జులో కంటే పొట్టులోనే రెట్టింపు పోషకాలుంటాయట. దీని నుంచి సి, బి3 విటమిన్లతోపాటు ఫైటో న్యూట్రియంట్లు అందుతాయి. బ్రష్‌తో శుభ్రం చేసి వాడుకుంటే మట్టివదలిపోతుంది. పోషకాలు పోతాయన్న భయం ఉండదు.

**యాపిల్...** ఏ రుచీ ఉండదు. ఈ కారణంతో యాపిల్‌పై పొట్టు తీసేస్తుంటారు చాలామంది. కానీ లోపలి గుజ్జులో కంటే దీని తొక్కలోనే విటమిన్లు ఫైబర్ ఎక్కువ మోతాదులో ఉంటాయి. ఈ గుణాలు రక్తనాళల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడతాయి. దీనిలో ఉండే క్వెర్‌సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ మెదడు, ఊపిరి తిత్తులు మెరుగ్గా పనిచేయడంలో సాయపడతాయి.

**కీర...** గట్టిగా ఉంటుంది. రుచిగా ఉండదన్న కారణాలతో కీర చెక్కు తీసేస్తుంటారు చాలామంది. కొందరికి మైనపు పూత వేస్తారన్న భయం ఉంటుంది. అలాంటప్పుడు మందపాటి వస్త్రం లేదా టిష్యూతో రుద్ది, ఆపై ముక్కలుగా కోసుకొని తినడం మేలు. ఈ చెక్కు ద్వారా గాయాలను త్వరగా మాన్చే విటమిన్ కె లభిస్తుంది. తల్లయ్యాక క్యాల్షియం తగ్గడం మనకు మామూలే. దీనిలోని పోషకాలు ఎముకల బలానికీ సాయపడతాయి.

**నారింజ...** నారింజ తొక్కలో బి విటమిన్‌తోపాటు క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. అందుకే సన్నగా తురిమి, స్వీట్లు, సలాడ్లలో చేర్చుకోండి. కొత్త రుచికి ఆరోగ్యం అదనం. ❑

## చెలి చిట్కా

పావు కప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑



# తప్పుల లెక్క ఎప్పటిదప్పుడే ..

దాంపత్య జీవితం సజావుగా సాగిపోవాలంటే.. ఆడవాళ్లు కొన్ని విషయాల్ని చూసిచూడనట్లు వదిలేయాలంటూ సలహాలు చాలానే అందుతాయి. ఎంత సర్దుకుపోయే మనస్తత్వం ఉన్నవారికైనా కొన్నిసార్లు కోపం కట్టలు తెంచుకుంటుంది. అప్పుడు ఒకేసారి చిట్టా మొత్తం చదివేస్తుంటారు. దాంతో మరిన్ని వాదనలకూ, అసంతృప్తులకూ ఆజ్యం పోసిన వారవుతారు. అలా కాకూడదంటే..



- రోజంతా ఆఫీసులో మగాళ్లకి సరిసమానంగా కష్టపడుతుంటారు కొందరు ఆడవాళ్లు. అదనంగా ఇంటి బాధ్యతలు మోస్తుంటారు. ఇంటా, బయటా సమన్వయం చేసుకుంటూ రోజులు గడుపు తున్న వారికి ఇంట్లో ఏ చిన్న పని అస్తవ్యస్తంగా జరిగినా చిర్రు బుర్రులాడుతుంటారు. ఉదాహరణకు తడితువాళ్లు, సాక్సులు, షూలు, వస్తువులు లాంటివి మగవారు ఎక్కడ పడితే అక్కడ పడేస్తుంటారు. ఓపికతో ఇవన్నీ సరిద్దినా.. ఏదో కోపంలో ఉన్న రోజు మాత్రం అరిచేస్తుంటారు. అలా కాకుండా వారికి ముందే అర్థమయ్యేట్టు చెబితే సరి. ముందంతా చెప్పకుండా గొడవల్లోనో, వాదన జరిగేటప్పుడో దీన్ని ప్రస్తావించడం వల్ల అవతలి వాళ్లు ఆత్మన్యూనతకు లోనవుతారని గుర్తుంచుకోండి.
- ఎంత కలిసిపోయినా అత్త, తోడికోడళ్లు, ఆడపడుచులు ఏదో మాట అంటూనే ఉంటారు. దాన్ని మొదటి నుంచి భరించి గొడవ రాగానే మీరూ మీ ఫిర్యాదులు మొదలు పెడతారు. మీ అమ్మ ఇలా, మీ అక్క ఇలా అంటూ, అవి భాగస్వామిని నొచ్చుకునేలా చేస్తాయి సమస్య ఉంటే పరిష్కరించుకోవడానికి అతడి సాయం తీసుకోండి. లేదంటే సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల భవిష్యత్తులో ఏమైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే అతడు మీ తరఫున మాట్లాడే అవకాశం ఉంటుంది.
- కోపం, పని ఒత్తిడి లాంటి భావోద్వేగాలను కొంతమంది ఆడవాళ్లు నియంత్రించుకోగలరు. మగాళ్లు అలా కాదు. ఆఫీసులో ఏదైనా జరిగితే ఇంట్లోవాళ్ల మీద ప్రతాపం చూపిస్తుంటారు. మొదట్లో అవన్నీ అర్థం చేసుకున్నా.. అన్ని సార్లు అది సాధ్యం కాదు. కోపం తగ్గాక వాళ్లుచేసిన తప్పును చెబితే సరి.

ఇలా నచ్చని వాటిని ఎప్పటికప్పుడు చెప్పడం వల్ల మీ భావాలు ఎదుటివారికి అర్థమవుతాయి. చెప్పకుండా భరించి, ఒకేసారి తప్పుల చిట్టా విప్పడం వల్ల మీ బంధానికే ప్రమాదం వాటిల్లుతుందని మరచి పోకండి. ❑

# టొమాటో రింగ్స్

కావల్సినవి : .... టొమాటోలు- 5 (గుండ్రంగా కట్ చేసుకుని మధ్యలో గుజ్జు తీసేసి చక్రాల్లా చేసుకోవాలి), ఓట్స్ పౌడర్-అర కప్పు, శనగపిండి-1 కప్పు, బియ్యప్పిండి, కారం-1 టేబుల్ స్పూన్ చొప్పున, బేకింగ్ సోడా-పావు టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, నీళ్లు-సరిపడా, బ్రెడ్ పౌడర్-పావుకప్పు (అభిరుచిని బట్టి ), నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.


**తయారీ విధానమిలా...**

ముందుగా ఒక బౌల్ తీసుకుని.. అందులో శనగపిండి, ఓట్స్, పౌడర్, బియ్యప్పిండి, కారం, తగినంత ఉప్పు.. బేకింగ్ సోడా.. వేసుకుని బాగా కలిపి.. కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ పలచగా చేసుకోవాలి. అందులో టొమాటో ముక్కల్ని బాగా ముంచి.. బ్రెడ్ పౌడర్ పట్టించి, కాగుతున్న నూనెలో దోరగా వేయించుకోవాలి. ఇంకాస్త లావుగా కావాలంటే వెంటనే మళ్లీ ఓట్స్ మిశ్రమంలో ముంచి, బ్రెడ్ పౌడర్ పట్టించి వేయించు కోవచ్చు. వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకుంటే.. ఈ రింగ్స్ భలే రుచిగా ఉంటాయి. ❑



# భయపడితే ఎలా?

మనలో కొందరు చిన్న నిర్ణయం తీసుకోవడానికీ తడబడుతుంటారు. ఈ తీరే మంచిది కాదు. కఠిన పరిస్థితుల్లోనూ సానుకూల నిర్ణయాలు తసుకునే తత్వం అలవరచుకుంటేనే నిలదొక్కుకోవడం సాధ్యం అందుకు సాయపడే అంశాలను నిపుణులు సూచిస్తున్నారిలా..



**ఒత్తిడికి గురికావొద్దు..** కఠినమైన పరిస్థితుల్లో ఆతృత, ఆందోళన మామూలే. తొందరపడో, ఆలోచించకుండానో, ఒత్తిడితోనో నిర్ణయాలు తీసుకుంటే వాటి పర్యవసానాలు మరిన్ని సమస్యలను తెచ్చిపెడతాయి. వీటన్నిటికీ అతీతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకుని కష్టనష్టాలను బేరీజు వేసుకుని మీ అభిప్రాయం చెప్పండి.

**సమయం తీసుకోండి...** ఇష్టమైనా, కష్టమైనా నిర్ణయం చెప్పడానికి ముందు సమయం తీసుకోండి. దీర్ఘకాలిక లాభనష్టాలను ఆలోచించండి. ప్రస్తుతాన్ని చూసి భయపడి మంచి అవకాశాలను వదులుకోవద్దు.

**లక్ష్యాలు, విలువలు..** కొన్ని నిర్ణయాలు మన లక్ష్యాల్ని, విలువల్ని దెబ్బతీసేలా ఉంటాయి. అలాంటి వాటికి వీలైనంత మరకు నో చెప్పడానికి ప్రయత్నించండి. ఒత్తిడితోనో, ఎవరో చెప్పారనో మీరు వేసే ఒక్క అడుగు, మీ వ్యక్తిగత, వృత్తి జీవితాల్ని తారుమారు చేస్తుందని మరచిపోవద్దు. ❑

# త్యాగజీవనమే అమృతయోగం

లోకంలో సంతృప్తిగా జీవించాలంటే మనం సుఖంగా, సౌఖ్యంగా ఉంటే సరిపోదు. నలుగురికీ సాయం చేయాలి. త్యాగబుద్ధితోనే అమృతసిద్ధి కలుగుతుంది. సత్యానికి హరిశ్చంద్రుడు, ధర్మానికి ధర్మరాజు, తపోబలానికి మహర్షి విశ్వామిత్రుడు, దానానికి కర్ణుడు ప్రతీకలు. త్యాగజీవుల కోసం అమృతయోగం ఎదురు చూస్తుంటుంది. అది సిద్ధిస్తే భూలోకం స్వర్గమవుతుంది. శివుడు విషం తాను సేవించి దేవతలకు అమృతమిచ్చాడు. బలిచక్రవర్తి వామనమూర్తికి సర్వస్వం దానం చేశాడు. శిబి తన మాంసాన్ని డేగకు సమర్పించి పావురాన్ని రక్షించాడు.



దేవ, దానవ, మానవ గణాలకు వాళ్లు ఆదర్శ ప్రాయులు, అమృత మూర్తులు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ దేని మీదా అనురక్తి, అయిష్టత లేకుండా తామరాకు మీద నీటి బిందువులా జీవించడమే జీవన్ముక్తి. అదే జీవిత పరమార్థం. నిష్కామకర్మ మార్గమే గమ్యానికి గమకం. భోగ జీవితం నుంచి యోగ జీవితం వైపు దృష్టి సారించమని రుగ్వేదంలోని ప్రథమ మండలం 164వది. అయిన 'సుపర్ణ సూక్తం' సూచిస్తోంది. సృష్టి రహస్యాలు అందులో ఉన్నాయి. సుపర్ణుడంటే గరుత్మంతుడు. సూక్తం అంటే మంచి మాట. శబ్దం నుంచి వాక్కు, వాక్కు ద్వారా కాంతి వచ్చాయన్నారు పెద్దలు. కాంతి జ్ఞానానికి సంకేతం కదా. ❑

ఆధ్యాత్మికం

# కూరలో ఉప్పెక్కువైందా?






**టైం అయిపోతోందనే కంగారు వల్లో లేక మతిమరుపు వల్లో కొందరు కూరల్లో ఉప్పు ఎక్కువగా వేసేస్తూ ఉంటారు. సాధారణంగా కూరలో ఉప్పు తక్కువైతే వేసుకోవచ్చు. కానీ ఎక్కువైన ఉప్పుని తగ్గించడం ఎలాగో మీకు తెలుసా? అదెలాగో చూద్దాం రండి..**

- కూరలో ఉప్పు ఎక్కువైనప్పుడు దానికి కొద్దిగా కొబ్బరిపాలు జత చేయాలి. ఇలా చేయడం వల్ల కూరలో ఉప్పదనం తగ్గి రుచిగా ఉంటుంది.
- ఒక బంగాళాదుంప తీసుకుని ఒవెన్‌ల 5 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. తర్వాత తొక్క తీసేసి, నాలుగు ముక్కలుగా కోసికూరలో వేయాలి. 4 నుంచి 5 నిమిషాల పాటు వాటిని అందులో ఉంచడం వల్ల ఎక్కువైన ఉప్పుని ఇవి గ్రహించేస్తాయి.
- ఒకవేళ ఒవెన్ లేకపోతే పచ్చి బంగాళదుపనే తొక్క చెక్కేసి, నాలుగు ముక్కలుగా కోసి కూరలో వేయాలి. వీటిని దాదాపు 10 నిమిషాల పాటు అందులో ఉడకనిస్తే సరి. అయితే వడ్డించే ముందు మాత్రం వీటిని కూరలోంచి బయటకు తీసేయడం మరచిపోవద్దు.



- 2 లేదా 3 చెంచా పెరుగు కూరలో కలపడం వల్ల ఉప్పు తగ్గడమే కాదు.. రుచి కూడా పెరుగుతుంది.
- పెరుగు వేయడం ఇష్టం లేనివారు దానికి బదులుగా కొద్దిగా మీగడని కూడా ఉపయోగించవచ్చు.
- మీరు వండుతున్న కూరలో ఉల్లిపాయ, టొమాటో.. రెండూకలిపి ముద్దగా చేసి ఆ కూరకు జత చేయచ్చు. ఇలా చేయడం వల్ల కూరలో ఉన్న ఉప్పు తగ్గడమే కాకుండా రుచికరంగా ఉంటుంది. అలాగే గ్రేవీ కూడా ఎక్కువగా వస్తుంది. ❑



# ఉప్పల్ మ్యాచ్‌ల రీషెడ్యూలుకు బిసిసిఐ తిరస్కృతి

**హైదరాబాద్:** ఉప్పల్ వేదికగా ఐదురోజుల్లో మూడు వన్డే వరల్డ్‌క్యాప్‌మ్యాచ్‌లనిర్వహణ కష్టం అని మార్చాలని కోరిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు బిసిసిఐ వీలు కాదని స్పష్టంచేసింది. అక్టోబరు ఆరున పాకిస్థాన్‌నెదర్లాండ్స్, అక్టోబరు తొమ్మిదిన న్యూజిలాండ్ నెదర్లాండ్స్, అక్టోబరు పదిన పాకిస్థాన్ శ్రీలంక జట్లమధ్య మ్యాచ్‌లు ఉప్పల్ వేదికగా జరుగనున్నాయి. దీనితో వరుస రోజుల్లో మ్యాచ్‌లు నిర్వహించాలంటే సెక్యూరిటీ సమస్యలు వస్తాయని హైదరాబాద్ పోలీసులు హెచ్‌సిఎకు తెలపడంతో అదే బిసిసిఐకి పంపించింది. అయితే హెచ్‌సిఎ విజ్ఞప్తిని బిసిసిఐ తిరస్కరించింది. ఎట్టిపరిస్థితుల్లోను వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు షెడ్యూలు మార్చే ప్రసక్తిలేదని వివరించింది. మెగా టోర్నీ ఆరంభానికి సమయం దగ్గరపడుతున్న ప్రస్తుతపరిస్థితుల్లో షెడ్యూలు మార్చడం కుదరదని తేల్చిచెప్పింది. ఎలాంటి మార్పులుచేయలేమని బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా తెలిపారు. నిజానికిముందు షెడ్యూలును మార్చాలని పలు రాష్ట్రాలుకోరాయి. తొమ్మిది మ్యాచ్‌ల షెడ్యూలును మార్చి కొత్త షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. మళ్లీ హెచ్‌సిఎ షెడ్యూలు మార్చుకోరడంతో వీలుకాదని బిసిసిఐ వెల్లడించింది. దీనితో హెచ్‌సిఎకు ఇపుడు మ్యాచ్‌ల నిర్వహణ కష్టతరంగా భావిస్తోంది. హెచ్‌సిఎ అధికారులు భద్రతా ఏర్పాట్లపై దృష్టిపెట్టారు. నగరపోలీసు కమిషనర్‌తోమాట్లాడారు. భద్రత పరంగా కమిషనర్ హామీ ఇచ్చినట్లు హెచ్‌సిఎ వర్గాలుతెలిపాయి.

## ఆ ఇద్దరినీ అలా ఎలా ఎంపిక చేస్తారు?

### రాహుల్, అయ్యర్ల ఎంపికపై మదన్‌లాల్ చురకలు



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకోసం పూర్తిగా ఫిట్‌నెస్‌లేని ఆటగాళ్లను ఎంపికచేయడంపై మాజీ ప్రపంచకప్ హీరోమదన్‌లాల్ మండిపడ్డాడు. ఈ ప్లేయర్ల ఫిట్‌నెస్‌పూఐ పూర్తి అవగాహన లేకుండా వాళ్లను టీమ్‌లోకి ఎలా తీసుకున్నారని ఈ ఎంపిక ఎంతమాత్రం సరైనది కాదని నిలదీశాడు. ఆసియాకప్ వంటి టోర్నీలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఏంటన్నాడు. అసలు రాహుల్‌కు ఏమైందో అయినాఅగార్కర్‌ప్రకటించి ఉండాల్సిందన్నాడు. కెఎల్‌రాహుల్ ఫిట్‌గా ఉన్నాడా లేదా అని సెలక్టర్లు, మేనేజ్‌మెంట్ కచ్చితంగాచెప్పలేనిస్థితి ఉందన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్ చేయడానికి, గ్రౌండ్‌లోకి దిగి ఆడటానికి చాలా తేడా ఉందన్నాడు. కనీసం మ్యాచ్‌ఫిట్‌నెస్‌ప్రూవ్‌చేసుకున్న తర్వాత వాళ్లను టీమ్‌కు సెలక్ట్‌చేయాల్సింది అని మదన్‌లాల్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ణు కూడా తీసుకున్నారని, ఆతడి ఫిట్‌నెస్‌గురించి కూడా కచ్చితంగా ఏమీ తెలియదని అన్నాడు. వాళ్లిద్దరూ కూడా ఎలాంటి పోటీ క్రికెట్ ఆడలేదు. అలాంటి వాళ్లను ఎలా తీసుకుంటారని మదన్‌లాల్ ప్రశ్నలతో సెలక్షన్‌టీమ్‌ను ఏకిపారేశాడు.

## గిల్‌పేరును మిస్‌చేసిన స్టార్‌స్పోర్ట్స్

### క్రీడాఛానల్‌పై ఫ్యాన్స్ ఫైర్



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ జట్టులో గిల్‌పేరులేకుండా అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ జట్టును ప్రసారంచేయడంపై ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. 17 మందితో ఆసియా కప్‌టోర్నీకి బిసిసిఐ జట్టునుప్రకటించిన సంగతి తెలిసిందే. పాల్గొనబోయే జట్టు ఇదే అంటూ తొలుత ఛానల్ విడుదలచేసిన జాబితాలో టీమిండియా యువ బ్యాటర్‌శుభ్‌మన్‌గిల్ పేరు కనిపించలేదు.

దీనితో ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆసియా కప్‌లో చోటులేకపోతే వన్డే వరల్డ్‌కప్‌కు సైతం గిల్ లేనట్లేనా అలాంటప్పుడు ఏసియన్‌గేమ్స్‌కోసంఎ ంపికచేసిన జట్టులోనైనా చోటు ఇవ్వాలి కదా అని ప్రశ్నలు లేవనెత్తారు. అభిమానులంతా షాక్‌లో ఉండగానే చీఫ్‌సెలక్టర్ అజిత్ అగార్కర్‌మాత్రం శుభ్‌మన్‌గిల్‌జట్టులో ఉన్నాడనిప్రకటించాడు. టీమిండియా ప్రధాన ఓపెనర్ గిల్ అని అగార్కర్ స్పష్టంచేసాడు. రోహిత్‌శర్మతో కలిసి ఓపెనింగ్‌చేస్తాడని వెల్లడించాడు. దీనితో ఫ్యాన్స్‌లో నెలకొన్న అయోమయానికి తెరపడింది. ఇక స్టార్‌స్పోర్ట్స్‌పై నెట్టింట మీమ్స్ పేలాయి. శుభ్‌మన్‌గిల్‌పేరుప్రకటించకపోవడంమళ్లీ ఎందుకు ఎంపికచేసారన్న విషయమై నెట్టింట కుప్పలు తెప్పలుగా మీమ్స్ పేల్చారు.

## బెన్‌స్టోక్స్‌ను వదిలేస్తున్న సీఎస్కే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024 సీజన్ కోసం చెన్నై సూపర్‌కింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. మినివేలంలో 16.25 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసిన ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను వదులుకునేందుకు సిఎస్కే సిద్ధం అయింది. కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన స్టోక్స్ ఘోరంగా విఫలం అయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 15పరుగులే చేసాడు. బౌలింగ్‌లోనూ ఒకే ఒక్క ఓవర్ బౌలింగ్‌వేసాడు. తర్వాత గాయంతో జట్టుకు దూరం కాగా ఆతనిస్థానంలో బరిలోకి దిగిన అజింక్యారహానే అద్భుతప్రదర్శన చేసాడు. దాంతోస్టోక్స్‌కు మళ్లీ ఛాన్స్‌రాలేదు. గాయం కారణంగా ఆతడు చాలారోజులుగా బ్యాటింగ్‌కు మాత్రమేపరిమితం అయ్యాడు. ఆల్‌రౌండర్‌గా జట్టుకు కీలకసేవలందించడంతోపాటు ధోనీ అనంతరం జట్టును నడిపించగలడనే నమ్మకంతోసిఎస్కే కోట్లు కుమ్మరించింది. ఆతడు మాత్రం దారుణంగా విఫలం అయ్యాడు. వన్డే ప్రపంచకప్‌కోసం తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న బెన్‌స్టోక్స్ వచ్చే ఏడాది భారత్‌పర్యటించే ఇంగ్లండ్‌జట్టులోకూడా ఉంటుంది. ఆతర్వాత మూడు టెస్ట్‌ల సిరీస్ ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలని స్టోక్స్‌కూడా నిర్ణయించుకున్నాడని సమాచారం. అయితే ఆతడి స్థానంలో ప్యాట్‌కమిన్స్‌ను తీసుకునేందుకు వ్యూహాలువేస్తోంది. తీరికలేని షెడ్యూలుకారణంగా ఆతడు గత ఏడాది ఐపిఎల్ ఆడలేదు. గతంలో కెకెఆర్‌కు ఆడిన ఆతడు అసాధారణ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు.



## ముగ్గురు లెఫ్టాండర్లన్నది చెత్త ఆలోచన!

### రవిశాస్త్రికి గౌతమ్ గంభీర్ కౌంటర్

**న్యూఢిల్లీ:** మెగా టోర్నీల్లో భారత్ తుదిజట్టులోముగ్గురు లెఫ్టాండర్లు ఉండాలన్న ఆలోచనను టీమిండియా మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ కొట్టిపారేసాడు. ఇంతకంటే చెత్తసలహా మరోటి లేదంటూ ఘాటు వ్యాఖ్యలుచేసాడు. భ్యాటర్‌ది ఏడమచేతి వాటమా, కుడిచేతి వాటమా అన్న తీరుతో సంబంధంలేదని, మంచి ఫామ్‌లో ఉన్న వారినే ఎంపికచేస్తే బాగుంటుందని సూచించాడు. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి జట్టుకూర్పు గురించి తమ అభిప్రాయాలు పంచుకున్నాడు. తుదిజట్టులోకనీసం ముగ్గురు లెఫ్టాండర్లు ఉంటే బావుంటుందన్నాడు.గత ఎనిమిది నెలలుగా ఇషాన్ ఆటతీరు గమనించండి బ్యాటింగ్‌తోఓపాటు ఆతడు వికెట్‌కీపింగ్‌కూడా చేస్తున్నాడని చెప్పాడు. ఆతడితోపాటు మరో ఇద్దరు జడ్డాను కూడా కలిపితే టాప్-7లో మొత్తం ముగ్గురు ఎడమచేతి వాటం బ్యాటర్లు అవుతారన్నాడు. జట్టుకు ఇది ఎంతో ఉపయోగమని అన్నాడు. అయితే రవిశాస్త్రి ఐడియాపై గంభీర్ స్పందించాడు. ఆటగాడు లెఫ్టాండరా, రైట్ హ్యాండరా అన్నది పనిలేదని జట్టులోముగ్గురు ఎడమచేతివాటం బ్యాటర్లు ఉండాలన్నది చెత్త ఆలోచన అన్నాడు.ప్లేయర్లు ఫామ్‌లో ఉన్నారా లేదా అన్నదే ముఖ్యమని అంతేకానీ సరిగ్గా ఆడకపోయినాసరే లెఫ్టాండర్లకు చోటివ్వాలి కాబట్టి సెలక్ట్‌చేయాలనడం తప్పు అన్నాడు. దీనితో రవిశాస్త్రికి దిమ్మతిరిగేలా గంభీర్ కౌంటర్ ఇచ్చినట్లయింది.

## ప్రపంచనంబర్‌వన్‌తో ప్రజ్ఞానంద ఢీ



**బాకు(అజర్‌బైజాన్):** ప్రపంచ చెస్‌టోర్నీ ఓపెన్ విభాగంలో 18 ఏళ్ల పిన్నవయస్కుడు ప్రజ్ఞానంద ఫైనల్‌కు చేరుకున్నాడు. ప్రపంచ నంబర్3నిఓడించి ఫైనల్‌పోరులో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న మాగ్నస్ కార్ల్‌సన్‌మధ్య పోటీ జరుగుతోంది. అంతకుముందు ప్రపంచ మూడోర్యాంకర్ ఫాబియానో కరువానాతో జరిగిన సెమీఫైనల్‌లో ప్రజ్ఞానంద 3.5-2.5తో విజయం సాధించాడు. దీనితో ఫైనల్‌చేరి వచ్చే ఏడాదిజరిగే క్యాండిడేట్ టోర్నీకి అధికారికంగా అర్హత సాధించాడు. ఇక భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌తర్వాతప్రపంచకప్‌టోర్నీలో ఫైనల్‌చేరిన రెండో భారతీయ ప్లేయర్‌గా 18 ఏళ్లప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. క్యాండిడేట్‌టోర్నీలో చోటు దక్కించుకున్న బాబి ఫిషర్, కార్ల్‌సన్‌తర్వాత మూడో పిన్న వయసు ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా 2005లో ప్రపంచకప్‌లో నాకౌట్‌ఫార్మాట్‌ప్రవేశపెట్టిన తర్వాత ఫైనల్‌చేరిన భారత తొలిఆటగాడు ఆతడే. అంతకుముందు లీగ్‌కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన ప్రపంచకప్‌లో ఆనంద్ 2000, 2002లో టైటిల్‌నెగ్గాడు. ప్రజ్ఞానంద ఫైనల్‌చేరి ఇపుడు చెస్ క్రీడాభిమానులకు ఉత్సాహం రేకెత్తించాడు. చెస్‌ఛాంపియన్ ఆనంద్‌విశ్వనాథన్‌కూడా ప్రజ్ఞానంద ప్రతిభను కొనియాడాడు.

## వాణిజ్యం

## జిఎస్‌టిపై కస్టమర్లకు లాటరీ.. రూ.కోటి ప్రైజ్ మనీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** వస్తు, సేవల పన్ను ఎగవేతను నిరోధించేందుకు కేంద్రం వ్యాపారులకు పలు నిబంధనలను అమలు చేస్తోంది. ఈ ప్రక్రియలో ఇప్పుడు కస్టమర్లను కూడా భాగస్వాములను చేస్తోంది. త్వర లోనే 'మేరా బిల్ మేరా అధికార్' పేరుతో సరికొత్త ఇన్‌వాయిస్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించనుంది. ఈ రివార్డు స్కీమ్‌తో కస్టమర్లు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి పొందొచ్చు. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు విక్రయ దారుల నుంచి బిల్లు అడిగేలా వారిని ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెడుతోంది. సెప్టెంబరు 1 నుంచి మూడు రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సిబిఐసి) మంగళవారం వెల్లడిం చింది. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన వస్తువుల జిఎస్‌టి ఇన్‌వాయిస్‌లను చూపించి రివార్డులు గెలుచుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం 'మేరా బిల్ మేరా అధికార్' పేరుతో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. కస్టమర్లు తాము కొనుగోలుచేసిన వస్తువులకు సంబంధించిన ఇన్‌వాయిస్‌లను ఇందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఇన్ వాయిస్‌లపై విక్రేతల జిఎస్‌టిఐఎన్ నంబరు, ఇన్‌వాయిస్ నంబరు, చెల్లించిన మొత్తం, టాక్స్ అమౌంట్ కచ్చితంగా ఉండాలి. కేవలం జిఎస్‌టి నమోదిత సప్లయర్లు విక్రయించిన వస్తువులు, సేవలకు సంబంధించినబిల్లులకు మాత్రమే ఈరివార్డు వర్తిస్తుంది. ఈ స్కీమ్ కింద నెలా వారీ, లేదా మూడు నెలలకోసారి లక్కీడ్రా తీసి విక్రేత లను ప్రకటిస్తారు. డ్రాలో గెలిచిన వారు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి గెలుచుకునే అవకాశముంటుంద ని సిబిఐసి ఎక్స్(ట్విట్టర్)లో వెల్లడించింది. కనీసం రూ. 200 అంతకంటే ఎక్కువ మొత్తం వెచ్చించిన ఇన్ వాయిస్‌లను లక్కీ డ్రాకు పరిగణిస్తారు. ఒక కస్టమర్ నెలకు గరిష్ఠంగా 25 ఇన్‌వాయిస్ లను అప్‌లోడ్ చేసుకునే వీలుంటుంది. ఈ మొబైల్ యాప్ ఆండ్రాయిడ్, ఐఒఎస్ వెర్షన్ల లో అందుబాటులో ఉండనుంది. సెప్టెంబర్ 1న అస్సాం, గుజరాత్, హర్యానా, పుదుచ్చేరీ, దమన్ దయ్యూ, దాద్రా నగర్ హవేలీ ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నారు. త్వరలోనే దేశవ్యాప్తంగా దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. వినియోగదారులు తాము కొన్ని వస్తువులకు విక్రేతల నుంచి వాస్తవమైన ఇన్‌వాయిస్‌లను అడిగే విధంగా వారిని ప్రోత్సహించేలా ఈ రివార్డు స్కీమ్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు.




JASPER INDUSTRIES: Bhimavaram: 8291096098; Eluru: 7506024539

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.